ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 116 పేజీలు: 10+4 వెల: 8.00


తొలి ఓటరుగా విదేశాంగమంత్రి జైశంకర్

చార్‌ధామ్ యాత్రలో 56 మంది మృతి

5లో



## 56 మంది ప్రత్యేక పోలీసు అధికారులు

### ఎన్నికల కౌంటింగ్‌కు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

పల్నాడు జిల్లాకు 8 మంది అడిషనల్ ఎస్పీలు, ఇద్దరు డిఎస్పీలు

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే నెల 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారులను నియమిస్తున్నారు.ఆ మేరకు ఎపి డిజిపి హరిష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు.మొత్తం అన్ని జిల్లాల్లోను ఇద్దరు ప్రత్యేక పోలీసు అధికారులు ఉంటారు.వీరిలో ఒకరు అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి,ఒకరు డీఎస్పీ స్థాయి అధికారులు ఉంటారు. ఎపిలో పోలింగ్ రోజు,తరువాత పలు హింసాత్మక ఘటనలు జరిగాయి. తిరుపతి, పల్నాడు, అనంత >>2

# ముంచెత్తిన వాన

### విజయవాడలో భారీ వర్షం

### అనంతపురం, శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, నెల్లూరుకూడా జలమయం

### రేమాల్ తుఫాన్ ప్రభావంతో మరో రెండు రోజులు వర్షాలకు అవకాశం

### మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరిక



శనివారం విజయవాడలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన రోడ్లు

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేమాల్ తుఫాన్‌గా మారుతున్న క్రమంలో సముద్ర తీర ప్రాంతాల్లోను, ఇతర ప్రాంతాల్లో శనివారం వానలు దంచి కొట్టాయి. విజయవాడలో శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉన్నా తీవ్ర ఉక్క పోతతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.ఉన్నట్లుండి భారీ వర్షం ఎడతెరపి లేకుండా కురిసింది.దీంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్ని వాననీటితో నిండిపోయాయి.పలువురు పాదచారులు వానకు తడిసి ముద్దాయి పోయారు.వాన కొద్దిగా వెలసిన తరువాత రోడ్లన్ని పిల్లకాల్వలుగా మారి ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వచ్చింది. నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి చేరడంతో బందరు, ఏలూరు రోడ్డుల నడుమ క్రాస్‌దారుల్లో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.గొల్లపూడి సమీపంలో 65వ జాతీయ రహదారిపైకి వాన నీరు వచ్చి చేరడంతో ద్విచక్ర వాహనాలు,కార్లు,లారీలు ముందుకు కదలడానికి ఇబ్బంది ఏర్పడింది. బెంజి సర్కిల్, మొఘల్రాజ పురం, ఏలూరు రోడ్డు, నిర్మలా కాన్వెంట్ రోడ్డు, బెంచి సర్కిల్,కరెన్సీనగర్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు >>2



# భగ్గుమన్న 'గేమింగ్ జోన్'

- రాజ్‌కోట్‌లో భారీ అగ్ని ప్రమాదం
- ఇద్దరు చిన్నారులు, మహిళ సహా 27 మంది దుర్మరణం
- పలువురికి తీవ్రగాయాలు
- రాత్రి పొద్దుపోయే దాకా మంటలను ఆర్పుతూనే ఉన్న ఫైరింజన్లు
- మిగిలిన అన్ని 'గేమింగ్ జోన్'ల మూసివేతకు ఆదేశాలు

**రాజ్‌కోట్(గుజరాత్),మే 25:** రాజ్‌కోట్‌లో ఉన్న టిఆర్‌పి గేమ్‌జోన్‌లో సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో 27 మంది చనిపోయినట్లు తేలింది. వీరిలో ఇద్దరు చిన్నారులు ఒక మహిళ కూడా ఉన్నారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే హుటా హుటిన ఫైరింజన్లు ఆప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేపనిలో పడ్డాయి. అగ్నిప్రమాదానికి కల అసలు కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం మంటలనార్పే ప్రయత్నంలో ఉన్నామని, ఆచూకీ తెలియని వ్యక్తుల సమాచారం కానీ ఎలాంటి మెసేజ్‌లు బంధువులనుంచి తమకు అందలేదన్నారు. మంటలనార్పడం సమస్యాత్మకంగా మారిందని, ఏర్పాటుచేసిన తాత్కాలిక కట్టడం కూలిపోవడం,పైగా పెద్ద ఎత్తున వస్తున్న ఈదురు గాలులు కూడా మంటలను అదుపుచేసేందుకు అడ్డంకి అవుతున్నట్లు అగ్నిమాపక అధికారి ఐఖేర్ తెలిపారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ అధికారులకు ఆదేశాలు జారీచేసామని తీవ్రంగా గాయపడినవారికి తక్షణమే వైద్య సహాయం అందేటట్లు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పటేల్ ఆదేశించారు. ప్రమాద స్థలంలో రాజ్‌కోట్ పోలీస్ కమిషనర్ రాజుభార్గవ్ స్వయంగా సహాయకకార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదానికి గల కారణా >>2

## ఛత్తీస్‌గఢ్‌లో పేలిన 'గన్‌పౌడర్'

### 17 మంది దుర్మరణం

సహాయక చర్యలు ముమ్మరం



**చర్ల, మే25, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గడిచిన వారం రోజుల్లో ఇది రెండవ ప్రమాదం తునికాకు సేకరణనకు వెళ్లిన ఆదివాసీలు బొలెరో పికప్ వాహనం బోల్తా పడిన ఘటనలో 19 మంది చనిపోయిన ఘటన మరవక ముందే తాజాగా శనివారం ఉదయం మారో ఘోర ప్రమాదం జరిగింది. బెమెతారా జిల్లా బెర్లా బ్లాక్‌లోని పరిధిలోని బోర్సీ గ్రామంలో ఉన్న గన్‌పౌడర్ తయారీ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 17 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో బిల్డింగ్ మొత్తం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు చాలా మంది వరకు భవన శిధిలాల కింద చిక్కుకున్నారు. ఫ్యాక్టరీలో పేలుడు శబ్ధం వినిగానే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు ఒక్కసారిగా ఉలికిపాటుకు గురయ్యారు. ఘటనపై వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది >>2

# ఆధారాలతోనే కేసులు నమోదు



### పోలింగ్ అల్లర్ల నిందితులపై తగిన చర్యలు

### ఇసి వద్ద ఉన్న సాక్ష్యాలు ఎవరికీ ఇవ్వలేదు

### పిన్నెల్లిపై 10 సెక్షన్లతో కేసు నమోదు

### రాష్ట్ర ఎన్నికల అధికారి ఎంకె మీనా

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు చోటు చేసుకున్న అల్లర్లలో ఎవ్వరిని అన్యాయంగా కేసుల్లో ఇరికించలేదని స్పష్టం చేసారు.ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదులతో పాటు,నేరారోపణలకు సంబంధించి కచ్చితమైన సాక్ష్యాధారాలున్నాయన్నారు. నిందితులు నేరానికి పాల్పడుతున్న అంశాలకు సంబంధించి సిసి పూటేజీలు, వెబ్‌కాస్టింగ్, వీడియోలు అన్ని పరిశీలించిన తరువాతనే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో అనుచిత విమర్శలు సరికాదన్నారు.ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేసులో తామెవ్వరికి వీడియోలు ఇవ్వలేదన్నారు.తమ దగ్గర ఉన్న ఆధారాలు ఎవ్వరి దగ్గర లేవన్నారు. కొన్ని వీడియోలు వెళ్లాయంటున్నారు.వాటిని పరిశీలించేటప్పుడు, ఇతర మార్గాల్లో బయటకు వెళ్లాయో తమకు తెలియదన్నారు. ఇసి సమాచారాన్ని విచారణలో ఉండగా ఎవ్వరైన బయటకు పంపిస్తే అది నేరమే అవుతుందన్నారు. ఆ దిశలోను పరిశీలన,శిక్షలు ఉంటాయన్నారు. పిన్నెల్లి కేసులో పక్కా ఆధారాలున్నందునే ఆయనపై 10 సెక్షన్లతో కేసు నమోదు చేసామన్నారు.హైకోర్టు ఆదేశాల కారణంగా ఆయన అరెస్ట్ జరుగలేదన్నారు.హైకోర్టు తదుపరి ఉత్తర్వులను అనుసరించి ఆయన విషయంలో చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి ఆయన నరసరావుపేట పట్టణాన్ని దాటి వెళ్ళకూడదన్నారు.

జూన్ 4న ఎన్నికల కౌంటింగ్‌కు అనుమతి లేదన్నారు.రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ, ఘటనలు, ప్రసంగాలు,అల్లర్లపై అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు.వాటి పరిశీలించి సాక్ష్యాలను బట్టి ఇసి చర్యలు తీసుకుందన్నారు.ఏ ఫిర్యాదును నిర్లక్ష్యం చేసింది లేదన్నారు.రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన వారికి ఎన్నికల నిబంధనవళిని అనుసరించి హెచ్చరికలు జారీ చేసామన్నారు.పోలింగ్ అత్యధికంగా జరగడానికి వీలుగా ఓటరు అవకాశం కల్పించామన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిలో అత్యధికులకు గుర్తింపు కార్డులు ఇచ్చామన్నారు.ఎక్కడా రిగ్గింగ్ జరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.



## వైఎస్సార్సీకి భారీ మెజారిటీ తథ్యం

### కూటమికి భంగపాటు తప్పదు: సజ్జల

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం జగన్ అంచనాలకు అనుగుణంగానే సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎ, ఎంపీ సీట్లు గెలుచుకుంటున్నామని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.కూటమికి ఈ ఎన్నికలు తీవ్ర భంగపాటును కలిగిస్తాయన్నారు.ఈ ఎన్నికలో వైనాట్ 175 అనే >>2



ఓటువేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఓటువేసిన సిఇసి రాజీవ్ కుమార్

# ఆరో విడతలో 60 శాతం

### 58 నియోజకవర్గాల్లో పోలింగ్

### బెంగాల్‌లో చెదురుమదురు ఘటనలు

**న్యూఢిల్లీ, మే25:** సార్వత్రిక ఎన్నికల్లో జరుగుతున్న చిట్టచివరి రెండు విడతల ఎన్నికలపై రాజకీయ పార్టీల అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం 58 నియోజకవర్గాల్లో జరిగిన ఆరో విడత ఎన్నికల పోలింగ్ సగటున 59.12 శాతం నమోదయింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలితప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ చెదురుమదురు సంఘటనలమధ్య పూర్తి అయింది. పోలింగ్‌ముగిసినప్పటికీ అనేకచోట్ల ఇప్పటికీ ఓటర్లు క్యూల్లో నిలుచునే ఉన్నారు. ఆరోవిడత పోలింగ్‌లో పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 78శాతం ఓటింగ్ నమోదయింది. బీహార్‌లో 53.190శాతం, ఉత్తరప్రదేశ్‌లో 54.03శాతం పోలింగ్‌నమోదయినట్లు వార్తలందాయి. ఈ రెండురాష్ట్రాల్లోను పోలింగ్ మందకొడిగా సాగింది. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాలకు ఒకేవిడతలో పోలింగ్‌ముగిసింది. మొత్తంగాచూస్తే 54.37శాతం పోలింగ్ ఉన్నట్లు తేలింది.

హర్యానాలో 58.24శాతం, ఒడిశాలో 59.92 శాతం, జార్ఖండ్‌లో 62.66శాతం పోలింగ్ నమోదయింది. ఇక జమ్ముకాశ్మీర్‌లోని అనంతనాగ్ రాజౌరి లోక్‌సభ నియోజకవర్గంలో 51శాతం పోలింగ్ నమోదయింది. జమ్ము కాశ్మీర్‌లో మిలిటెన్సీ ప్రారంభం అయిన 1989 తర్వాత ఇదే అత్యధిక పోలింగ్‌శాతం అని అధికారులు చెపుతున్నారు. ఎన్నికల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి జైశంకర్, పిడిపి అధినేత్రి మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ, ఢిల్లీ సిఎం >>2

## నేడు జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష

### ఎపి నుంచి 21,844, తెలంగాణ నుంచి 24,121 మందికి అర్హత

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న ఐఐటీల్లోని ఇంజనీరింగ్ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2024 పరీక్ష నేడు(ఆదివారం) జరగనుంది. దేశంలోని అన్ని ఐఐటీల్లో కలిపి సుమారు 17,385 బీటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది 2,50,284 మంది జెఇఇ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించగా.. వారిలో 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకి ఏపీలో26 కేంద్రాలను, తెలంగాణలో 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి >>2

# మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం



శనివారం స్వాధీనం చేసుకున్న మావోయిస్టుల డంప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ, ఎఎస్పీ

### నక్సల్స్ స్వచ్ఛందంగా లొంగిపోవాలి

### వారికి గిరిజనుల సహకారం లేదు

### అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**పాడేరు,మే25,ప్రభాతవార్త:** పోలీస్ పార్టీ బలగాలను హతమార్చాలని లక్ష్యంతో సీనియర్ మావోయిస్టులు పెట్టిన భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నామని డంప్‌లో మందుగుండు పాత్రలు, పేలుడు పదార్థాలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ బావజాలాలతో కూడిన విప్లవ సాహిత్యాలు, కరపత్రాలు లభ్యం అయ్యాయని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రింట్ అండ్ మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎస్పీ డంప్‌లో స్వాధీనం చేసకున్న వివరాలనువెల్లడించారు. అల్లూరి జిల్లా జికెవీధి మండలం గాలికొండ పంచాయితీ సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పనసలబంద గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో మావోయిస్టులు కోసం కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలు సీనియర్ మావోయిస్టులు పెట్టిన భారీ డంప్‌ను ముందస్తు సమాచారం మేరకు స్పెషల్ పార్టీతో బలగాలతో వెళ్లి గుర్తించి వెలికితీయడం జరిగిందన్నారు. ఈ భారీ డంప్‌లో స్టీల్‌క్యారేజ్ మందు పాత్రలు-6, డైరెక్షనల్ మైన్స్-2, పేలుడు పదార్థాలు-150 మీటర్లు పొడవుగల ఎలక్ట్రికల్ వైర్,మేకులు మరియు ఇనుపనట్లు-5 కేజీలు,మావోయిస్టులు సాహిత్య పత్రాలు, >>2

## ఫ్రాన్స్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సమ్మె

# 70% విమానాలు రద్దు

5లో



ఓటువేసిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



ఓటువేసిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ

# ఆరో విడతలో 60 శాతం

>> అరవింద్‌కేజ్రీవాల్‌కుటుంబంతోసహా వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. క్రికెటర్లు కపిల్‌దేవ్, మహేంద్రసింగ్ ధోనీలు కూడా తమ ఓట్లు ఉన్న పోలింగ్ బూత్‌లకు వచ్చి ఓటువేసి అందరినీ ఆకర్షించారు. ఆరోవిడతలో బెంగాల్‌లోని ఝర్‌గ్రామ్‌లో బీజెపి అభ్యర్థిపై రాళ్లురువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇదిలా ఉంటే జార్ఖండ్‌లోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాల్లో 62.16శాతం పోలింగ్ నమోదయింది. జార్ఖండ్‌లోని గిరిధ్, ధన్‌బాద్, రాంచి, జంషెడ్‌పూర్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. జంషెడ్‌పూర్‌లో అత్యధికంగా 66.79శాతం, గిరిధ్‌లో 65.44శాతం, ధన్‌బాద్‌లో 58.90శాతం, రాంచిలో 58.80శాతం పోలింగ్ నమోదయింది. ఇక బీహార్‌లో 52.80శాతం నమోదయింది. 1.49 కోట్లమంది ఓటర్లు 8 నియోజకవర్గాల్లో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. పశ్చిమ చంపారన్‌లో అత్యధికంగా 56.96శాతం నమోదయింది. తర్వాత వైశాలిలో 56.11శాతం, పూర్వి చంపారన్‌లో 55.80శాతం, వాల్మీకి నగర్‌లో 54.81 శాతం, షియోహార్‌లో 54.37శాతం, మహారాజ్‌గంజ్‌లో 49.15శాతం,గోపాల్‌గంజ్‌లో 48.71శివాన్‌లో 47.49శాతం ఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పూర్తి స్థాయిలో మొత్తంముగిసే సరికి పోలింగ్‌శాతంలో మార్పులు ఉండవచ్చని కూడా ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇక ఒడిశాలో అయితే ఆరు లోక్‌సభ స్థానాల్లో 59.72శాతం పోలింగ్ నమోదుకాగా 42 అసెంబ్లీ నియోజకవర్గాలకు సైతం ఇదేస్థాయిలో పోలింగ్ నమోదయింది. సంభల్‌పూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 66.67శాతం పోలింగ్ నమోదయిందని, అసెంబ్లీ సెగ్మెంట్‌లో పల్లహారాలో 73.86శాతం ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి తెలిపారు. మొత్తం 18.36 లక్షలమంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్న జమ్ముకాశ్మీర్‌లోని అనంతనాగ్ రాజౌరిలో 52శాతం పోలింగ్ నమోదయింది. సురాన్‌కోట్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 68.56శాతం నమోదు కాగా రాజౌరిలో 67.09శాతం నమోదయింది ఇక అనంతనాగ్, అనంతనాగ్‌వెస్ట్, కుల్గాం అసెంబ్లీ నియోజకవర్గాలపరిధిలో 35శాతం మాత్రమే ఓటర్లు పోలింగ్‌లోపాల్గొన్నారని తేలింది. కొన్ని వందలమంది తమ పార్టీకార్యకర్తలను అదుపులోనికి తీసుకుని పోలింగ్‌కేంద్రాలకు వెళ్లనీయకుండాపోలీసులుఅడ్డుకున్నారని రాజౌరి పిడిపి అభ్యర్థి మాజీ సీఎం మహబూబా ముఫ్తీ నిరసనప్రదర్శన నిర్వహించారు.

# 'గన్‌పౌడర్'

>> స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల క్రింద చిక్కుకున్న వారి కోసం యుద్ధ ప్రాతిపదికపైన సహాయక చర్యలు చేపట్టారు. సహాయక చర్యలు చేపడుతున్న కొద్ది ఒక్కొక్క మృతదేహం లభ్యమైంది. ఈ పేలుడు ఘటనలో 17 మృతదేహాలను శిథిలాల నుంచి బయటికి తీసారు. అనంతరం అంబులెన్స్ సహాయంతో పోస్టు మార్టానికి పంపించారు. గాయాలపాలైన పలువురిని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పేలుడు సంభ వించడానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. గన్ ఫౌడర్ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడు ఘటనపై ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి దిగ్ర్భాంతిని వ్యక్తం చేసారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ముంచెత్తిన వాన

>> ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది.కరెన్సీ నగర్,సుందరయ్యనగర్ ప్రాంతాల్లో వాన నీరు రోడ్ల మీదకు చేరడంతో జనం ఇబ్బంది పడ్డారు.వాన దెబ్బకు తోపుడు బండ్లు,టిక్కీల్లో వ్యాపారాలు చేసుకునే వారికి ఇబ్బంది కలిగింది.అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో భారీ వర్షం కురిసింది.ఈ వానలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి చెరువు అలుగుపారుతోంది. విడపనకల్లు మండలంలో పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు నేలకు ఒరిగాయి.దీంతో 19 గ్రామాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. పెంచలపాడు-పొలికి, పాల్తూరు-గోవిందవాడ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. మచిలీపట్టణం, శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో వాన ప్రభావంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. నెల్లూరులో వానలకు రోడ్లన్నీ జలమయంగా మారాయి.రోడ్లపై వాహనాలు వాన నీటి కారణంగా నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది.కాకినాడ నగరంపైన వాన తీవ్ర ప్రభావం చూపింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని పలు ప్రాంతాలపై వాన ప్రభావం ఉంది.మరో రెండు రోజులు వానలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖాధికారులు తెలుపుతున్నారు.రేమాల్ తుఫాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలమవుతున్నందున మత్స్యకారులు ఎవ్వరు వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.తీర గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తుంది. సముద్ర సందర్శకులు కూడా తీర ప్రాంతానికి చాలా దూరంలో ఉండాలని హెచ్చరించింది.ఇక వర్షపాతం విషయానికి వస్తే ఈ ఉదయానికి వాతావరణ శాఖ ప్రకటించిన సమా చారాన్ని అనుసరించి కర్నూలు జిల్లా తాళ్లగోకుల పాడులో 147 మిల్లీమీటర్లు, కాకినాడ రూరల్‌లో 103 మిల్లీ మీటర్లు, పిఠాపురంలో 67.75 మిల్లీమీటర్లు, శంఖవరంలో 67 మిల్లీమీటర్లు వర్షం కురిసింది.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణ నుంచి భారీ స్థాయిలో వానలు కురిసినట్టు తెలుస్తున్నాయి.

# జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష

>> 24,121 మంది అర్హత సాధించగా.. మొత్తం అర్హత సాధించిన వారిలో 9.6 శాతం మంది ఉన్నారు. ఎపి నుంచి జెఇఇ అడ్వాన్స్‌డ్-2024కి 21,844 మంది అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో 8.7 శాతంగా ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 45,965 మంది ఉండగా.. అర్హత సాధించిన వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి 18.3 శాతం మంది ఉన్నారు.

**అడ్వాన్స్‌డ్‌కి 2,50,284 మంది అర్హత..**

జెఇఇ అడ్వాన్స్‌డ్-2024కి ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు స్వీకరించారు. జెఇఇ అడ్వాన్స్‌కి ఏప్రిల్ 25న ప్రకటించిన మెయిన్ ఫలితాల అనంతరం కటాఫ్ మార్కులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జనరల్ కేటగిరి విద్యార్థులకు 93.23 పర్సంటైల్, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 81.32 పర్సంటైల్, ఓబీసీ కేటగిరిలో 79.67 పర్సంటైల్, ఎస్సీ కేటగిరిలో 60.09 పర్సంటైల్, ఎస్టీ కేటగిరిలో 46.69 పర్సంటైల్, దివ్యాంగులకు 0.0001గా నిర్ణయించారు. జేఈఈ మెయిన్-2024లో రెండు సెషన్‌లలో పైన తెలిపిన కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2,50,284 మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించగా.. 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు పేపర్-1(బీటెక్) పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 (బీఆర్క్, ప్లానింగ్) పరీక్షను నిర్వ హించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 9న ప్రకటించనున్నారు.

**జూన్ 9న ఫలితాలు.. 10 నుంచి జోసా కౌన్సెలింగ్**

జేఈఈ అడ్వాన్స్‌డ్ -2024 ఫలితాలను జూన్ 9న విడుదల చేయనున్నారు. ఆ తరువాత జూన్ 10 నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నారు. ఆదివారం అడ్వాన్స్‌డ్ పరీక్ష ముగిసిన తరువాత ఈ నెల 31న అభ్యర్థుల రెస్పాన్స్‌షీట్స్ అందుబాటులో ఉంచనున్నారు. జూన్ 2న ప్రాథమిక కీని విడుదల చేయనున్నారు. జూన్ 3 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూన్ 9న తుది కీని విడుదల చేసి.. ఫలితాలను ప్రకటించనున్నారు.

**అభ్యర్థులకు సూచనలు..**

అభ్యర్థులు తప్పనిసరిగా డ్రెస్ కోడ్‌ను అమలు చేయాలి. షూలుధరించి పరీక్షకి హాజరు కాకూడదు. పెద్ద పెద్ద బటన్‌లతో కూడిన వస్త్రాలను సైతం ధరించకూడదని నిబంధనలు అమలు చేయనున్నారు. నిమిషం నిబంధనను అమలు చేయనున్నారు.



శనివారం మావోయిస్టుల డంప్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్‌ఐలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ

# డంప్ స్వాధీనం

>> కరపత్రాలతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మావోయిస్టులు బావజాలాతో ఉన్న పుస్తకాలు లభ్యం అయ్యాయని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.అయితే ఈ భారీ డంప్‌లో ఉన్న పేలుడు పదార్థాలు మావోయిస్టులకు ఎలా లభించాయి దీనికి ఆర్థిక సహాయం ఎవరు అందించారనే కోణంలో ధర్యాప్తు జరుపుతున్నామని వివిధ ప్రాంతాలలో ఆధారాల కోసం గాలింపు చర్యలు పోలీస్ శాఖ చేపట్టినట్టు ఎస్పీ తెలిపారు.మావోయిస్టుల డంప్ పోలీస్ పార్టీల బలగాలను హతమార్చాలనే ఉద్దేశ్యంతోనే నిషేదిత సిపిఎం మావోయిస్టు పార్టీ సీనియర్ కేడర్ పెట్టినట్టు గుర్తించామని ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేసారు.

అలాగే అల్లూరి జిల్లా పరిధిలో మావోయిస్టు పార్టీ దాచిన డంప్‌లన్నీ అతి త్వరలో రికవరీ చేస్తామని ఎస్పీ తెలిపారు.గిరిజన ప్రజలంతా ప్రశాంత జీవనాన్ని గడపాలని మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు కాలం చెల్లిందని, గిరిజన ప్రజలు కూడా ఈ మావోస్టు పార్టీకి దూరంగా ఉండి వారి కుట్రపూరిత ప్రణాళికలపై జాగ్రత్తగా ఉండాలని గిరిజనులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.మావోయిస్టుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని గిరిజన ప్రాంత యువతీ యువకులు గిరిజన ప్రాంత అభివృద్ధికి పాటు పడాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.ప్రభుత్వం మావోయిస్టుల కోసం జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టుల లొంగుబాటు ప్రకృయను ప్రారంభించిందని కొనసాగిస్తుందని మావోయిస్టులు మావోయిజాన్ని విడిచిపెట్టి స్వచ్ఛంధంగా లొంగిపోవాలని లొంగిపోయిన మావోయిస్టులకు, సభ్యులకు ప్రభుత్వం పరంగా వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.అల్లూరి జిల్లాలో మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందని వారికి గిరిజన ప్రజల నుంచి సహాయ సహకారాలు అందటం లేదని ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు.

ఈ సందర్భంగా డంప్ స్వాధీనం చేసుకున్న చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్ శివకిశోర్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ, చింతపల్లి ఆర్ఎస్ఐ జాన్ రోహిత్ జిమెయిల్,ఎస్ఐ శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.అంతేకాకుండా ఎస్ఐలకు ప్రశంసా పత్రాలతో పాటు రివార్డులను ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు.ఈ సమావేశంలో ఎస్‌బి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్,హిమగిరి,పాడేరు ఎస్ఐ రంజిత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

**సంగారెడ్డి బ్యూరో మే 25,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల్ల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలో శనివారంసాయంత్రం భారీ అగ్గిప్రమాదం జరిగింది. స్థానిక పారిశ్రామిక వాడలోని ఒక స్క్రాప్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాదంలో పెద్ద మంటలు చెలరేగాయి. ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు .స్థానిక మైత్రీ డ్రగ్స్ ఎదురుగా ఉన్న స్క్రాప్ షాపులో జరిగిన అగ్నిప్రమాదంలో ఆస్తీనష్టం విలువ తెలియాల్సి ఉంది.ప్రమాదం జరిగిన స్క్రాప్‌షాపుకు ఏలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని స్థానికులు ఈసందర్భంగా మాట్లాడుతూ ఆరోపించారు. అగ్నిమంటలను ఆర్పడానికి మూడు ఫైర్ ఇంజన్‌లతో, అధికారులు శ్రమించారు. పారిశ్రామిక వాడలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు వినతులు చేసిన ప్రయోజనంలేకపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా స్క్రాప్‌షాపులు నిర్వహిస్తున్నాప్పటికి సంబందిత అధికారుల తనిఖీలు లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈవిషయమై జిల్లా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఫైర్ ఇంజన్లను ఘటన స్థలానికి పంపించామని అన్నారు.

# భగ్గుమన్న 'గేమింగ్ జోన్'

>> లపై దర్యాప్తు జరుపుతున్నామని ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఏదేని అజ్ఞాతవ్యక్తుల విధ్వంసక చర్యలా అన్న కోణంపైనా దర్యాప్తుచేస్తామని రాజుభార్గవ్ తెలిపారు. మంటలను అదుపుచేసి సహాయకచర్యలు పూర్తయిన తర్వాతమాత్రమే ఎంతమంది చనిపోయారన్న సంఖ్య వెలుగులోకి వస్తుందన్నారు. అంతేకాకఉండా నగరంలో ఉన్న గేమింగ్‌జోన్లు అన్నింటిని మూసివేయాలని ఆదేశాలు కూడా జారీచేసామని కమిషనర్ తెలిపారు. ఇదిలా ఉంటే వెల్లువలా ఎగిసిపడిన మంటలకు తోడు దట్టమైన పొగలు సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకూ వానయపించాయి. మంటల్లో ఎక్కువమంది భయపడి చనిపోయినవారు చిన్నపిల్లలే అని భావిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం 30 మంది చిన్నారులు వారి తల్లితండ్రులు ఈ కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి ఉన్నారని తేలింది. గేమింగ్‌యూనిట్‌లోని ఎయిర్‌కండిషనింగ్ యూనిట్‌లో పేలుడు సంభవించి మంటలకు కారణం అయింది. మొత్తం గేమింగ్‌జోన్‌కు ఈమంటలు వ్యాపించి దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఎసిలోని షార్ట్‌సర్క్యూట్‌వల్లనే ఈప్రమాదంజరిగిందని ప్రాథమికంగా చెపుతున్నారు.

# వైఎస్సార్సీకి భారీ మెజారిటీ తథ్యం

>> నినాదంతో ప్రజల మధ్యకు వెళ్లామన్నారు. సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోను, కేంద్రంలోను ఐసి పనితీరు అనుమానం కలిగించేదిగా ఉందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు మళ్లీ అమలు చేయాలంటే జగన్‌నే ఉండాలని ఆశించారన్నారు.అందుకే వృద్దులు,మహిళలతో సహా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ పార్టీకి ఓటు వేసారన్నారు.పెరిగిన పోలింగ్ శాతం తమ పార్టీకి అనుకూలమన్నారు. ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు అమలు సాధ్యంగాని పథకాలతో మేనిఫెస్టో జనం ముందుకు తీసుకుని వచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాన్ని నమ్మలేదన్నారు.గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు.ఈ విషయం ప్రజలకు తెలుసునన్నారు.తామెప్పుడు వర్గ రాజకీయాలు చేయలేదన్నారు.అందుకే ప్రజలందరు తమతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో మూడు జిల్లాల్లో చోటు చేసుకున్న అల్లర్లకు టిడిపి బాధ్యత వహించాలన్నారు.జరిగిన ఘటనలపై ఒక దృష్టి కోణాన్ని టిడిపి అనుకూల మాధ్యమాలు ప్రచారం చేస్తున్నాయన్నారు.ఘటనల్లో తమ పార్టీ ఉన్నారా? లేదా? అనే విషయంపై అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు.కొందరు రాజకీయ వేత్తలు తమ పార్టీ వారిపై అభూత కల్పనలు చేయడంతో పాటు,ఏ శిక్ష వేయాల్లో కూడా బహిరంగంగానే చెబుతున్నారన్నారు.అంటే వ్యవస్థలు వారి చేతిలోకి వచ్చాయనే భ్రమలో ఉన్నారా? అని సజ్జల ప్రశ్నించారు.

నేరం చేసేది,ఇతరుల మీద నెట్టేది తెలుగుదేశం పార్టీనేనన్నారు. కొన్ని వ్యవస్థలను మేనేజ్ చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయాలని వారు ప్రయత్నిస్తున్నారన్నారు.ఈ ఎన్నికలు వారి ఆటలకు,అహంభావానికి అడ్డకట్ట వేస్తాయన్నారు. మళ్లీ జగన్ సిఎం కావడాన్ని చంద్రబాబు ఆపలేదన్నారు. ప్రజా నిర్ణయాన్ని తలకిందులు చేసే శక్తి అతని లేదన్నారు. సిఎం జగన్‌పై పనికిమాలిన చోటా నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు.వారికి ఎన్నికల ఫలితాలే గట్టి బుద్ధి చెబుతాయన్నారు.

మాచర్ల పాల్వయిగేట్ పోలింగ్ కేంద్రంలో వాస్తవాలను బయటకు రాకుండా ఏకపక్షంగా ఐసి నిర్ణయాలు తీసుకుందన్నారు. ధ్వంసం చేసే అంశంపై వీడియోలను గోప్యతను తాము పాటించామని, వెబ్‌కాస్టింగ్ ద్వారా అవి తీసుకున్నట్లు సిఇఒ చెప్పారన్నారు.ఈ విషయాన్ని ఐసి కన్నా ముందు లోకేష్ అనడమేకాకుండా కొన్ని మార్ఫింగ్ వీడియోలు విడుదల చేసారన్నారు. ఇదెలా సాధ్యమన్నారు.తమ వద్ద నుంచి వీడియో ఎలా వెళ్లిందో తమకు తెలియదని సిఇఒ అనడం బాధ్యతా రహితమన్నారు.

# ప్రత్యేక పోలీసు అధికారులు

>> పురం జిల్లాల్లో అల్లర్లు తీవ్ర స్థాయిలో జరిగాయి.వీటిని అదుపులోకి తీసుకుని రావడానికి పోలీసు శాఖ ఎంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో కౌంటింగ్ సందర్భంగా గొడవలు జరగకుండా పోలీసులు పటిష్టమైనప చర్యలు తీసుకుంటుంది.ఈ క్రమంలో ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారులను నియమించింది.ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమితులైన శనివారం అంటే ఈరోజు రాత్రికల్లా ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని డిజిపి ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించాలని డిజిపి తన ఉత్తర్వులో స్పష్టం చేసారు.ఇదే సందర్భంలో డిజిపి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ఒకటిగా ఉన్న పల్నాడు జిల్లాకు 8 మంది ప్రత్యేక పోలీసు అధికారులను నియమించారు. వారిలో ఆరుగురు అదనపు ఎస్పీలు,ఇద్దరు డీఎస్పీలు ఉన్నారు. డిజిపి ఇప్పటికే నిఘా వర్గాల హెచ్చరికలను అనుసరించి అల్లర్లు జరగడానికి అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు ప్రాంతాల్లో బలగాలను భారీగా మోహరింపచేస్తున్నామన్నారు. అనుమానితులను గమనించి అదుపులోకి తీసుకుంటున్నారు. కీలకంగా జాతీయ రహదారులపైన, గ్రామీణ రహదారుల్లోను నిఘాను తీవ్రం చేసారు. అనుమానిత వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నెంబరు ప్లేట్‌లేని వాహనాలను,తగిన ధృవీకరణ లేని వాహనాలను ఎక్కడిక్కడ సీజ్ చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
తదియ సా.6.07
మూల ఉ.10.35
వర్జ్యం రా.9.00-10.36
దు.సా.4.55-5.47, 2) రా.8.02-9.37
శుభసమయం ఉ.11.39-12.02,
2) సా.6.40-7.41
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సామాజికాంశాలు ఆందోళనకు గురి చేస్తాయి. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** ఇంటర్వ్యూలలో విజయం సాధించగలుగుతారు. పొదుపు మీద దృష్టిని సారిస్తారు.

**మిథునం:** నిష్ణాతుల నుండి సలహాలను, సూచనలను తీసు కుంటారు. మీ ఆత్మవిశ్వాసమే మీకు కొండంత అండ అవుతుంది.

**కర్కాటకం :** ఎంతకష్టమైన పనినైనా అవలీలగా పూర్తి చేస్తారు. ధార్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటు వంటి వ్యాపారస్తులకు మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

**కన్య :** ఆర్థిక భారం నుండి ఊరట లభిస్తుంది. బహుమతులను ఇవ్వడం లేక అందుకోవడం జరుగుతుంది.

**తుల :** ఎంతకష్టమైన పనినైనా అవలీలగా పూర్తి చేస్తారు. ఆత్మవిశ్వాసం కొండంత అండగా నిలుస్తుంది.

**వృశ్చికం:** జీవిత భాగస్వామితో మాట్లాడే టప్పుడు సంయమనం పాటించండి. ముఖ పరిచయస్తులకు ఆర్థిక సహాయం అందిస్తారు.

**ధనుస్సు:** ఆధ్యాత్మికత పట్ల ఆకర్షితులవుతారు. ఉష్ణ సంబంధితమైన ఇబ్బందులు ఏర్పడతాయి.

**మకరం:**జీవితభాగస్వామితో సంయమనం పాటించండి. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి.

**కుంభం :** అనుకోని అవకాశాలు కలిసి వస్తాయి. సహోదర, సహోదరీ వర్గంతో చిన్నపాటి మాట పట్టింపులు ఏర్పడతాయి.

**మీనం :** సంఘంలో మీ స్థాయి పరపతి గౌరవాలను పెంపొందించు కోవడానికి గాను అవిశ్రాంతంగా శ్రమించవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 697157
2nd Prize Rs.7000/- 95386
3rd Prize Rs.3500/-
22488 34810 37553 40728 41707
44202 52700 52781 66951 92508
4th Prize Rs.200/-
0617 2323 2370 3719 3878 4864 5769
5868 8067 9838
5th Prize Rs.100/-
0265 1874 1897 5577 7247 7388 7509
7700 8708 9918
6th Prize Rs.50/-
0006 2222 4047 5471 6231 7952 8967
0131 2269 4101 5544 6423 7978 9011
0165 2452 4125 5552 6573 8322 9108
0307 2592 4519 5610 6705 8373 9142
0356 2666 4578 5619 6718 8453 9202
0416 3272 4594 5625 6722 8454 9279
0552 3274 4702 5719 6922 8481 9437
0854 3305 4762 5797 7008 8491 9489
1163 3416 4861 5867 7250 8561 9553
1183 3783 4962 5898 7618 8573 9946
1703 3866 4981 5932 7677 8606
1905 3954 5091 5970 7697 8664
2019 3970 5114 6153 7771 8757
2061 3984 5291 6169 7817 8772
2075 4009 5391 6217 7887 8811

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 712416
2nd Prize Rs.7000/- 96981
3rd Prize Rs.3500/-
14140 19939 24786 28481 45257
48282 51690 67231 76453 84743
4th Prize Rs.200/-
0511 2458 2512 3659 4592 7705 8520
8857 9101 9769
5th Prize Rs.100/-
0064 0785 1137 1945 2266 2565 2673
4737 6291 6644
6th Prize Rs.50/-
0026 2167 3999 5432 6034 8035 9073
0163 2405 4079 5522 6163 8276 9118
0341 2438 4211 5565 6265 8311 9369
0619 2672 4220 5578 6301 8358 9506
0766 2727 4300 5615 6348 8376 9550
0810 2967 4326 5616 6475 8573 9645
1064 2991 4436 5660 6656 8649 9666
1128 3051 4659 5713 6693 8657 9703
1181 3118 4691 5717 7555 8706 9814
1470 3227 4697 5727 7681 8774 9908
1549 3367 4734 5805 7683 8846
1780 3433 4796 5807 7900 8870
1871 3472 4867 5892 7913 8886
1872 3548 5036 5923 7917 8905
2052 3891 5304 6002 7950 8908

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 945591
2nd Prize Rs.7000/- 85440
3rd Prize Rs.3500/-
05535 09330 10735 27611 43319
66147 70219 92789 95003 95513
4th Prize Rs.200/-
1563 1640 2703 5068 5878 6592 7280
7547 9029 9086
5th Prize Rs.100/-
0799 0911 1396 1484 1746 2522 6046
6277 9613 9889
6th Prize Rs.50/-
0098 2273 3347 4714 6572 8137 9006
0618 2326 3425 4868 6722 8160 9052
0761 2396 3472 4898 6777 8218 9135
0914 2422 3510 4963 6837 8279 9140
1067 2577 3811 5112 7045 8303 9518
1072 2590 4018 5142 7092 8400 9535
1108 2657 4046 5166 7172 8491 9701
1171 2662 4049 5175 7234 8565 9798
1190 2843 4165 5185 7256 8619 9819
1245 2884 4189 5726 7430 8721 9959
1251 2933 4198 6030 7487 8745
1646 2938 4235 6260 7856 8785
1834 3057 4257 6433 7917 8869
2050 3125 4422 6478 8046 8975
2218 3309 4469 6551 8086 8981

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 188788
2nd Prize Rs.7000/- 01294
3rd Prize Rs.3500/-
29528 43352 45936 50243 56677
66856 76508 78413 80215 85572
4th Prize Rs.200/-
0869 1878 2267 2840 4962 6019 6249
7188 7900 8919
5th Prize Rs.100/-
0040 0244 0892 2151 2363 2490 4890
5751 6958 8930
6th Prize Rs.50/-
0118 1771 3416 4175 5061 7749 9184
0342 1869 3554 4231 5421 7851 9293
0350 1911 3566 4233 6301 8144 9508
0387 2038 3620 4357 6362 8243 9651
0557 2095 3709 4361 6422 8277 9667
0580 2217 3819 4458 6469 8490 9721
0583 2225 3910 4479 6572 8501 9820
0641 2297 3921 4521 6754 8618 9981
1047 2378 3935 4658 6905 8638 9987
1095 2395 3967 4825 7143 8709 9996
1118 2568 4024 4892 7447 8897
1142 2623 4067 4930 7468 8993
1297 2798 4143 4953 7613 9072
1608 2984 4149 4967 7639 9137
1761 3140 4153 5024 7655 9163

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 672207
2nd Prize Rs.7000/- 52016
3rd Prize Rs.3500/-
08670 18559 34718 35569 58576
66417 82248 82535 96992 99544
4th Prize Rs.200/-
0857 1181 1213 1398 1450 1760 2974
5438 6081 6843
5th Prize Rs.100/-
3473 3605 4780 5336 6058 7139 7882
7911 9066 9309
6th Prize Rs.50/-
0000 1151 2672 4154 5487 6251 8292
0089 1196 2953 4159 5517 6341 8387
0181 1444 3018 4315 5593 6360 8457
0209 1494 3102 4352 5630 6372 8772
0212 1495 3112 4433 5636 6627 8951
0234 1593 3135 4474 5673 6830 9019
0274 1669 3166 4786 5696 7385 9033
0338 1688 3348 4797 5722 7506 9542
0372 1831 3362 5062 5797 7691 9781
0475 1989 3470 5120 5864 7924 9914
0814 2005 3600 5135 5926 7955
0838 2187 3758 5282 6034 8030
1067 2202 3917 5283 6093 8043
1073 2451 3968 5323 6184 8138
1134 2483 4051 5453 6185 8154

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 863683
2nd Prize Rs.7000/- 94440
3rd Prize Rs.3500/-
11827 44496 51798 57664 82274
82986 84425 89821 90340 98086
4th Prize Rs.200/-
0145 0633 2230 2539 2824 4022 4989
7327 8899 9847
5th Prize Rs.100/-
1289 1494 2793 2810 3491 7047 7502
7908 8347 8719
6th Prize Rs.50/-
0029 1694 3713 4662 6213 7863 9120
0285 1797 3725 4718 6379 7988 9123
0323 1803 3764 4752 6698 8194 9321
0326 1905 3883 4769 6813 8291 9339
0486 2054 3928 4920 6900 8319 9565
0660 2280 3929 4963 6927 8520 9653
0678 2366 4048 5029 7186 8572 9681
0696 2553 4101 5191 7190 8628 9728
0823 2712 4106 5253 7222 8676 9764
0841 2887 4272 5290 7305 8768 9938
1298 3090 4301 5555 7425 8820
1359 3211 4336 5644 7480 8853
1470 3235 4513 6001 7485 8869
1555 3367 4552 6181 7692 8932
1557 3463 4558 6196 7746 8957

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 624432
2nd Prize Rs.7000/- 44466
3rd Prize Rs.3500/-
05817 07250 45803 59473 65138
74127 89448 89841 94305 97012
4th Prize Rs.200/-
0050 0107 0145 0478 0484 0999 2728
4803 8307 8653
5th Prize Rs.100/-
0256 0425 0861 3062 3387 6427 7077
8693 8848 8872
6th Prize Rs.50/-
0044 1462 2681 4246 5479 7103 9217
0047 1469 2783 4260 5606 7276 9391
0079 1872 2853 4453 5629 7365 9397
0226 1943 2859 4488 5682 7533 9410
0315 2022 2986 4732 5852 7727 9614
0336 2085 3051 4752 5927 7768 9650
0354 2192 3101 4814 6023 7842 9693
0400 2196 3254 4860 6121 7943 9708
0508 2296 3602 4899 6293 8212 9859
0620 2325 3763 4959 6536 8365 9879
0640 2326 3770 4984 6675 8490
0808 2516 3821 5064 6695 8698
0911 2566 3875 5289 6728 8899
1061 2568 4016 5291 6800 9158
1337 2628 4156 5411 7010 9198

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 574787
2nd Prize Rs.7000/- 88772
3rd Prize Rs.3500/-
00884 22944 24506 24770 26215
26991 46248 57191 75021 95567
4th Prize Rs.200/-
0951 1278 3780 5709 7153 8120 8246
8430 8862 9514
5th Prize Rs.100/-
0493 1702 3943 4133 4548 4842 7364
7728 8451 9754
6th Prize Rs.50/-
0051 1667 3075 3932 5178 7097 8728
0130 1707 3155 3992 5225 7247 8741
0173 1715 3169 4103 5275 7368 8900
0417 1855 3351 4104 5383 7388 9101
0529 1870 3518 4348 5425 7466 9157
0536 2135 3537 4424 5573 7648 9283
0574 2143 3542 4492 5895 7927 9334
0668 2361 3567 4508 6450 7966 9357
0733 2392 3627 4597 6531 7973 9869
0770 2489 3648 4631 6652 8000 9959
0869 2774 3654 4758 6666 8404
1026 2816 3713 4884 6829 8533
1265 2831 3776 4971 6865 8622
1342 2849 3808 4999 6913 8655
1384 2925 3829 5025 6929 8673

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 374789
2nd Prize Rs.7000/- 47914
3rd Prize Rs.3500/-
06726 15788 22845 31670 36075
44381 51801 62259 86644 93804
4th Prize Rs.200/-
0845 1792 5914 6192 6699 6757 8089
8659 8682 8789
5th Prize Rs.100/-
1263 1506 1879 2056 2370 2605 3631
4369 6325 6414
6th Prize Rs.50/-
0251 1668 3253 4024 5716 7287 9270
0347 1699 3264 4027 5718 7304 9429
0493 1711 3366 4171 5719 7683 9468
0541 1880 3411 4347 5753 7856 9498
0552 1896 3594 4408 5842 7870 9512
0640 2280 3614 4627 6067 7904 9600
0766 2304 3632 4703 6117 8090 9780
1007 2678 3645 4776 6131 8398 9932
1176 2698 3652 4910 6145 8480 9972
1285 2772 3679 5142 6486 8543 9991
1382 2890 3682 5389 6534 8672
1383 2925 3759 5492 6598 8696
1419 2989 3908 5651 6912 8775
1470 3027 3939 5657 6970 8934
1507 3067 3975 5668 7052 9002

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 738334
2nd Prize Rs.7000/- 53561
3rd Prize Rs.3500/-
00681 31025 33330 35766 52603
75174 78682 90650 99443 99845
4th Prize Rs.200/-
1403 2167 2445 3011 3324 3963 5484
6718 7085 9498
5th Prize Rs.100/-
0971 2656 3610 4003 4289 5173 7405
7648 9844 9984
6th Prize Rs.50/-
0282 2189 3511 4964 6498 7770 8712
0585 2192 3590 5102 6576 7853 8777
0697 2259 3669 5319 6754 7941 9033
0974 2458 3715 5439 6826 8044 9376
1132 2484 3856 5533 6969 8046 9403
1301 2640 3954 5536 7103 8106 9408
1318 2646 4012 5654 7149 8124 9502
1347 2852 4121 5814 7265 8224 9663
1379 2902 4169 5836 7333 8235 9678
1499 2925 4186 6134 7416 8396 9951
1543 2961 4276 6232 7456 8518
1808 3018 4349 6298 7548 8552
1821 3312 4610 6339 7584 8564
1846 3465 4644 6392 7597 8607
2028 3476 4819 6433 7697 8646

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 153422
2nd Prize Rs.7000/- 64330
3rd Prize Rs.3500/-
18507 29222 31492 42351 53889
64760 75446 86540 97412 97525
4th Prize Rs.200/-
1600 2088 3629 4642 5335 6914 9237
9649 9773 9811
5th Prize Rs.100/-
0137 1210 1369 2156 3337 3980 5168
5367 5421 9315
6th Prize Rs.50/-
0048 1609 3019 4794 6430 8235 8987
0050 1763 3021 4882 6436 8315 9007
0270 1773 3061 4885 6521 8414 9174
0314 1867 3204 4992 6631 8421 9266
0547 1879 3531 5077 6679 8473 9386
0560 2021 3549 5204 6694 8491 9607
0608 2228 3665 5214 6980 8513 9689
0654 2307 3950 5684 7148 8576 9743
0770 2372 4142 5954 7386 8753 9779
0857 2397 4324 6109 7436 8797 9865
1069 2540 4344 6147 7529 8832
1083 2686 4379 6249 7689 8844
1088 2734 4618 6291 7729 8857
1276 2790 4626 6317 8083 8863
1328 2797 4644 6395 8183 8951

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 863134
2nd Prize Rs.7000/- 85898
3rd Prize Rs.3500/-
17471 28664 39419 41327 41832
52628 63383 74862 85579 96388
4th Prize Rs.200/-
1154 1488 5767 6270 6680 6912 8548
9051 9215 9839
5th Prize Rs.100/-
2680 2868 3015 3706 4838 4915 5646
5941 6742 9661
6th Prize Rs.50/-
0245 2068 3533 4616 5828 7274 8228
0295 2133 3762 4619 5940 7284 8441
0296 2402 3799 4657 5981 7345 8492
0312 2484 3996 4810 6174 7367 8884
0445 2494 4030 4821 6222 7441 8902
0515 2698 4206 5097 6231 7529 9045
0786 2786 4209 5144 6400 7552 9303
0856 2800 4262 5259 6495 7652 9402
0978 2911 4352 5287 6501 7713 9540
1450 3064 4353 5355 6651 7771 9940
1517 3140 4369 5439 6721 7892
1675 3172 4374 5479 6921 7927
1696 3285 4418 5505 6955 8088
1806 3396 4533 5732 6990 8105
1982 3415 4584 5779 7107 8155

# పలు రైళ్లు నెల రోజులు రద్దు

## నర్సాపూర్-గుంటూరు-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మ ఆర్గం కారిడార్ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడటంతో పలు రైలు సర్వీసులను నెల రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 01 నుంచి 30 వరకు రద్దు చేశారు. అలాగే డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్ జూన్ 01 నుంచి జులై 01 వరకు, రాయలసీమ జిల్లాల మీదుగా హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ నుంచి 30 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 02 న ఉంచి జులై 01 వరకు, కాచిగూడ-నడికూడి-కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక మెమో రైలు సర్వీసులను జూన్ 01 నుంచి 30 వరకు రద్దు చేశారు.

# డెల్టాలో ఖరీఫ్ పంటకు ముందస్తు ప్రణాళిక



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జిల్లాలో తక్కువ దిగుబడి వస్తున్న పంటపొలాల ప్రాంతాలను గుర్తించి సత్వర భూసార పరీక్షలు నిర్వహించాలని పశ్చిమ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ పంటకు సంబంధించి వర్క్‌షాప్ నిర్వహించారు. రైతులకు మేలైన వరి వంగడాలను అందించాలన్నారు. రైతులకు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా లాభసాటిపంట సాగుబడిపై తగిన అవగాహన, శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. ఇసుక మేటలు మేసిన కాజా డ్రైయిన్, నందమూరి అక్విడెట్ పూడికతీత పనులకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గును పూడి సౌత్, వెయగల్తూరు డ్రైయిన్‌లలో కిక్కిస, తూడు బాగా పెరిగి పోయాయని వాటిని తొలగించాలని రైతులు

**మురుగు కాలువలు తవ్వాలని రైతుల విజ్ఞప్తి**
**దిగుబడి తగ్గే ఆయకట్టులో భూసార పరీక్షలు**

కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 96,925 హెక్టారులలో వరిపంట సాగుకు నిర్ణయించారు. తద్వారా 5,740 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగలదని అంచనా వేసారు. జిల్లాకు ఖరీఫ్ సీజన్‌కు గాను 48,463 క్వింటాన్ల వరి విత్తనాలు అవసరం ఉందని 100 క్వింటాన్ల వరకు కిలోకి 5 లు చొప్పున సబ్సిడీ ఇవ్వటం జరుగుతుందన్నారు. రైతులకు ఎంటియు-1318, 7029, 1061, 1064, స్పందన స్వర్ణ, పిఆర్126 వరి వంగడాలు అందుబాటులో వున్నాయని తెలిపారు. ఖరీఫ్ పంటకు గాను 21,272 మెట్రిక్ టన్నుల యూరియా, 23,464 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 2391 మెట్రిక్ టన్నుల డీఏపి, 6,391 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి అందుబాటులో వున్నాయన్నారు. 4179 కోట్లు పంట ఋణాలు 3116 కోట్లు టర్మ్‌లోన్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్. వెంకటేశ్వరరావు, డ్వామా పీడి ఎం. ప్రభాకరరావు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులతో తిరుమలగిరులు కిటకిట

- శ్రీవారి సర్వదర్శనానికి 30గంటలు
- శిలాతోరణం చేరిన క్యూలైన్లు

**తిరుమల, మే 25 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి భక్తులు లక్షమందికిపైగా తిరుమలకు చేరుకున్నారు. వారాంతం...వేసవిసెలవులు మధ్యకు చేరడంతో వెంకన్న మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. దీంతో సర్వదర్శనానికి శనివారం సాయంత్రానికి క్యూలైన్లు శిలాతోరణంవరకు చేరాయి. వేసవిసెలవులు కొనసాగుతుండటంతో తిరుమలలో భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం ఉదయానికి లక్షమందికిపైగా భక్తులు తిరుమలలో ఉండటంతోకొండ కిటకిటలాడుతోంది. ఉదయం 6గంటలకే వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు వరకుచేరాయి. వెలుపల క్యూలైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. సాయంత్రానికి మరింత భక్తులు పెరిగి 30గటంలు నిరీక్షించాల్సి వస్తోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టే సూచనలు ఉన్నాయి. టిటిడి అధికారులు కూడా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 50వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా సామాన్యభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారాంతం శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ప్రముఖులు, సామాన్యభక్తులు ఈ మార్పును గమనించాలని, తిరుమలకు ప్రణాళిక మేరకు చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా తిరుమలలో క్యూలైన్లలో విపరీతంగా భక్తులు బారులు తీరడంతో ఇక్కడ నుండి భక్తులను ఉచితంగా శిలాతోరణం క్యూలైన్లకు తరలించారు.

# ఎన్నికల అక్రమాలపై స్పందించని ఇసి

## సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ, మే25, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల అక్రమాలపై ఎన్నికల కమీషన్ స్పందించడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాపరావు ఆరోపించారు. ఎక్కడకుడా ఎన్నికల కమీషన్ దృష్టి పెట్టి పనిచేయలేదన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికలు సజావు నిర్వహించడంలో ఇసి తన అసమర్ధతను చాటుకుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఒక పక్క, బిజెపిని అడ్డుపెట్టుకుని టీడీపీలు ఓటరును తమ హక్కును వినియోగించుకోనివ్వలేదన్నారు. ఎన్నికల కమీషన్ ముందస్తు సమాచారం ఉన్నా అల్లర్లు విషయంలో స్పందించలేదన్నారు. ఏపీలో ప్రజలు తమ ఓటు హక్కును సరిగ్గా వినియోగించకుండా కొన్ని శక్తులు చేసిన కుట్రలకు ఇసి అండగా నిలిచిందనే అనుమానాలు వ్యక్తమవుతుందన్నారు. కొన్ని అంశాల్లో ఏపీ సీఈవో చెప్పిన అంశాలు తీవ్ర ఆక్షేపణీయంగా ఉన్నారు. ఏపీలో కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన పోలింగ్ అంశంలోను అనుమానాలున్నాయన్నారు. ఏపీలో అనేక చోట్ల ఇండియా కూటమి మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపైన, వారి హక్కుల కోసం పోరాటాలు చేయడమే కాకుండా లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్ద పరిరక్షణకోసం ఎన్నికల్లో నిలిచిన ఇండియా కూటమిపైన కేసులు నమోదు చేసారన్నారు. రూ.వేల కోట్లును ఎన్నికల్లో చలామణి చేస్తున్న వారిని ఎందుకు వదిలేసారని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులకు ఫలితాలు ముందే న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఓటమి భయంతోనే మోడీ ఎన్నికల కమీషన్‌ని గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు.

బూత్ లెవెల్‌లో ఓటింగ్ అడిగితే ఇవ్వలేని పరిస్ధితుల్లో ఎన్నికల కమీషన్ ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు తీవ్ర అక్రమాలకు పాల్పడు తుందన్నారు.

కేంద్రంలో భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రధాని నరేంద్రమోడీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతికూల తీర్పును ఇస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి చింతామోహన్

# రాబోయేది కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వమే

## తిరుపతి ఎంపి అభ్యర్ధి చింతా మోహన్

**గూడూరు, మే 25, ప్రభాతవార్త** రాష్ట్రం, కేంద్రంలో వైసిపి, బిజేపి పార్టీలకు అనుకూల పరిస్ధితులు లేవని ప్రజల మార్పు కోరు కుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపి అభ్యర్ధి చింతామోహన్ వెల్లడించారు. శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్ధి చింతామోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను అనేక విధాలుగా ప్రభావితం చేశారని అయితే విజ్ఞతతో ఓటర్లు ఓటు వేశారని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వెంటనే దుగరాజ పట్నం పోర్టు నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ రామకృష్ణారావు, పూల చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు, మే25, ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు శనివారంనాడు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ దంపతులు శ్రీశైలం వచ్చారు. ముందుగా వారు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో హైదరబాద్ నుంచి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద బిజేపి జిల్లా ఆధ్యక్షులు అబిరుచి మదు తదితర నాయకులు పుష్ప గుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. తదుపరి సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండు నుండి శ్రీశైలంకు రోడ్డు మార్గంలో వాహనంలో బయలు దేరారు. అక్కడ నుండి శ్రీశైలంకు చేరుకున్నా అనంతరం శ్రీశైల మల్లన్న దర్శనార్థమై సతి సమేతంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్దంగా ఆలయ ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్ధప్రసాదాలను అందించారు. తదుపరి వారికి ఆలయ ఏఈఓ హరిదాసు, మొహన్‌లు శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. అనంతరం వారు ఆలయం వెలుపల విలేఖర్లతో మాట్లాడుతూ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైల మల్లికార్జునుని లింగ దర్శనం చేసుకోవడం నా యొక్క భాగ్యం అని అన్నారు. అదే విధంగా నేడు మరో జ్యోతిర్లింగ దర్శనానికి వెళ్తుతున్నట్లు తెలుపుతూ దేశ ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి దశలో సాగుతూ ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగిందని అన్నారు. తదుపరి శ్రీశైలం నుండి రోడ్డు మార్గంలో వాహనంలో సుండిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకోని తిరిగి హైదరబాద్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి రాకపోకల విషయంపై ఆత్మకూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు, ఒకట పట్టణ ఎస్.ఐ లక్ష్మణ్‌రావులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



స్వామిఅమ్మవార్ల చిత్రపటంను బహూకరిసిస్తున్న ఎఇఒ

# ఎసిబి వలలో రావులపాలెం టౌన్ సిఐ ఆంజనేయులు

- రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- ఐదు నెలల వ్యవధిలో రెండో అధికారి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 25, ప్రభాతవార్త :** రావులపాలెం టౌన్ సిఐ సిహెచ్ ఆంజనేయులు రూ.50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గత నెల 16వ తేదీన రావులపాలెం మండలం పొడగట్లపల్లి వద్ద పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ ఘటనలో అరెస్టయిన రావులపాలెం గ్రామానికి చెందిన కుంచర్లపాటి లక్ష్మణరాజుపై రౌడీ షీట్ ఓపెన్ చేయకుండా ఉండేందుకు, చార్జిషీట్‌లో సహాయం చేసేందుకు సిఐ ఆంజనేయులు రూ.50వేలు లంచం డియాండ్ చేశారని, దీంతో ఆయన ఏసీబీని ఆశ్రయించగా శనివారం మధ్యాహ్నం రాజమండ్రి ఏసీబీ డీఎస్పీ డి.శ్రీహరి రాజు ఆధ్వర్యంలో వల పన్నారు. రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో బాధితుడి నుంచి సిఐ ఆంజనేయులు రూ.50వేలు లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తామని డీఎస్పీ శ్రీహరి రాజు తెలిపారు. రావులపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కేవలం ఐదు నెలల వ్యవధిలో లంచం తీసుకుంటూ రెండో అధికారి ఏసీబీకి పట్టుబడటం కలకలం రేపింది. ఈ ఏడాది జనవరి 9వ తేదీన రావులపాలెం ఎస్సైగా పనిచేస్తున్న ఎం.వెంకటరమణ, కంప్యూటర్ ఆపరేటర్ సత్యప్రసాద్‌లు ఒక కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు రూ.25వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ ఘటన జరిగి కొద్ది నెలల వ్యవధిలోనే సిఐ ఆంజనేయులు పట్టుబడటం రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న అవినీతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఎస్సై వెంకటరమణ ఏసీబీకి పట్టుబడిన కొద్ది రోజులకు రావులపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ స్థాయికి అప్‌గ్రేడ్ కాగా సుమారు మూడు నెలల క్రితం తణుకు నుంచి సిహెచ్ ఆంజనేయులు బదిలీపై ఈ స్టేషన్‌కు మొదటి టౌన్ సిఐగా నియమితులయ్యారు. ఆయన కొద్ది నెలలకే ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశమైంది.

# శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి, మే 25 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. ఓ వైపు శనివారం కావటంతో శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, మరో వైపు అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలతో ఆలయం కిట కిట లాడింది. 30వేలకు పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఐదువేలకు పైగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారని దేవస్థానం ప్రకటించింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శనివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. శనివారం



ఉదయం నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది.

# నాపై దౌర్జన్యంచేసిన వైఎస్సార్సీ నేతలపై చర్యతీసుకోరెందుకు ?

- పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్మన్ విశ్వనాధంను ప్రశ్నించిన జగ్గయ్యపేట అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్ధి వేల్పుల విజయ్

**జగ్గయ్యపేట, మే 25, ప్రభాతవార్త :** పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం వద్ద తనపై దౌర్జన్యంచేసి అవమానకరంగా ప్రవర్తించిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులపై రిటర్నింగ్ అధికారికి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని తనకు న్యాయం చెయ్యాలని స్వతంత్ర అభ్యర్ధిగా పోటీచేసిన వేల్పుల విజయ్ పోలీస్ కంప్లైంట్ అథార్టీ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి విశ్వనాధంకు (రాజమండ్రి) ఫిర్యాదుచేశారు. ఈమేరకు శనివారం వేల్పుల విజయ్ విలేకరులకు జరిగిన సంఘటన వివరాలు వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్ధిగా పోటీచేసిన విజయ్ ఈనెల 6వ తేదీన జగ్గయ్యపేటలోని జెడ్‌పి బాలుర హైస్కూలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ కేంద్రానికి వెళ్ళిన సందర్భంలో ఈసంఘటన జరిగినట్లు తెలిపారు. విజయ్ ఫిర్యాదులో పేర్కొన్న సమాచారం ప్రకారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలోకి అనుమతి లేకుండా వైఎస్ఆర్‌సిపికి చెందిన మారెళ్ళ విజయ నరసింహారెడ్డి, ఎస్ వెంకటకృష్ణప్రసాద్ వచ్చారు. అక్కడ వీరు అవమానకరంగా ప్రవర్తించటంతోపాటు దౌర్జన్యం చేశారని విజయ్ అధికారులకు ఫిర్యాదుచేశారు.



వేల్పుల విజయ్

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.4కోట్లతో ఉపరితల మరమ్మతులు

**శ్రీకాళహస్తి, మే 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంంపై భాగంలో దీర్ఘకాలంగా ఇబ్బంది పెడుతున్న లీకేజీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రూ.4కోట్లతో మరమ్మత్తులు చేపట్టారు. ఈ పనులు శనివారం ప్రారంభించారు. చినుకు పడితేచిత్తడి మారిన ఆలయంలో వర్షాకాలం భక్తులు తీవ్ర ఇబ్బందుపడే వారు. ఈ సమస్యను గుర్తించిన పాలకులు రూ.4కోట్లతో లీకేజీల అరెస్టు పనులను రింకు ఇంటర్నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థకు అప్పగించారు. ఈ పనులను దేవస్థానం నిధులతో కాకుండా రింకుసంస్థ స్వచ్ఛందంగా చేపట్టింది. పనులను శనివారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. మహారాష్ట్రకు చెందిన రింకు సంస్థ దాతగా చేపట్టిన పనులు పురాతన ఆలయాన్ని పురాతన పద్దతిలోనే నేచురల్ మెటిరియల్స్ వినియోగించి లీకేజీలను అరికట్టేందుకు ప్రయత్నించటం పట్ల పలువురు హర్షం ప్రకటించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం 11 శతాబ్దం నాటిదని చెబుతారు. అయితే 1906లో చెన్నైకు చెందిన నాటుకోటు చెట్టియార్లు మరమ్మత్తులు చేయించారు. సుమారు గత పది సంవత్సరాలుగా లీకేజీల సమస్య వేదిస్తుంది. అధికారులు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు.

# ముగురమ్మల మూలపుటమ్మ స్వరూపమే శ్రీమాత

- శ్రీమాతా వైభవం ప్రవచనంలో చాగంటి సందేశం

**ఇంద్రకీలాద్రి, మే 25, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మయే శ్రీ మాత, ఆమెయే బెజవాడ ప్రజలననుగ్రహిస్తున్న శ్రీ దుర్గమ్మ అంటూ బ్రహ్మశ్రీ డా. చాగంటి కోటేశ్వరరావు వారి ప్రవచనం శనివారం కొనసాగింది. శ్రీమాతా వైభవం గురించి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతంలో భాగంగా మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అని స్తుతించే భక్తులు ఆ అమ్మలకు అమ్మ అయిన శ్రీమాత వైభవాన్ని గ్రహించాలని ప్రవచించారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కొనసాగింది. ముందుగా ప్రాంగణానికి విచ్చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేదికపై వుంచిన శ్రీ దుర్గ అమ్మవార్లకు పూజలు నిర్వహించిన అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం కొనసాగింది. ముఖ్యంగా దుర్గమ్మ అవతార ముఖ్య ఉద్దేశ్యాన్ని భక్తులకు కనులకు కట్టినట్టు వివరించారు. ఆధ్యాత్మిక కవి బమ్మెర పోతానామాత్యుల వారు భాగవత రచనా సందర్భంగా దుర్గమ్మను ప్రార్ధించిన .. అమ్మలగన్నమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్లోకాన్ని భక్తులకు వివరిస్తూ బీజాక్షరాలను తెలుగులోకి అనువదించి మనకు అమ్మగా అందించిన పోతనామాత్యుల రచనా వైభవాన్ని ప్రస్తుతించారు. ఆ ముగ్గురమ్మల మూలపుటమ్మయే బెజవాడ దుర్గమ్మగా వచ్చి లోకరక్షణ చేపట్టి ఎలా రాక్షస సంహారం గావించి, లోకరక్షణ చేస్తున్న విశేషాలను వివరిస్తూ పలు అంశాలను ఉఠంకిస్తూ భక్తులకు సోదాహరణంగా తెలిపారు. ఈ సందర్భంగా శ్రిష్టి శ్రీ సీతారామాంజనేయ శాస్త్రి విరచిత శ్రీశైల తిరు సార: అనే గ్రంథావిష్కరణను బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్, సుబ్బారెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ వంటి పలువురు ప్రముఖులు పాల్గొని చాగంటి వారిని ఘనసత్కారం చేశారు. దుర్గమ్మను శనివారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులు శనివారం దర్శించుకున్నారు.

వారికి ఆలయ ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలతో, వేదమంత్ర పఠనాలతో ఆలయ మర్యాల ప్రకారం స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా చాగంటి దంపతులకు శ్రీ కనకదుర్గా వైభవం పుస్తక ప్రసాదాన్ని, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.





చాగంటి కోటేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

# నాణ్యత ధృవీకరణపై ప్రజలకు అవగాహన సదస్సులు

## బిఐఎస్ రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్

**విజయవాడ, మే 25, ప్రభాత'వార్త' :** పరిశ్రమ ప్రయోజనాలకోసం ఐఎస్ 18655:2024 జిం సెంటర్ - సర్వీస్ రిక్వైర్‌మెంట్స్ అనే స్టాండర్డ్‌లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్చా కార్యక్రమా లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నిర్వహిస్తోందని సంస్థ పరిశోధకులు రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ తెలిపారు. శనివారం బిఐఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువుల ప్రామాణీకరణ, మార్కింగ్, నాణ్యత ధృవీకరణ (ఐఎస్ఐ మార్క్) కార్యకలాపాల సామరస్య అభివృద్ధి కోసం వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో బిఐఎస్ చట్టం 2016 ప్రకారం స్థాపించినట్లు ఆయన గుర్తు చేశారు. దీన్ని ప్రతినెలా ప్రణాళికా బద్దంగా నిర్వహిస్తున్నామన్నారు. నూతన ప్రమాణాలను ప్రారంభించడం, పారిశ్రామిక, వర్తకానికి పంచుకోడానికి ఉద్దేశించబడిందన్నారు. హైబ్రిడ్ (భౌతిక, ఆన్‌లైన్) మోడ్‌లో నిర్వహించిన ఐఎస్ 18655:2024 జిం సెంటర్ - సర్వీస్ రిక్వైర్‌మెంట్స్ అనే స్టాండర్డ్‌లో ప్రజలకు కొత్త మార్క్‌తో ముందుగా జింసెంటర్ సర్వీస్ రిక్వైర్‌మెంట్‌లో క్వాలిటీపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు జిమ్ సేవల కనీస అవసరాలు, జిం ట్రైన్ యొక్క సామర్థ్యం,

వ్యాయామశాల భద్రత అత్యవసర కార్యాచరణ మరియు అత్యవసర ప్రణాళికలతో నిర్దేశిస్తూ, నాణ్యమైన పరికరాల వాడకాలపై భద్రత కోసం బిఐఎస్ యొక్క కార్యకలాపాల గురించి వివరించారు.





అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

ఏపీలో ఎన్నికల పోలింగ్ తేదీ, తరువాత రోజుల పరిణామాలపై ఏపీ పోలీసు సీరియస్‌గా ఉంది. ఇప్పటికే ఇంచుమించు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వంపైన, పోలీసు వ్యవస్థపైన కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు సమన్లు ఇచ్చింది. వారిని ఢిల్లీకి పిలిపించి ప్రత్యక్ష వివరణ తీసుకుంది. పల్నాడు, తిరుపతి జిల్లాల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు పలువురిపై చర్యలు తీసుకుంది. అంతేకాకుండా ఈసీ ఆదేశాలకు అనుగుణంగా డీజీపీ అల్లర్లపై సిట్‌ను నియమించారు. పల్నాడు జిల్లా 144వ ఐపిసి సెక్షన్ కొనసాగుతుంది. గురజాల నియోజకవర్గంలో 192 మందిపై కేసులు నమోదు చేసారు. కేసునుపల్లి, నడికుడి, ఇరికెపల్లి, మాదినపాడు, దాచేపల్లి,.ముత్యాలం పాడు గ్రామాల్లో



గొడవలు జరిగాయి. దాచేపల్లిల్లో 70మందిపై కేసులు నమోదు చేసారు. గురజాల మండలంలోని చర్లగుడిపాడు, దైద గ్రామాల్లో గొడవలు జరిగాయి. మాచవరం మండలంలో 45 మంది మీద కేసులు నమోదయ్యాయి. పిడుగు రాళ్ల మండల పరిధిలోని పెద్దఆగ్రహారం, కరాలపాడు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో మొత్తం 67 మందిపై సెక్షన్ 307,324,323 కిందకేసులు నమోదు చేసారు. సత్తెనపల్లి నియోజక వర్గం పరిధిలో 34 మందిపై కేసులు నమోదుచేసారు. అనంతపురం జిల్లాల్లో అల్లరు అధికంగా జరిగాయి. ఈ పరిస్థితుల నడుమ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఎక్కడిక్కడ పోలీసు భద్రతను పెంచుతున్నారు. ఈసీ ఆదేశాల మేరకు డీజీపీ నియమించిన వినీత్ బ్రిజ్‌లాల్ మొత్తమ్మీద ఏపీలో రాష్ట్ర ఎన్నికల అనంతరం కౌంటింగ్ రోజు ఏమీ జరుగుతుందనే దిశలో వాతావరణం ఉంది.

# ఏపిలో ఎన్నికల రాజకీయం హింసాత్మకం

ఘంటా విజయకుమార్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు ఈ పర్యాయం జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి వచ్చాయి. పోలింగ్ అత్యధిక స్థాయిలో జరిగింది. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు బారులు తీరి ఓటర్లు తమ హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది. అక్కడక్కడ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇవి తీవ్రస్థాయిలో ఉద్రిక్తతకు దారి తీసాయి. కేంద్ర ఎన్నికల కమీషన్ నేరుగా ఈ వ్యవహారంలో చోటు చేసుకుని పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నలో తలమునకలై ఉంది. ఇప్పుడిప్పుడే పరిస్థితులన్నింటిని అదుపులోకి వస్తున్నాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినా అక్కడక్కడ చోటు చేసుకున్న సంఘటనలు హింసాత్మక పరిస్థితులకు దారితీసాయి. ఈవీఎంలను ధ్వంసం చేసారు. ఇవన్నింటిపై ఘర్షణల అనంతర గట్టిచర్యలు ఇసి పోలీసు తీసుకుంది. కౌంటింగ్ ప్రశాంతంగా జరిపేందుకు పోలీసులు ఎన్నికల సంఘం జాగ్రత్తపడుతున్నాయి. పోలింగ్ రోజు ఈవీఎంల ధ్వంసం వంటివి సహించరాని అంశాలుగా ఏపీ ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ వివరించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఘటనలకు బాధ్యులపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న అన్ని అంశాలపై పరిశీలకుల నుంచి నివేదికలున్నాయన్నారు. సున్నిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమలులో ఉందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తామని తెలిపారు. తెనాలి, మాచర్ల, అనంతపురంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటలను తీవ్రంగా పరిగణించినట్లు వివరించారు. ఎన్నికల కమిషన్ గృహనిర్బంధంతోపాటు కేసులు పెట్టాలని ఆదేశాలు జారీచేసిందని చెప్పారు. పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల పలు దుర్ఘటనలు జరగడాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల సంఘం తీవ్రంగానే పరిగణించింది. కీలకంగా తెనాలి, మాచర్ల, అనంతపురంలో జరిగిన సంఘటనలకు బాధ్యులైన వారిని వెంటనే గృహ నిర్బంధం చేయటంతో కేసులు పెట్టాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. పుంగనూరులో జరిగిన సంఘటనలో నిందితులను వదిలేసిన ఎస్‌ఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు సీఈవో ముకేష్ కుమార్ మీనా వివరించారు. ఎక్కడ రీపోలింగ్ నిర్వహించాలనే అంశంపై ఎటువంటి ఫిర్యాదులు ఇప్పటికి రాలేదన్నారు. ఆయా అంశాలపై సమగ్రనోట్ ఇస్తామన్నారు. ఓటరు జాబితా విషయంలో ఈసారి ఎటువంటి ఫిర్యాదులు లేవని అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ఎన్ని



కల పోలింగ్ రోజున ఈవీఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయి. 275 బీయూలు, 217 సీయూలు, 600ల వీవీ ప్యాట్‌లకు సంబంధించి సమస్యలు తలెత్తాయి. పోలింగ్ కేంద్రాలు వద్ద 20వేల యంత్రాలు అదనంగా ఉంచడంతో ఆ సమస్యను పరిష్కరించారు. మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయి. ఇంజినీర్లు యంత్రాలను పరిశీలించి, డేటా వస్తుందని చెప్పారు. ఇదే నియోజకవర్గంలో 8 కేంద్రాల్లో మార్చి మళ్ళీ పోలింగ్ నిర్వహించామన్నారు. ఇక ఆ రోజు పోలింగ్ గడువు ఆరుగంటల తరువాత కూడా 3500ల పోలింగ్ కేంద్రాల వద్ద అప్పటికి క్యూలైనుల్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు వీలు కల్పించారు. అందువలన ఈ కేంద్రాల్లో రాత్రి 10గంటలకు దాటినా పోలింగ్ జరిగింది. కొన్నిచోట్ల తారీఖు మారేదాక పోలింగ్ జరిగింది. ఏపీ ఎన్నికల్లో చివరి లెక్కలను అనుసరించి 81.86శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. దాదాపు తమ అంచనాలకు అనుగుణంగానే పోలింగ్ శాతం ఉందన్నారు. ఈవీఎంల ద్వారా 80.66శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తుది పోలింగ్ శాతం వివరాలను అధికారికంగా ఆయన వెల్లడించారు. 3500ల కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటలు దాటిని తరువాత కుడా పోలింగ్ కొనసాగిందని వివరించారు. అఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి రెండుగంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలన్ని 350 స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచామన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచెల భద్రత కల్పించామన్నారు. అభ్యర్థులకు చెందిన వ్యక్తి కూడా అక్కడ కాపలా ఉండవచ్చునన్నారు. పోలింగ్ కొన్నిచోట్ల ఆలస్యమైందన్నారు. అబ్జర్వర్లంతా పరిశీలన చేసారన్నారు. రీపోలింగ్‌పై ఏమీ చెప్పలేదని సీఈవో వివరించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09శాతం పోలింగ్ పెరిగిందని మీనా తెలిపారు. గత ఎన్నికల కన్నా ఒకశాతం పోస్టల్ బ్యాలెట్లు అధికంగా వచ్చాయన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32శాతం నమోదైనట్లు వివరించారు. తిరుపతిలో బోగస్ ఓట్లు తొలిగించినందువలన అక్కడ ఓటింగ్‌శాతం తగ్గిందన్నారు. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06శాతం ,అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు ముందు నుంచి సున్నిత పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి విషయంలో పోలీసు వైఖరిపై అన్ని పక్షాల నుంచి విమర్శలు తలెత్తాయి. ఎన్నికల సమయంలో సాధారణ పరిస్థితులున్నా, పోలింగ్ అనంతరం అనుహ్యంగా అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. వాస్తవానికి పోలింగ్‌కు ముందు ఎన్నికల విధి నిర్వాహణలో అలసత్వం, నిర్లక్ష్యంతో వ్యవహరించారనే అభియోగాలతో డీజీపీతో సహా పలువురు ఐఎఎస్, ఐపీఎస్ అధికారులను ఎలక్షన్ డూటీలకు దూరంగా ఉంచారు. ఈ క్రమంలో కేంద్ర నిఘా వర్గాలుముందస్తుగానే ఎన్నికల లెక్కింపు రోజున, అనంతరం ఏపీలో చోటు చేసుకునే పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసుశాఖను హెచ్చరించింది. జూన్4, తరువాత రాజకీయ వర్గాల నడుమ దాడులు జరిగే అవకాశం ఉందని సెంట్రల్ ఇంటిలిజెన్స్ విభాగం హెచ్చరించి. జూన్ 19 వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా తిరుపతి, పల్నాడు, చిత్తూరు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలతోపాటు ఎన్టీఆర్ జిల్లా (,గుంటూరు, నెల్లూరు, ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఇతర జిల్లా నియోజకవర్గాలపై నిఘాపెట్టాలని కేంద్ర ఇంటిలిజెన్స్ సూచించింది. ప్రతి ఫిర్యాదుస్వీకరించాలి. రికార్డు చేయాలని, ఆరా తీయాలి. ఘటనా స్థలాలకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఏపీలో మే13న ఎన్నికల జరగ్గా, జూన్4న ఓట్లు లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికల పోలింగ్ తరువాత రాష్ట్రంలో చెలరేగిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దీనికి కారణంగా సున్నిత పరిస్థితులుంటాయని ముందుగా గుర్తించినా అక్కడ నిఘా సరిగ్గా లేకపోవడమే కారణమన్న ఆరోపణలు న్నాయి. ఈ పరిణామాల నడుమ కేంద్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇంటిలిజెన్ చీఫ్‌ను ఢిల్లీకి పిలిపించుకుని కోరింది. అనంతపురం, పల్నాడు జిల్లాల ఎస్పీలతో సహాపలువురు పోలీసులను బదిలీ చేసింది. ఇంకా కొందరికి నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానితులపై నిఘా పెట్టాలని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేసారు. ప్రతి స్టేషను పరిధిలోను గతసార్వత్రిక ఎన్నికల సందర్భంలో నేరాలకు పాల్పడిన వారిని విచారించాలని ఆదేశించారు. అవసరం అనుకుంటే వారిని బైండోవర్ చేయడం, అదుపులోకి తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఎక్కడైనా ప్రజలను రెచ్చగొట్టే రీతిలో వ్యవ హరిస్తున్నారనే అభియోగాలు వస్తే, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సామాజిక పరంగా సున్నిత పరిస్థితులకు కారణమవుతారనుకుంటే వారిని గృహనిర్బంధం చేయాలని ఆదేశించారు. ఎక్కడా గుంపులు, గుంపులు జనం కూడి వున్న అక్కడి నుంచి వారిని పంపించి వేయాలని ఆదేశించారు. నగరాలు, పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో గతంలో తారసపడని, అనుమా నస్పద ప్రవర్తన కలిగిన వారు కన్పిస్తే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ●

ఢిల్లీ

సార్వత్రిక ఎన్నికల సమరం చివరి అంకానికి వచ్చింది. ఏడు విడతలుగా సాగుతున్న ఈ ప్రక్రియలో నిన్నటితో ఆరు పూర్తయ్యాయి. ఇక చివరి విడత మిగిలి ఉంది. చాలా సుదీర్ఘంగా సాగుతోంది. మొదటి విడతలో పోటీచేసి నిరీక్షిస్తున్న అభ్యర్థులలో ఎడతెగని టెన్షన్. దాదాపు నెలన్నర రోజులు ఫలితాల కోసం వేచి చూడడమంటే సామాన్యమైన విషయం కాదు. జూన్ 1వ తేదీన జరిగే చివరి విడతలోని అభ్యర్థులకు కొంత ఆశాజనకమైన పరిస్థితి. తర్వాత మూడు రోజుల్లోనే భవిష్యత్తు తేలిపోతుంది. సుదీర్ఘంగా సాగడం కూడా ఒకవిధంగా మంచిదే అనిపిస్తుంది. పోలింగ్ నాటి 'ఉద్రిక్త' పరిస్థితి క్రమంగా నీరసపడుతుంది. గత ఆరు విడతల్లో మొత్తం 486 సీట్లకు పోలింగ్ పూర్తయింది. మరో 57 సీట్లు మాత్రమే ఇక మిగిలి ఉన్నాయి. ప్రముఖ నేతలందరి భవిష్యత్తు ఇప్పటికే ఇవిఎంలలోకి చేరింది. జూన్ 4న ఏ పార్టీ భవిష్యత్తు ఏమిటో, ఏ నేత అందలాన్ని అధిరోహిస్తాడో తేలిపోతుంది. ఆరు విడతల్లోను పోలింగ్ దాదాపు ప్రశాంతంగా సాగిందనే చెప్పాలి. విడతల మధ్యలో వ్యవధి ఎక్కువగా ఉండడంతో భద్రతా బలగాలను ఆయా నియోజకవర్గాలకు తరలించడం కూడా తేలికయింది. ఒక్కనాలుగో విడతలోనే పోలింగ్ కొంత హింసాత్మకం కావడం గమనించవలసిన అంశం. అది కూడా బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లోనే కనిపించింది. ఈ రెండు రాష్ట్రాలలో పోలింగ్ నాడు ఘర్షణలు చెలరేగవచ్చని ముందుగానే అంచనావేసి మునుపెన్నడు ఎరుగనంతటి భద్రతా ఏర్పాట్లుచేశారు. కానీ కొందరు ఎమ్మెల్యేలే అవాంఛనీయ ఘటనలకు పాల్పడడం విచారకరమైన అంశం. ఇసి ఎన్ని ముందు జాగ్రత్తచర్యలు తీసుకొన్నా, వివిధ పార్టీల నేతలు కూడా ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని హింసాకాండకు పాల్పడ్డారు. అయితే రీపోలింగ్ అవసరం కాకపోవడం గుడ్డిలో మెల్ల అనిచెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష కూటమి మధ్యపోరు హోరాహోరీ కావడంతో అయిదారు చోట్ల హింసాత్మక ఘటనలు తప్పని పరిస్థితి ఏర్పడింది. తర్వాత విడతలో యుపిలోని రాయ్‌బరేలి, అమేధిలో పోలింగ్‌వేళ కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినా ఇసి అధికారులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అమేధి, రాయ్‌బరేలిలో తిరిగిపట్టు సాధించడానికి కాంగ్రెస్ యత్నించడం, అక్కడ తమ స్థానాన్ని కాపాడుకోవాలని బిజెపి భావించడంతో పోలింగ్ సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. అయినా చివరికి అక్కడ కూడా ప్రశాంతంగానే ముగియడం హర్షించదగిన విషయం. ఆరో విడతలో అంటే నిన్న (25,మే) ప్రధానంగా అందరి దృష్టి ఢిల్లీపైనే ఉంది. అక్కడి ఏడు పార్లమెంటు సెగ్మెంట్లలోను ఒకే దఫా పోలింగ్ జరగడంతో

# అగ్ని పరీక్ష!

ఎ.వి.వి ప్రసాద్

పాటు, ఆ ఎన్నిక దేశ రాజకీయాలను ప్రభావితం చేసేది కావడంతో రాజకీయ పరిశీలకులందరి దృష్టి దానిపైనే కనిపించింది. లిక్కర్ స్థానంలో అరెస్టులు, మధ్యంతర బెయిలు మీద జైలు నుంచి విడుదలైన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రివాల్ యధాశక్తి పదిహేను రోజులపాటు విస్తృతంగా ప్రచారం చేసినా ఆయనలో మునుపటి ఉత్సాహం లోపించినట్లుగానే కనిపించింది. వరుసగా రెండుసార్లు క్లీన్ స్వీప్ చేసిన బిజెపి మూడోసారి కూడా అదే ఫలితం సాధించాలనే పావులు కదపగా, కనీసం మూడు చోట్లయినా అనుకూల ఫలితం సాధించాలనే లక్ష్యంతో ఆప్ పనిచేసినట్లు కనిపిస్తుంది.



కేజ్రివాల్

2014,19లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఏడు పార్లమెంటు సీట్లలోను బిజెపియే ఆధిక్యత సాధించింది. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్, ఆప్ ఏడుసీట్లను పంచుకొని పోటీ చేస్తున్నాయి. ఆప్ 4, కాంగ్రెస్ 3 సీట్లలో పోటీచేసి అన్ని స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నా, లిక్కర్ స్కాం ఆప్ విజయావకాశాలకు గండికొట్టిందనే చెప్పాలి. కాంగ్రెస్, ఆప్‌పొత్తు, సీట్ల సర్దుబాటు కూడా చివరిదాక అయోమయంగానే కనిపించింది. లిక్కర్ స్కాంలో ముఖ్యమంత్రి, మరికొందరు మంత్రులు కూరుకొనిపోవడంతో ఆప్‌తో పొత్తు వల్ల అంతానష్టమేనని భావించిన కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు విషయంలో చాలారోజులు తటస్థంగానే ఉండిపోయింది. ఆప్ కూడా కాంగ్రెస్‌తో కలవడానికి ఇష్టపడకపోవడంతో ఢిల్లీలో కూటమి దెబ్బతినగలదనే అంతా భావించారు. అయితే చివరి నిముషంలో కాంగ్రెస్, ఆప్ అగ్రనేతలమధ్య రాజీ కుదరడంతో కూటమి అభ్యర్థులను ఉమ్మడిగా రంగంలోకి దింపారు. పైకి కూటమిఅభ్యర్థులు బరిలో ఉన్నట్లు కనిపించినా, చాలా చోట్ల ఎవరి ప్రచారం వారిదే అన్నట్లుగా సాగింది. రాహుల్ గాంధీ చాలావరకు ఒంటరిగానే ప్రచారాన్నిసాగించారు. ఎవరి నియోజకవర్గాలలో వారు ప్రచారం చేసుకోవడం కనిపించింది కానీ ఉమ్మడి ప్రచారం మాత్రం జరగలేదనే చెప్పాలి. ఈ పరిస్థితిలో కూటమి అభ్యర్థుల విజయావకాశాలు ప్రశ్నార్థకంగానే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఆప్‌కి, కేంద్రంలో బిజెపికి ఓటు వేస్తున్న ఢిల్లీ పౌరులు ఈసారి కూడా అదే పద్ధతి అవలంభిస్తారనే ఎక్కువగా వినిపిస్తోంది. కేజ్రివాల్ వ్యక్తిగత ప్రతిష్ట ఇప్పటికే సమస్యలలో చిక్కుకొంది. ఆప్ ఎంపి స్వాతి మలివాల్‌పై కేజ్రివాల్ వ్యక్తిగత కార్యదర్శి దాడిచేసిన ఉదంతాన్ని బిజెపి తనకు అనుకూలంగా భాగానే ఉపయోగించుకుంటోంది. జైలులోంచి బయటకు వచ్చి పార్టీతరపున కేజ్రివాల్ ఎంతప్రచారంచేసినా లిక్కర్ కుంభకోణం, మలివాల్ ఉదంతం ఆప్ విజయావకాశాలకు అడ్డుకట్ట వేస్తూనేఉన్నాయి. కేజ్రివాల్‌కు వ్యతిరేకంగా మలివాల్ చేస్తున్న ప్రచారం పోలింగ్ రోజున ప్రభావం చూపినట్లే కనిపించింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఈ పార్లమెంటు సెగ్మెంట్లలో లభించిన ఓట్లశాతం తక్కువే కావడంతో, ఈసారి కూడా అంతకంటె మెరుగైన ఫలితాలు ఆపార్టీకి వచ్చే అవకాశం లేదనే పరిశీలకులు భావిస్తున్నారు. మరో రెండు వారాలలోపునే అందరి భవిష్యత్తు తేలుతుంది. ఢిల్లీలో ఆప్ వ్యతిరేక ఫలితమే వస్తే, కేజ్రివాల్ మరిన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందనే అనిపిస్తుంది. ఎన్నికల ఫలితాలను బట్టి ఆయన రాజీనామా చేసే విషయం కూడా తేలుతుంది. ●

ఇజ్రాయిల్

గాజాలో ఇజ్రాయిల్ హమాస్‌మధ్య జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో ప్రమేయం ఉన్న అధినేతలపై అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసిన అరెస్టు వారంట్లు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఘర్షణల్లో ప్రమేయం ఉన్న నాయకులపై అరెస్టు వారెంట్లు జారీ చేయాలని అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు చీఫ్‌ప్రాసిక్యూటర్ ఖరీంఖాన్ ఇప్పటికే ప్రకటించారు. వారంట్లు జారీ చేయాల్సిన నేతల్లో ప్రధానంగా ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గల్లంట్‌లపేర్లు వినిపించాయి. వీరిద్దరి ఆధ్వర్యంలోనే మానవతను మంటగలిపేలా యుద్ధనేరాలు ఆకృత్యాలకు పాల్పడ్డారని అంతర్జాతీయ న్యాయస్థానం ప్రాసిక్యూటర్ తమ వద్ద ఆధారాలున్నాయని ప్రకటించారు. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ నాయకులు ముగ్గురుని గాజాలో గ్రూప్ అధిపతి అయిన యాహ్యాసిన్వార్ నాయకులు ఇస్మాయిల్ హనియే, మహ్మద్ ఆల్‌మస్రిని కూడా ఈ ఆకృత్యాలకు బాధ్యులని తేల్చారు. అయితే వీరిని ప్రాసిక్యూట్ చేసేందుకు సిద్ధం అవుతున్న ప్రాగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి ఈ పరిధిలేదని ఇజ్రాయిల్ ఇప్పుడు వాదనలు లేవదీసింది. గతంలో ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా యుద్ధ నేరాలకు పాల్పడిందని, ప్రత్యేక న్యాయస్థానం ఆధారాలున్నాయని వారంట్లు జారీచేసిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తమను విచారించే అధికారం అంతర్జాతీయ న్యాయస్థానానికి లేదని, తాము ఆ పరిధిలోనికి రాబోమంటూ కొట్టిపారేసారు. సరికదా జారీ అయిన వారంట్లకు సమాధానం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు అదేపరిస్థితి ఇజ్రాయిల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా అనుసరిస్తున్నారు. ఆనాడు పుతిన్ ఎలా వ్యతిరేకించారో ఇప్పుడు నెతన్యాహు కూడా అలాగే స్పందించడం గమనార్హం. ప్రజాస్వామ్య వ్యవస్థలున్న ఇజ్రాయిల్‌ను నరహంతకులైన హమాస్‌తో పోల్చడాన్ని అసహ్యించుకుంటున్నానని, వారంట్లను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించేసారు. అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు ఏర్పాటుకోసం చేసిన ఒప్పందం పై సంతకం చేయలేదు. అందువల్ల ఇజ్రాయిల్ భూభాగంపై ఐసిసికి ఎలాంటి

# నెతన్యాహుకు అరెస్టుముప్పు!

గన్ని మోహన్

అధికారాలులేవని అయితే అరెస్టువారంట్ జారీ చేస్తే నెతన్యాహు, గల్లంట్‌లు విదేశాలకు పరారయ్యే అవకాశాలు కట్టడి చేయవచ్చన్న భావన ఇజ్రాయిల్ పాలకుల్లో వ్యక్తమవుతోంది. యుద్ధ నేరాలుగా పరిగణించిన వాటిని ఈసందర్భంగా ఐసిసి ప్రాసిక్యూటర్ బయటపెట్టారు. పౌరుల ఆకలిచావులను యుద్ధవిధానంగా అనుసరించడం యుద్ధనేరం కిందకు వస్తుందని, ఉద్దేశ్యపూర్వకంగా శరీరానికి లేదా ఆరోగ్యానికి తీవ్రహాని కలిగించడం క్రూరంగా వ్యవహరించడం, కావాలనే నరవధ లేదాహత్య, సామాన్య ప్రజానీకంపై ఉద్దేశ్యపూర్వక దాడులు, ఆకలితో చనిపోతున్న వారిని హత్య చేయడం లేదా వారిని నిర్మూలించడం మానవత్వాన్ని విస్మరించినయుద్ధ నేరంగా పరిగణించాలని



బెంజమిన్ నెతన్యాహు

ఐసిసి ప్రాసిక్యూటర్ విశ్లేషించారు. మానవత్వాన్ని మించిహింసకు గురిచేయడం, ఇతరఅమానవీయ చర్యలన్నింటికీ ఇజ్రాయిల్ పాల్పడిందని ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఐసిసి పరిధిలో పరిశీలనకు వచ్చాయి. ఇజ్రాయిల్‌పై హమాస్ జరిపినదాడిలో 1200 మందికి పైగా చనిపోగా 250 మందిని బందీలుగా తీసుకు పోయారు. ఈదాటిని కట్టడిచేసేందుకే ఇజ్రాయిల్ గాజాపైదాడులకు ఉపక్రమించింది ఆహారంనిత్యావసరాలు అందకుండా చేయడంయుద్ధంలో ఆయుధంగావాడింది. హత్యలు సమూలనిర్మూలన, సామాన్య పౌరులపై కావాలనే దాడులు వంటి వాటికి పాల్పడిందని ఇజ్రాయిల్‌పై భారీగానే ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా మూడు సరిహద్దులుగా ఉన్న రఫాక్రాసింగ్, కెరెమ్‌షా లోమ్, ఎరేజ్‌లను పూర్తిగా మూసేసి సరిహద్దుల మీదుగా ఆహారం మందులు వంటి కనీస అవసరాలను వెళ్లకుండా ఏకపక్షంగా కట్టడి చేయడం యుద్ధనేరం పరిధిలోకే వస్తుందని సీపీపీ తన అభియోగపత్రంలో వెల్లడించిన అంశాలను ఐసిసి పరిశీలనచేస్తోంది. ఇజ్రాయిల్‌నుంచి గాజాకు వచ్చే నీటిపైపులైన్లను ధ్వంసంచేసి నీటిసరఫరాను అడ్డుకున్నదని ఇప్పటివరకూ విద్యుత్‌సరఫరాను కూడా నిలిపివేసిందన్న అభియోగాలు తీవ్ర స్థాయిలోనే ఉన్నాయి. ఈచర్యలన్నీ తమ దేశపౌరు ల భద్రత, వారి జనజీవన పరిరక్షణకోసం చేసినవేనని, ప్రత్యర్థుల నరమేధం అడ్డుకోవాలంటే తమ దేశసార్వభౌమత్వం, భద్రతను కట్టుదిట్టం చేసుకునేందుకు తాము వినియోగించిన ఆత్మరక్షణ ఆయుధాలు మాత్రమేనని ఇజ్రాయిల్‌వాదించింది. అదేవిధంగా హమాస్‌పైనా ఐసిసి చీఫ్‌ప్రాసిక్యూటర్ ఆరోపణలు చేసారు. హత్యయుద్ధనేరం, బందీలుగా పెట్టుకోవడం, రేప్, లైంగిక హింస, చిత్రహింసలకు గురిచేయడం, అమానవీయ చర్యలు, అత్యంత క్రూరంగా ప్రవర్తించడం వంటి నేరాలకు పాల్పడినట్లు హమాస్‌పైనా ప్రాసిక్యూటర్ అభియోగ పత్రం దాఖలుచేసారు. కిడ్నాప్‌చేసి తెచ్చిన కొద్దిసేపటికే బందీలవద్దకువెళ్లి మరింత క్రూరమైన హింసకుపాల్పడినట్లు ఆధారాలున్నాయని ఐసిసి ప్రాసిక్యూటర్ వాదనలులేవనెత్తారు. ఈఆరోపణలన్నీ అటుంచితే ఐసిసి ఏర్పాటుకోసం జరిగిన రోమ్ ఒప్పందంపై సంతకాలుచేసిన124మందిలో రష్యా, చైనా, అమెరికా దేశాలతోపాటు ఇజ్రాయిల్ కూడాలేదు. పాలస్తీనియన్లు సంతకం చేసినందున యుద్ధంలో నేరపూరిత చర్యలపై విచారణచేపట్టే అధికారం తమకుఉందని ఐసిసి చీఫ్‌పిపి చెపుతున్నారు. ఇపుడు ఈ వారంట్లు జారీఅయితే సుదీర్ఘకాలం ఇజ్రాయిల్‌కు ప్రధానిగా పనిచేసిన నెతన్యాహుకుదేశం వీడి తనమిత్రులను కలవాలన్నా అరెస్టు వారంట్ వెంటాడుతుంది. అమెరికా మాత్రమే ఇజ్రాయిల్‌కు కొంత మినహాయింపు లభిస్తుందని చెప్పవచ్చు. రోమ్ ఒప్పందంపై సంతకం చేయకపోయినా అరెస్టువారంట్ కనుక జారీచేస్తే ఇజ్రాయిల్‌ప్రధాని, రక్షణమంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లినపుడైనా నిస్సందేహంగా అరెస్టు ముప్పు వెంటాడుతుందని చెప్పకతప్పదు. ●

# కొత్త ప్రభుత్వాలైనా నిరుద్యోగానికి సంకెళ్లు వేయగలవా?



ఐ. ప్రసాదరావు

భారతదేశ భవిష్యత్తుకు నిరుద్యోగం పెనువాసల్‌గా మారనుంది. దీనికి అనాదిగా అనేక కారణాలున్నా ఈ దశాబ్ద కాలంగా దేశాన్ని ఏలుతున్న కేంద్ర పాలకులు, వారి విధానాలు ప్రధానకారణం అని అనుటలో ఏమాత్రం సందేహం లేదు. 2014ల ప్రతియేటా కోటి ఉద్యోగాలు ఇస్తాం, నల్లధనం వెనక్కి తెస్తాం, ప్రతి ఒక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తాం అని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం నేటికీ పది సంవత్సరాలు నిరాటంకంగా పాలించినా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించుటలో విఫలం చెందింది. ఇక ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా 'జాబ్‌క్యాలెండర్' ప్రకటించి ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటాం అని మెగా డిఎస్సీ తరచూ వేసి ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తాం అనిచెప్పి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పాలించినా కేవలం బటన్ నొక్కే కార్యక్రమాలే తప్పా, నిరుద్యోగులకు శుభవార్త అందించలేకపోవడం బాధాకరం. ఇటువంటి పరిస్థితుల్లో పాలకులు చెబుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద 3వ ఆర్థిక వ్యవస్థగా భారత్ మారడం, వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యమా? ముఖ్యంగా కొత్త ప్రభుత్వాలు నిరుద్యోగ మహమ్మారిని మటుమాయం చేయాలి. ఇక గణాంకాల్లోకి వెళితే 2024 జనవరి నాటికి భారతదేశం 6.57శాతం నిరుద్యోగ రేటుతో ఎకానమీ (సి.యమ్.ఐ.ఈ) ప్రకటించింది. ముఖ్యంగా 83 శాతం యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారు. వీరిలో 20-24 మధ్య వయస్సుగల వారిలో 44.49 శాతం నిరుద్యోగులే అని ఉటకాయించింది. చదువుకున్న యువతలో సుమారు 62శాతం మంది ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో 'లోక్ నీతి సి.యస్.డి.యస్' సర్వే ప్రకారం ముస్లింలు 67శాతం, ఎస్సీ,బిసిలు 63 శాతం, ఓ.సిలు 57శాతం నిరుద్యోగులుగా ఉన్నారు అనితెలిపింది. ఇక ప్రతీ సంవత్సరం ఇంజినీరింగ్, ఇతర గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉద్యోగావకాశాల కోసం వస్తున్న ఒక కోటి యాభై లక్షల మంది సంగతి ఏమిటో భవిష్యత్తులో తేలాలి? ఇప్పటికే భారతదేశంలో 90శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2017-18లో 6.1 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు కోవిడ్ కాలంలో 20.8 శాతం చేరి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు కునుకు లేకుండాచేసింది. కేవలం ఉచిత, సంక్షేమ పథకాలతోనే ప్రజలు కాలం వెళిబుచ్చారు. పట్టణాల నుంచి పల్లెలకు భారీగా జరిగింది. నేటికీ యధాస్థితికి చేరుకోలేదు. దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత లాక్‌డౌన్లు, కర్ఫ్యూ వంటి చర్యలు దేశంలో వలస కార్మికుల జీవితాలను కకావికలం చేశాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం చేసిన నల్ల చట్టాలు, స్మార్ట్ మీటర్ల బిగింపునకు పన్నాగాలు, సబ్సిడీలు కోత, విద్యుత్ కోతలు, వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, నీటి ఎద్దడి, నకిలీ విత్తనాలు, ఎరువులు ఇలా పలు సమస్యలతో వ్యవసాయరంగం కుదేలు అవుతూ నిరుద్యోగం భారీఎత్తున పెరుగుతుంది. ఇక బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు కేంద్ర పాలకులు అండగా నిలుస్తూ, రాయితీలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ శాశ్వత ఉద్యోగాలకు, రిజర్వేషన్లకు మంగళం పాడుతున్నారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం వార్షిక నిరుద్యోగ సర్వేకు స్వస్తి పలికింది. దీంతో నిరుద్యోగ వాస్తవాలు బయటకు తెలియకుండా జాగ్రత్తపడింది. ఈ దశాబ్దకాలంగా బడా పారిశ్రామికవేత్తలకు సుమారు 16 లక్షల కోట్ల రూపాయల మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ సొమ్ములతో పలు పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదా? ఇదీ ఆలోచన చేయవలసిన అంశం. భారతదేశంలో నిరుద్యోగానికి ప్రధాన కారణాలు కులవ్యవస్థ. అసమానతల ఆర్థిక అభివృద్ధి, కుటీర పరిశ్రమలు, చేతివృత్తులు, బలహీన పడటం, వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం వలన నిరుద్యోగం



పెరుగుతుంది. 2023 మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ రిపోర్టు ప్రకారం బహుముఖ దారిద్ర్యంలో సౌత్ ఆసియాలో 389 మిలియన్ల మంది బాధపడుతున్నారు అని వీరిలో 70శాతం మంది భారతీయులే అని తెలిపింది. అయితే కేంద్ర ప్రభుత్వం ముప్ఫైకోట్ల మందిని ఇటీవల కాలంలో పేదరికం నుంచి బయటపడేశాం అని తెలుపుట ఎంతవరకు వాస్తవమో ప్రజలే నిర్ణయించాలి. ప్రపంచవ్యాప్తంగా 2008 నుంచి ఆర్థిక రంగం సంక్షోభంలో పడింది. ఇటీవల అంతర్జాతీయంగా యుద్ధం మేఘాలు అలుముకున్నాయి. రెండు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రావణకాష్ఠంలా తగులుతుంది. తాజాగా ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం, గాజాపై దాడులు, హమాస్, ఐసీస్ ఉగ్రవాదుల దాడులు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య చైనా-తైవాన్ మధ్య ఉద్రిక్తతలు, భారత్-మాల్దీవులు మధ్య, భారత్-కెనడా మధ్య అంతరాలు, అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ పాలన, ఉత్తరకొరియా విన్యాసాలు, అమెరికాలో గన్‌కల్చర్ ఇటీవల కాలంలో శ్రీలంక పరిణామాలు ఇటువంటి పరిస్థితులు అన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తూ, అంతిమంగా భారతదేశంలో నిరుద్యోగం పెరగడానికి పరోక్షంగా కారణాలు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరెన్నో ఉద్యోగాలను టెర్మినేట్ చేస్తుంది. పలు కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగాలు ఊడబెరుకుతున్నాయి. భవిష్యత్తులో సేవారంగం ఎలా ఉంటుందో వేచిచూడాలి మరి. ఇక దేశీయంగా చూసినప్పుడు కేంద్రప్రభుత్వ విధానాలు ముఖ్యంగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ, ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వలన అందరికీ సమానమైన ఉద్యోగ అవకాశాలు దొరకటం లేదు. త్వరలో రిజర్వేషన్లు కనుమరుగు అయ్యే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యావ్యవస్థలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, పోస్టులు ఖాళీగా ఉండటంతో, సరైన నైపుణ్యాలు లేక చదువుకున్న యువతకు ఉద్యోగావకాశాలు లభించక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. అదే సమయంలో వైద్యరంగాల్లో కూడా ప్రైవేటీకరణ భారీ ఎత్తున పెరగడంతో సామాన్య ప్రజలకు ఆరోగ్యం వసతులు లేకపోవడంతో అనారోగ్యాల బారినపడుతున్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలు పెరుగటచే పేద, మధ్యతరగతి ప్రజలు పేదరికంతో మగ్గిపోతున్నారు. దీంతో ఇటు చదువుకు, అటు ఆరోగ్యానికి దూరమై యువత నిరుద్యోగంతో, నైపుణ్యాలు లేక కుటుంబాలకు, దేశానికి సమాజానికి భారంగా మారుతున్నారు. అదే సందర్భంలో మత్తులకు బానిసలై సంఘవిద్రోహశక్తులుగా మారుతున్నారు. అఘాయిత్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, సైబర్ క్రైమ్, హింసా ప్రవృత్తికి కారణం అవుతున్నట్లు అనేక గణాంకాలు చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే ఎక్కువ యువత ఉన్న మనదేశంలో అందరికీ విద్య, వైద్యం ప్రభుత్వం అందించాలి. నాణ్యమైన చదువు, ఆరోగ్యం అందించి నైపుణ్యాలు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలి. ఉపాధి అవకాశాలు మెరుగుపడాలి. పరిశ్రమలు స్థాపించాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి. బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలి. పేరుకు మాత్రమే అన్నట్లు ఏర్పాటు చేసిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్, గతిశక్తి, వంటి కార్యక్రమాలను పునర్ వ్యవస్థీకరణ చేయాలి. ముఖ్యంగా వర్క్‌ఫోర్స్‌లో మహిళలు ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికల చదువుకు, గిరిజన, మైనార్టీ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి. వివిధ వివక్షతలను రూపుమాపాలి. రాజ్యాంగ ఆశయాలు అనుగుణంగా పాటించాలి. విభజన రాజకీయాలు మానాలి. ప్రతి ఓటరుపై 1400రూపాయలు ఖర్చుచేసి జరుపుతున్న ఈఎన్నికల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో మంచి చట్టాలు చేయాలి. సభా సమయాన్ని వృధా చేయకుండా ఉండాలి. నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్, స్వీడన్ నార్వే వలే మనదేశంలో కూడా అందరికీ విద్యవైద్యం అందించడం ద్వారా భవిష్యత్తులో మంచి నైపుణ్యాలు సాధించి ఇటు దేశంలో, అటు ప్రపంచ విపణిలో భారతీయ యువతమంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించి తలసరి ఆదాయం పెంచుకుంటూ జీవన ప్రమాణాలు పెంచుకోవాలి. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక రెమిటెన్స్ పొందుతున్న దేశంగా పేరుపొందిన భారత్, మరింత నైపుణ్య ఉద్యోగాల ద్వారా మరింత రెమిటెన్స్ పొందే దిశగా ఉండాలి. ●

# చార్‌ధామ్ యాత్రలో 56 మంది మృతి

## ఆధ్యాత్మిక యాత్రలో పెరుగుతున్న విషాద ఘటనలు



**డెహ్రాడూన్,మే 25:** చార్‌ధామ్ యాత్రలో విషాదం చోటుచేసుకుంటున్నది. యాత్ర ప్రారంభమైన 16 రోజుల్లో 56 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 50 ఏళ్లపైబడిన 40 మంది ఉన్నారు. 47 మంది గుండెపోటు, పల్మనరీ సంబంధిత వ్యాధులతో మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించారు. అత్యధికంగా కేదార్‌నాథ్‌ధామ్ యాత్రమార్గంలో ఇప్పటివరకూ గరిష్టంగా 27 మంది చనిపోయారు. శుక్రవారం సాయంత్రం కూడా నలుగురు గుండెపోటుతో చనిపోయారు. బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి సముద్రమట్టానికి ఎత్తున హిమాలయ పర్వప్రాంతాల్లో ఉన్నాయి. చలితోపాటు ఆక్సిజన్ అందక శ్వాసతీసుకోవడంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మే 10న మొదలైన ఛార్‌ధామ్‌యాత్రలో 15 రోజులకే 52 మంది యాత్రీకులు గుండెపోటు, పల్మనరీ సంబంధిత రుగ్మతలతో చనిపోయారు. అల్పోష్ణస్థితి సయయంలో తలకు బలమైన గాయాల కారణంగా మరణించారు. ఇప్పటి వరకూ 56 మంది భక్తులు యాత్రకోసం వచ్చి ప్రాణాలు కోల్పోయారని గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే ధృవీకరించారు. మృతుల్లో అత్యధికంగా 60 సంవత్సరాలు నిండిన వ్యక్తులే ఉన్నారని, అందులోనూ గుండెపోటు బాధితులే ఎక్కువ మంది ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యం సజావుగా లేని వ్యక్తులు యాత్రకు వెళ్లకపోవడమే మంచిదని పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు చెపుతున్నారు. అయినా ముందుకు వెళ్లాలనుకునే వ్యక్తుల నుంచి రాతపూర్వకంగా ఫారం నింపేలా చర్యలు తీసుకుంటున్నారు. హిమాలయపర్వతాల ఎత్తయిన ప్రాంతాల్లో ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పర్యాటకులకు ఆరోగ్యశాఖ సూచించింది. కేదార్‌నాథ్, యమునోత్రి ధామ్‌లకు కాలినడకన వెళ్లేసమయంలో ఒకటినుంచి రెండు గంటలమధ్యలో ఐదు పదినిమిషాలు విరామం తీసుకోవాలని సూచిస్తున్నారు. వెచ్చని బట్టలు, వర్షంలో తడవకుండా రెయిన్‌కోట్స్, పల్స్ ఆక్సీమీటర్,థర్మామీటర్ వెంట ఉండాలని, గుండె జబ్బులు, అధికరక్తపోటు, ఉబ్బసం మధుమేహంతో బాధపడే ప్రయాణీకులు అవసరమైన మందులు డాక్టర్‌నంబర్‌ను తమ వద్ద ఉంచుకోవాలని చెప్పారు.
ప్రయాణంలో ఛాతినొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలతిరగడం, వాంతులు వచ్చినపుడు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రథమ చికిత్స తీసుకోవాలని ఆరోగ్యశాఖ సూచించింది.

## ప్రధాని పదవి హుందా తనాన్ని తగ్గించుకుంటున్న మోడీ



### ముజ్రా వ్యాఖ్యలపై ప్రియాంక ధ్వజం

**న్యూఢిల్లీ, మే 25:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ విపక్షాలపై చేస్తున్న వ్యాఖ్యలతో నియంత్రణ కోల్పోతున్నారని, ప్రధాని హోదాకు తగినట్లుగా ఆయన మాట్లాడటంలేదని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా మండిపడ్డారు. ఇండియా కూటమి తన దాస్యాన్ని చాటుతూ ఓటుబ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారి ముందు ముజ్రా చేస్తోందని మోడీ ఘాటు విమర్శలుచేసారు. ముజ్రా అంటే పురుషులను ఆకట్టుకునేందుకు మహిళలు చేసే ఒకరకమైన నృత్యాన్ని ముజ్రా అంటారు. ఈ వ్యాఖ్యలపట్ల ప్రియాంక తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. ప్రధాని పదవి మర్యాద పాటించాల్సిన బాధ్యత ఆయనకు లేదా అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై మోడీ అభ్యంతరకర భాషను ప్రయోగించారని ప్రతిపక్ష నేతలను దారుణంగా అవమానించారు. చరిత్రలో ఏ ప్రధాని అయినా ఇలాంటి పదాలుఉపయోగించారా ప్రధాని పదవి మర్యాదను పాటించాల్సిన బాధ్యతాయనకు లేదా ప్రధాని హోదాను మేం చాలా గౌరవిస్తాం. కానీ ఎన్నికల్లో ఆయన అసలు స్వరూపం బయటపడింది. ఈ దేశప్రజలకు ప్రతినిధి అన్న విషయాన్ని ఆయన మరిచిపోతున్నట్లున్నారు. ఇలాగైతే భావితరాలు మన గురించి ఏం చెప్పుకుంటాయని ప్రియాంక ధ్వజమెత్తారు. ప్రధాని వ్యాఖ్యలను విపక్షనేతలు కూడా ఖండించారు. రాజ్యాంగపరమైన ఉన్నతపదవిలో ఉన్న మోడీ తన మాటలపై నియంత్రణ కోల్పోతున్నారని ఇది దురదృష్టకరమని ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్ అన్నారు.



## కదులుతున్న ట్రక్కు నుంచి దారి దోపిడీ..

### మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో ఘటన

**భోపాల్, మే 25:** ఆగిన రైలు కిటికీలోంచి చైన్లు లాగడం, పార్క్‌చేసిన కార్లలో అద్దాలు పగులగొట్టి డబ్బు దోచుకెళ్లడం వంటివి నిత్యం చూస్తూనే ఉన్నాం. కానీ కదులుతున్న ట్రక్కు నుంచి సామాన్లు తస్కరించి ఆపై సినీ ఫక్కీలో ముగ్గురు వ్యక్తులు బైక్‌పై పరారయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో ఈ ఘటన జరిగింది. ఆగ్రా, ముంబయి జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు పై నుంచి ఇద్దరు వ్యక్తులు ఓ మూటను తొలుత రహదారిపై జారవేయడం వీడియోలో కనిపించింది. ఆపై ఆ వెనుకే ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి రాగా వారిద్దరూ కదులుతున్న వాహనం నుంచే ప్రమాదకరంగా బైక్‌పై దిగడం గగుర్పాటుకు గురిచేస్తోంది. అటుగా వెళుతున్న వ్యక్తి దీన్ని వీడియో తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు ధూమ్ మూవీలో చూపించిన దోపిడీ సీన్లు దిగదుడుపే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## కార్లతో ఢీకొట్టి.. కర్రలతో కొట్టుకుని వీరంగం

### బెంగళూరులో అర్ధరాత్రి హైవేపై గ్రూప్‌ఫైట్

**బెంగళూరు, మే 25:** కర్ణాటకలో కొందరు యువకులు రాత్రివేళ రోడ్డుపై హల్‌చల్ చేశారు. కార్లతో పరస్పరం ఢీకొట్టుకున్నారు. కర్రలతో దాడులు చేసుకున్నారు. మే 18న ఉడుపి ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఉడుపి , మణిపాల్ హైవేపై ఈ ఘటన చోటుచేసుకుంది. రెండు కార్లలో వచ్చిన ఆరుగురు యువకులు వీరంగం సృష్టించారు. మొదల ఓ కారు వేగంగా వెనక్కి వచ్చి మరో వాహనాన్ని ఢీకొట్టింది. అందులో నుంచి యువకులు దిగి కర్రలతో కొట్టుకున్నారు. ఈ క్రమంలోనే కర్ర పట్టుకున్న ఓ యువకుడిని మరో గ్రూప్‌కు చెందిన కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమీపంలోని అపార్ట్‌మెంట్ నుంచి ఈ తతంగాన్ని వీడియోలో రికార్డు చేశారు. కర్ణాటకకు చెందిన ఓ డాక్టర్ దీన్ని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేస్తూ నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వీడియో కాస్త వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్లో ఇద్దరిని అరెస్టు చేశామని, మరో నలుగురి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.



ఆ రెండు గ్రూప్‌ల మధ్య ఆర్థికపరమైన వివాదాలున్నాయని, దాని వల్ల ఈ గొడవ జరిగిందని పోలీసులు వెల్లడించారు.



## అబద్ధాల వ్యాప్తికి దేవుడు దూతను పంపిస్తాడా?

### మోడీ వ్యాఖ్యలపై మమత ఛలోక్తులు

**కోల్‌కత్తా, మే 25:** దేవుడు తనను పంపించాడని చెపుతున్న ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యలను పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఎద్దేవా చేసాడు. మధురాపూర్ ఎన్నికలప్రచారంలో మాట్లాడుతూ ఓటమి తప్పదనే భయంతో ఆఫోబియాలో బిజెపి నాయకులు అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడాయన తనను తాను దేవుడి బిడ్డగాను, మనలాగా ఆయనకు తల్లితండ్రులు లేరని,భగవంతుడు ఆయన్ను పంపించాడని చెప్పుకుంటున్నారన్నారు. అల్లర్లను ప్రేరేపించడానికి ప్రకటనల ద్వారా అబద్ధాలు వ్యాప్తిచేయడానికి జాతీయ పౌరపట్టికద్వారా జనాన్ని జైళ్లలో వేయడానికి దేవుడు ఎవరినైనా పంపిస్తాడా అని తాను ప్రశ్నిస్తున్నానన్నారు. పౌరసత్వ సవరణచట్టం ద్వారా హింసనునప్రోత్సహించడానికి ఉపాధి హామీ పథకానికి నిధులు ఆపడానికి, పేదలకు ఇళ్లనిర్మాణాన్ని అడ్డుకోవడానికి దేవుడు తన దూతను పంపుతాడా అని మమత వ్యంగ్యోక్తులు విసిరారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలచొప్పున జమచేస్తాననే హామీపై భగవంతుడు వెనక్కు తగ్గుతాడా అని ఎద్దేవా చేసారు. ప్రధానిమోడీ ఒకజాతీయ ఛానల్‌తో మాట్లాడుతూ మా అమ్మ బతికున్నంతవరకూ నేను సాధారణంగా అందరిలాగే జన్మించిన వాడినని, ఆమె మరణించాక నా అనుభవాలు పరికించి చూసుకుంటే నన్ను దేవుడు పంపాడని నేను నిశ్చితాభిప్రాయానికివచ్చానన్నారు. ప్రధాని పేరెత్తకుండానే మమత ఆయనపై చేసిన వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అయ్యాయి.

## ఫ్రాన్స్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల సమ్మె.. 70 శాతం విమానాలు రద్దు

**పారిస్, మే 25:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఓర్లీ విమానాశ్రయం ఒక్కసారిగా బోసిపోయింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సామూహిక సమ్మెకు దిగడంతో దాదాపు 70 శాతానికిపైగా విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు ఫ్రాన్స్ పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు విమానాల రాకపోకలు నిలిచిపోనున్నాయి. దీంతో ప్రయాణికులు అవసరమైన ఏర్పాటు చేసుకోవాలని డిజిఎసి సూచించింది. జూలై 26న పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవానికి నగరం సిద్ధమవుతున్న తరుణంలో ఈ సమ్మె జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఓర్లీ విమానాశ్రయ నిర్వాహకులు తక్కువ సిబ్బందితో కాలం వెల్లదీస్తున్నారని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు ఆరోపిస్తున్నారు. ఒప్పందం ప్రాతిపదికన కొందరిని నియమిస్తున్నారని, ఇదే కొనసాగితే 2027 నాటికి రెగ్యులర్ సిబ్బంది కొరత ఏర్పడుతుందని, ఖాళీల భర్తీపై స్పష్టమైన ప్రకటన వచ్చేంతవరకు విధుల్లోకి చేరబోమని వారు స్పష్టం చేశారు. ఉద్యోగుల చర్యను అక్కడి ప్రభుత్వం ఖండించింది. కొంతమంది స్థానిక ఏజెంట్ల మాటలు విని ఉద్యోగులు సమ్మెకు దిగారని, ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమానయాన శాఖ డిప్యూటీ మంత్రి ప్యాట్రిస్ వెర్గిట్ మీడియాకు తెలిపారు. సిబ్బందితో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విమాన సిబ్బంది ఇలా హఠాత్తుగా సమ్మెకు దిగడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి. మే ప్రారంభంలో సమ్మె కారణంగా యూరప్ దేశాలకు పెద్ద



సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయిన సంగతి తెలిసిందే. విమానాశ్రయ అధికారులు, అక్కడి ప్రధాన లేబర్ యూనియన్ ఎస్ఎన్‌సిటిఎ మధ్య చర్చలు సఫలమవడంతో అప్పటి వివాదం ముగిసింది. తాజాగా రెండో అతిపెద్ద లేబర్ గ్రూప్ యుఎన్ఎస్ఎ-ఐసిఎన్ఎ సమ్మెకు పిలుపునిచ్చింది.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతోన్న రష్యా

### రైలుపట్టాలు, మౌలిక వసతులు ధ్వంసం

**కీవ్, మే 25:** ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి. దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను



తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటం లేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50 వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

## రఫాపై సైనికచర్య తక్షణమే ఆపండి: ఇజ్రాయెల్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశం

**ది హేగ్, మే 25:** అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో ఇజ్రాయెల్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. రఫాపై సైనిక చర్యను తక్షణమే నిలిపివేయాలని శుక్రవారం ఐసిజె ఆదేశాలిచ్చింది. అంతేకాదు గాజాకు మానవతాసాయం అందేలా రఫా క్రాసింగ్‌ను తెరవాలని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి (ఐరాస) దర్యాప్తు సంస్థలను, నిజనిర్ధారణ కమిటీలను గాజాలోకి అనుమతించాలని కూడా స్పష్టం చేసింది. నెలలోగా తమ ఆదేశాల అమలుకు సంబంధించిన పురోగతిని వివరిస్తూ నివేదిక ఇవ్వాలని కూడా ఇజ్రాయెల్‌కు తెలిపింది. గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడు తోందని ఆరోపిస్తూ దక్షిణాఫ్రికా వేసిన పిటిషన్‌పై శుక్రవారం 15 మంది న్యాయమూర్తుల ఐసిజె ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను టెల్ అవీవ్ ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడింది. గాజా నుంచి పూర్తిగా సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఇజ్రాయెల్‌కు ఆదేశాలివ్వాలని దక్షిణాఫ్రికా చేసిన వినతికి ఐసిజె సానుకూలంగా స్పందించలేదు. కాల్పుల విరమణ ఆదేశాలివ్వా లంటూ చేసిన విజ్ఞప్తినీ తిరస్కరించింది. ఈ ఉత్తర్వులను ఇజ్రాయెల్ పాటించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.
అయితే అంతర్జాతీయంగా ఆ దేశంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ చర్యలతో పాలస్తీనియన్ల హక్కులకు కోలుకోలేని హాని కలిగే ప్రమాదం ఉందని తీర్పును వెలు వరిస్తూ ఐసిజె అధ్యక్షుడు జడ్జి నవాఫ్ సలామ్ వ్యాఖ్యానించారు. 'గాజా స్ట్రిప్‌లోని పౌరుల భద్రతను మెరుగుపరచడానికి, ముఖ్యంగా ఇటీవల రఫా నుంచి తరలిన వారి భద్రత కోసం ఇజ్రాయెల్ చేపట్టిన ఏర్పాట్లు, ఇతర చర్యలు సరిపోతాయని ఈన్యాయస్థానం భావించడం లేదు. రఫాలో సైనికదాడి ఫలితంగా పాలస్తీనియన్ల ప్రమాదంఅంచునఉన్నారు'అని పేర్కొన్నారు.

**మరో ముగ్గురు బందీల మృతదేహాలు లభ్యం**

టెల్ అవీవ్: గాజాలోని జబాలియా ప్రాంతంలో ముగ్గురు బందీల మృతదేహాలు లభ్యం అయ్యాయని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. వీరిని హనాన్ యొబ్లొంకా, మైకేల్ నిసెన్‌బామ్, ఒరియన్ హెర్నాండెజ్‌లుగా గుర్తించింది. అక్టోబరు 7న సూపర్‌నోవా ఫెస్టివల్‌పై దాడి చేసిన రోజే వీరిని హమాస్ హతమార్చిందని, మృతదేహాలను గాజాకు తరలించిందని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. మొత్తం 250 మందిని హమాస్ బందీలుగా గాజాకు తీసుకువచ్చింది. ఇందులో సగం మందిని నవంబరులో జరిగిన కాల్పుల విరమణ సందర్భంగా విడుదల చేసింది.
ఇంకా 100 మంది హమాస్ చెరలో ఉన్నారని, 39 మృతదేహాలు కూడా వారి దగ్గర ఉన్నాయని ఇజ్రాయెల్ చెబుతోంది.



## 'పోల్' పదనిసలు



శనివారం న్యూఢిల్లీలోని సిపిడబ్ల్యుడి సర్వీసు సెంటర్‌లో ఓటు వేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

### తొలి ఓటర్‌గా కేంద్ర మంత్రి జైశంకర్‌కు సర్టిఫికెట్

**న్యూఢిల్లీ, మే 25:** లోక్‌సభ ఎన్నికల్లో ఆరో విడత జరుగుతున్న పోలింగ్‌లో కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ అరుదైన అవకాశం చేజిక్కించుకున్నారు. తొలి ఓటు వేసి ఎన్నికల సంఘంనుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను జైశంకర్ ఎక్స్‌వేదికగా షేర్ చేస్తూ సంతోషించారు. ఉదయం పోలింగ్‌బూత్ తెరవకముందే ఢిల్లీలోని పోలింగ్‌కేంద్రం వద్ద లైన్‌లో నిలుచున్న జైశంకర్ తొలి పురుష ఓటు వేసారు. పోలింగ్ బూత్‌లో ఓటేసిన మొట్టమొదటి పురుష ఓటరు కావడంతో సదరు పోలింగ్ బూత్ సిబ్బంది కేంద్ర మంత్రికి సర్టిఫికెట్ అందించారు. దానిని చూపిస్తూ జైశంకర్ ఫోటో దిగి తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు చేసారు. ఓ చేతిలో ప్రౌడ్ టుబి ఫస్ట్‌మేల్ ఓటర్ సర్టిఫికేట్ మరో చేతివేలికి సిరా గుర్తును చూపిస్తూ కేంద్రమంత్రి ఫోటోలు వైరల్ అయ్యాయి. ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి ఢిల్లీ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.




### పోల్ అయిన ఓట్లలో మార్పులు అసాధ్యం:ఇసి



**న్యూఢిల్లీ,మే 25:** లోక్‌సభ ఎన్నికల తొలి ఐదు దశలకు సంబంధించి నమోదయిన ఓట్ల వివరాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నియోజకవర్గాల వారీగా మొత్తం ఓట్లు, పోల్ అయిన ఓట్ల గణాంకాలను తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. దేశంలో ఎన్నికల ప్రక్రియకు హాని కలిగించేలా ఒక క్రమపద్ధతిలో తప్పుడు కథనాల వ్యాప్తి దుర్మార్గపు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈసందర్భంగా ఆరోపించింది. పోల్ అయిన ఓట్ల సంఖ్యలో మార్పులు చేయడం అసాధ్యమని మరోసారి స్పష్టం చేసింది. ఓటింగ్‌పూర్తయిన 48గంటల్లోగా ప్రతిపోలింగ్ కేంద్రం వారీగా ఓటింగ్ శాతాన్ని ఈసీ వెబ్‌సైట్‌లో ఉంచాలని అభ్యర్థిస్తూ ఎడిఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అయితే ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసి మరో రెండు దశలు మాత్రమే మిగిలి ఉన్న ప్రస్తుత పరి స్థితుల్లో దీనిపై ఈసీకి ఆదేశాలు జారీచేయ లేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఓటుహక్కును వినియోగించుకున్న వారి కచ్చితమైన సంఖ్యను వెల్లడించేందుకు ఓటర్ టర్నవుట్ డేటా ఫార్మాట్‌ను మరింత విస్తరిం చనున్నట్లు ఈసీ వెల్లడించింది. మొత్తం ఓటర్ల సంఖ్య నమోదయిన పోలింగ్‌శాతం ద్వారా ఎంత మందిఓటేశారనేది తెలుసుకోవచ్చని పేర్కొంది. ఈ రెండువివరాలు ఇప్పటికే ప్రజలవద్ద అందుబాటులో ఉన్నాయని గుర్తుచేసింది. పోలింగ్ శాతాన్ని విడుదల చేస్తున్న ఈసీ నమోదయిన ఓట్లసంఖ్యను వెల్లడించాలని వస్తున్న డిమాండ్లపై ఈసీ స్పందించింది.

### ఇవిఎంలకు 'బిజెపి ట్యాగ్'ల కలకలం

**కోల్‌కతా, మే 25:** సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ వేళ ఇవిఎంలకు బిజెపి ట్యాగ్‌లు పశ్చిమ బెంగాల్‌లో కలకలం సృష్టించాయి. బాంకురా జిల్లాలోని కొన్ని ఓటింగ్ యంత్రాలపై బిజెపి అని రాసి ఉందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. దీనికి కేంద్ర ఎన్నికల సంఘం స్పందిస్తూ ట్యాగ్‌లపై స్పష్టతనిచ్చింది. ఇవిఎంలను ట్యాంపర్ చేసి బిజెపి ఓట్ల రిగ్గింగ్‌కు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పలుమార్లు చెప్పారు. ఈ రోజు అది బయటపడింది. బాంకురా జిల్లాలోని రఘునాథ్‌పుర్‌లో 5 ఇవిఎంలకు బిజెపి ట్యాగ్‌లు కనిపించాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో ఆరోపించింది. ఈ పోస్ట్‌కు ట్యాగ్‌ల ఫొటోలను జత చేసింది. దీనికి బెంగాల్ ఎన్నికల సంఘం స్పందించింది. పోలింగ్‌కేంద్రాల్లో ఇవిఎంలను పెట్టినప్పుడు కామన్ అడ్రస్ ట్యాగ్‌లను



ఇస్తుంటాం. వాటిపై అభ్యర్థులు, వారి ఏజెంట్ల సంతకాలు తీసుకుంటాం. మీరు పేర్కొన్న కేంద్రాల్లో ఇవిఎం, వివిప్యాట్లను పెట్టిన సమయంలో కేవలం బిజెపి అభ్యర్థికి చెందిన ఏజెంట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. అందుకే ఆయన సంతకం తీసుకున్నాం. ఆ తర్వాత పోలింగ్ జరుగుతున్న సమయంలో మిగతా ఏజెంట్ల సంతకాలు కూడా వాటిపై పెట్టించాం. పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎంల ఏర్పాటు సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తాం. ఈ ప్రక్రియంతా వీడియోగ్రాఫ్ చేస్తాం. సిసిటివిల్లో రికార్డ్ అవుతుంది అని ఇసి స్పష్టం చేసింది.

### నియంతృత్వానికి వ్యతిరేకంగా ఓటువేసా:కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 25:** తాను ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఓటువేసినట్లు ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. శనివారం ఆరోవిడత పోలింగ్‌లో కుటుంబసభ్యులతోకలిసి కేజ్రీవాల్ ఓటుహక్కు వినియోగించుకున్నారు. తన తండ్రి, భార్య ఇద్దరుపిల్లలతోకలిసి ఢిల్లీలోని పోలింగ్‌కేంద్రానికి వచ్చిన కేజ్రీవాల్ తన ఓటువేసారు. నా తండ్రి, భార్య, ఇద్దరుపిల్లలతో కలిసివచ్చి ఓటువే సాను. అనారోగ్యం కారణంగా మా అమ్మ పోలింగ్ బూత్ వరకూ రాలేకపోయారు. నేను నియంతృత్వానికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఓటువేసాను. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేజ్రీవాల్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాలకు శనివారమే పోలింగ్ జరగుతోంది. గత ఎన్నికల్లో మొత్తం స్థానాలు బిజెపి గెలుచుకోగా ఈసారి కాంగ్రెస్‌తో పొత్తులతో ఆప్ సీట్ల సర్దుబాటుతో పోటీచేస్తోంది. అందువల్ల ఏడుస్థానాలు కూడా ఇండియా కూట మివేనని కేజ్రీవాల్ చెపుతున్నారు.

### రాంచిలో ఓటువేసిన ధోనీ

**రాంచి,మే 25:** భారత క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్‌మిస్టర్‌కూల్ మహేంద్రసింగ్ ధోనీ రాంచిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు పోలింగ్‌బూత్ వద్దకు వచ్చిన ధోనీ అక్కడ తన అమూల్యమైన ఓటువేసారు. బ్రౌన్‌కలర్ ఫుల్‌నెక్ టీషర్ట్‌తోపోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన ధోనీని చూసిన స్థానికులు మిస్టర్ కూల్‌తో మాట్లాడేందుకు ఎగబడ్డారు. దీనితో పోలీసులభద్రత మధ్య ధోనీ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిపోయారు. దోనీ పోలింగ్ కేంద్రానికి వచ్చిన విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జార్ఖండ్‌లో శనివారం ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకూ కొనసాగింది. సామాన్యులతో పాటు ప్రముఖులు, వివిఐపిలు సైతం పెద్ద ఎత్తున ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూల్లో నిలుచున్నారు.



# సిసిఎస్ ఎదుట సాహితీ ఇన్‌ఫ్రా బాధితుల ధర్నా

## ఎసిబికి చిక్కిన ఉమామహేశ్వరరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ప్రీలాంచ్ ద్వారా వందలాది మంది అమాయకులను రెండు వేల కోట్ల రూపాయలకు పైగా మోసం చేసిన సాహితీ ఇన్‌ఫ్రా అనే రియల్ ఎస్టేట్ సంస్థ బాధితులు మరోమారు సిసిఎస్ ఎదుట ఆందోళనకు దిగారు. బషీర్‌బాగ్‌లోని సిసిఎస్ కార్యాలయం ఎదుట శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున చేరుకుని సాహితీ ఇన్‌ఫ్రాతో పాటు ఈ గోల్‌మాల్ కేసును విచారించిన ఎసిపి ఉమామహేశ్వరరావుకు వ్యతిరేకం గా వారు నినాదాలు చేశారు. ఎసిపి ఉమామహేశ్వరరా వు ఇటీవలే అక్రమాస్తుల కేసులో ఎసిబికి పట్టుబడడం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు సిసిఎస్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ ను ఎసిపి ఉమా మహేశ్వర రావు ఎలా వేధిందిం చాదనే దానిపై సిసిఎస్ డిసిపితో పాటు ఇతర అధికారులకు వివరించారు. రెండు వేల కోట్ల రూపాయల స్కాం కేసును విచారించిన ఎసిపి ఉమామహేశ్వరరావు తమతో ఏమాత్రం మర్యాదగా మాట్లాడ లేదని, ఎప్పుడూ అమర్యాదగా, నిర్లక్ష్యంగా, అడ్డగోలుగా మాట్లాడే వాడని, తమను మో సం చేసిన సాహితీ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ నిర్వాహకులను సమర్థిస్తూ మాట్లాడే వాడని బాధితులు వాపోయారు. సాహితీ ఇన్‌ఫ్రా కేసును విచారించిన ఎసిపి ఉమామ హేశ్వరరావు ఆ సంస్థకు అమ్ముడు పోయాడని, కేసును పూర్తిగా నీరుగార్చాడని, దీనిపై తాము గతంలోనే అనేకసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు.




వేదికపై ప్రసంగిస్తున్న మాజీ డిజిపి పూర్ణచంద్రరావు

# రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తాం

## బిఎస్‌పి స్టేట్ కోఆర్డినేటర్, మాజీ డిజిపి పూర్ణచంద్రరావు

**విజయవాడ, మే 25, ప్రభాత'వార్త' :** రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తాము కృషిచేస్తామని బిఎస్‌పి స్టేట్ కోఆర్డినేటర్, మాజీ డిజిపి పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం విజయవాడలో జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన పార్టీ రాష్ట్రాధ్యక్షులు బక్కా పరంజ్యోతితో కలిసి ప్రసంగిస్తూ ఈ ఎన్నికల్లో బిఎస్‌పి యొక్క శక్తిపాటవాలను ఆధిపత్య కులాల పార్టీలకు తెలిసెలా చేశామని, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేలా బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా పోల్ చేసిన ఓటర్లను పార్టీ తరపున అభినందించారు. ఎన్నికల్లోనూ, ఎన్నికల తరువాత జరిగిన హింసకు బాధ్యులైన రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకోడంలో ఎన్నికల కమీషన్ విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎస్‌సీ, ఎస్‌టిలకు ఇవ్వాల్సిన సీట్లు మినహాయించి మిగిలిన సీట్లను తమ సామాజివర్గాలకు వైసిపి, టిడిపిలు కేటాయించుకుని బిసిలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవిని ఆ రెండు పార్టీలు ఇప్పటివరకు అధికారం చేపట్టని ఎస్‌సి, ఎస్‌టి, బిసి తదితర కులాల వారికివ్వాలని, డిజిపి, సిఎస్, మంత్రిపదవులతో పాటు ముఖ్యమైన పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం మంత్రి పదవులనయినా బహుజనులకు జనాభా దామాషాలో కేటాయించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సెంట్రల్ కోఆర్డినేటర్ ఎం బాలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి వందనకుమార్, మాజీ ఎమ్మెల్యే రాజారావు, రాష్ట్ర నేతలు పుష్పరాజు, గురప్ప, మల్లికల్, కాకి ప్రసాద్, పార్టీ తరపున 166 అసెంబ్లీ అభ్యర్థులు పాల్గొన్నారు.



కుటుంబసభ్యులతో ముకేష్ అంబానీ

# అంబానీ చిన్న కుమారుడికి రూ.640 కోట్ల దుబాయ్ విల్లా గిఫ్ట్

**ముంబయి, మే 25:** తమ వారసులకు ఖరీదైన బహుమతులు ఇవ్వడంలో ముకేష్ అంబానీ దంపతులే నంబర్‌వన్ స్థానంలో నిలుస్తారు. తాజాగా ముకేష్‌అంబాని నీతా అంబానీలు తమ చిన్నకోడలికోసం దుబాయిలో కొనుగోలుచేసిన 640 కోట్ల విల్లాను అనంత్‌అంబానికి కేటాయించారు. తన పెద్దకుమారుడు వివాహంచేసుకున్న శ్లోకా మెహతాకు 451 కోట్ల విలువైనవజ్రాల నెక్లెస్‌ను అందించారు. కవలలుగా వచ్చిన ఇషా అంబాని, ఆకాశ్ అంబాని ఆయన చిన్న కుమారుడు అనంత్‌అంబానీలకు ఖరీదైన అత్యంత విలువైన బహుమతులు ఇచ్చారు. గత ఏడాది చిన్న కుమారుడు అనంత్ అంబాని వివాహ నిశ్చితార్థ వేడుకలకే 1259 కోట్ల రూపా యలు వెచ్చించినట్లు సమాచారం. అంతర్జాతీయ స్టార్ రిహాన్నా కచేరి కూడా ఉంది. ఇందుకోసమే 66 నుంచి 74 కోట్లవరకూ ఖర్చుచేసారని వినికిడి. ఇకరానున్న జులైలో జరిగే అనంత్ వివాహానికి రెట్టింపు ఖర్చుచేయవచ్చని అంచనా. ఎన్‌కోర్ ఫార్మా కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న రాధికా మర్చంట్‌తో అనంత్ అంబాని వివాహం నిశ్చయమైన సంగతి తెలిసిందే. దుబాయ్ విల్లాతోపాటు 4.5 కోట్ల విలువైన బెంట్లీ జిటి కారును కూడా అనంత్‌కు గిఫ్ట్‌గా ఇచ్చారు. అలాగే 2018లో అంబాని ముద్దుల తనయ ఇషా అంబాని వివాహం పిరమల్‌గ్రూప్ ఆనంద పిరమల్‌తో జరిగింది. ప్రపంచంలోనే అత్యంత వ్యయం చేసిన వివాహంగా నిలిచింది. సుమారు 830 కోట్ల రూపాయలు ఈ వివాహం కోసం ఖర్చుచేసారు. ఒక్కో పెళ్లిపత్రిక మూడు లక్షల విలువైనదిగా ముద్రించారు. 33నుంచి 50 కోట్ల రూపాయలు ప్రపంచంలోని టాప్ ఆర్టిస్టులతో కచేరీల నిర్వహణ కోసం ఖర్చు చేసారు. ఇపుడు అనంత్ అంబానికి అదే రీతిలో 640 కోట్ల బీచ్ విల్లాతోపాటు 4.5 కోట్ల విలువైన బెంట్లీ కాంటినెంటల్ కారును బహూకరించారు.

# నిరాశ్రయుల కోసం లండన్‌లో తొలి మ్యూజియం

## దుర్భర జీవన పరిస్థితుల వల్లే అనాథలు

**లండన్, మే 25:** బ్రిటన్ రాజధాని లండన్‌లో నిరాశ్రయులుగా ఉన్నవారి కోసం ఒక ప్రత్యేక మ్యూజియం తెరిచారు. ఈ మ్యూజియంలో చేరినవారు వారి జీవనగాథలను ఒకరినొకరు పంచుకుంటూ సేద తీరుతున్నారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతూ లండన్‌వీధుల్లో దానం ఇచ్చిన దుస్తులు ధరిస్తూ అత్యంత చలి వాతావరణాన్ని గడిపిన నిరాశ్రయులందరికీ ఈ మ్యూజియం ఒక ప్రేరణ. ఈ కొత్త మ్యూజియంలో శరణార్థుల గాథలు చెప్పనలవిగాకుండా ఉన్నాయి. ఇప్పటివరకూ తమకు స్థిరమైన ఆవాసం కల్పించలేదని, ఇపుడు శాశ్వత ప్రాతిపదికన ఒక వేదిక వచ్చిందని నిరాశ్రయులు సంతోషిస్తున్నారు. ఎడ్వర్డియన్ గ్రౌండ్స్ మాన్ లాడ్జిలో ఒక శాశ్వత ప్రాతిపదికన ఈ నిరాశ్రయుల మ్యూజియం ఏర్పాటు చేసారు. లండన్‌లోని ఫిన్స్‌బరి పార్క్ ఉత్తరం వైపు ఈ మ్యూజియంను ఏర్పాటు చేసారు. బ్రిటన్ వ్యాప్తంగా మొత్తం 2.90 లక్షలమంది ఆవాస యోగ్యం లేనివారికి ఆశ్రయం కల్పించాలంటూ విజ్ఞప్తులు అందించారు. అనేకమందిని ఇప్పటికీ తాత్కాలిక వసతుల్లో ఉంచారు. గడచిన దశాబ్దంకంటే బ్రిటన్‌లో ఈసారి మరింతగా ఇలా నిరాశ్రయులు పెరిగారు. ఇప్పటికీ అనేక మందికి సాయం అందడంలేదు. బ్రిటన్‌లోని వీధుల్లో నిద్రిస్తున్న వారి సంఖ్య ఏటికేడాది 26శాతం పెరిగిందని తెలుస్తోంది. అద్దెలు శరవేగంగా పెరిగిపోవడం, కీలక ద్రవ్యోల్బణం పెరుగుదల, జీవన వ్యయం భారీగా పెరగడం వల్లనే నిరాశ్రయులు పెరిగిపోతున్నారు. 2023 చివరి మూడునెలల్లో మరింత దుర్భర పరిస్థితులు అలుముకున్నాయి. దేశవ్యాప్తంగా 16 శాతం మంది నిరాశ్రయు లైనట్లు తేలింది. ఈ మ్యూజియంలో పనిచేస్తున్న వలంటీర్లు నిరాశ్రయుల అనుభవాలు, వారు ఎదుర్కొన్న దుర్భర జీవన స్థితిగతులపై దృశ్య వేదికలను ఈ మ్యూజియంలో భద్రపరుస్తారని నిర్వాహకులు వెల్లడించారు.



# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు కొనసాగించాలి


## సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 25:** ఏపీ విభజన చట్టం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు జూన్ 2న ముగియనుంది. 2014 నుంచి 2024 జూన్ 1 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ద్వారా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. సమయం దగ్గర పడింది. మరో వారం రోజుల్లో గడువు ముగియనుంది. దీంతో నగరంలో ఉన్న ఏపీ ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఏపీకి మార్చుడుతున్నాయి. 2016లో 90శాతం కార్యాలయాలు తెలంగాణ నుంచి ఏపీకి మారగా... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి కర్నూలుకు మార్చారు. గడువు ముగింపుపై సిబిఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్-5ను ప్రస్తావిస్తూ హైదరాబాద్‌ను మరో పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలన్న వాదన తెరపైకి తెచ్చారు.

రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కనీసం పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని సెక్షన్-5 చెబుతోందని వెల్లడించారు. కానీ ఏపీ ఇంత వరకు రాజధానిని ఏరత్పాటు చేసుకోనుందున మరో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పొడించాలని కోరారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ప్రత్యేకమైన ఆర్డినెన్స్ జారీ చేయాలని వీవీ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏపీలో టిడిపి ప్రభుత్వం రాగా.... ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి వచ్చేసి ఏపీలో అమరావతి రాజధానిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలపడంతో అమరావతి రాజధాని అంశం అగమ్యగోచరంగా మారింది. ఈ నేపథ్యంలో మరో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని, ఈమేరకు ఆర్డినెన్స్ తేవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసీ యువకుడికి ప్రాణం పోసిన నిమ్స్





**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఓ ఆదివాసి యువకుడికి నిమ్స్ వైద్యులు ప్రాణం పోశారు. ప్రమాద వశాత్తు శరీరంలోని గుండెకు దగ్గరగా దిగిన బాణంతో మూడురోజుల ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని బ్రతికాడు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్ ప్రాంతానికి చెందిన సోది నంద (17) గోతికోయ తెగకు చెందిన వ్యక్తి. వారం రోజుల క్రితం అడివిలో ఉన్న సమయంలో ప్రమాద వశాత్తు శరీరంలోకి బాణం దిగింది. కుటుంబికులు వెంటనే భద్రాచలం లోని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా పరిస్థితి విషమిస్తుందని డాక్టర్లు చెప్పడంతో ప్రాణాపాయస్థితిలో ఉన్న అతన్ని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌కు శుక్రవారం తీసుకు వచ్చారు.

అక్కడ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వర్‌రావు, డాక్టర్ గోపాల్ కేసును పర్యవేక్షించి గుండె, ఊపిరితిత్తుల మధ్య బాణం చొచ్చుకుపోయినట్లు గుర్తించారు.

**నాలుగు గంటలు శ్రమించి ..**

కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నందను కాపాడేందుకు అమరేశ్వర్‌రావు, గోపాల్ వైద్యబృందం ఆపరేషన్ చేసేందుకు ఏర్పాటు చేశారు నాలుగు గంటలపాటు శ్రమించి శరీరం నుంచి బాణాన్ని పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం ఆయువకుడు ఆరోగ్యంగా ఉన్నారని ఎలాంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. ఈసందర్భంగా నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప మాట్లాడుతూ పక్కరాష్ట్రానికి చెందిన యువకుడి పరిస్థితి తమ దృష్టికి తీసుకురాగా ప్రత్యేక కేసుగా పరిగణించి ఉచితంగా శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు.

# జూపార్కు అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్‌అలీ



**హైదరాబాద్ (చార్మినార్), మే 25, ప్రభాతవార్త:** జూపార్కు అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహ్మద్ షబ్బీర్‌అలీ అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్‌అలీ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. జూపార్కు లోని సఫారీతో పార్కుతో పలు ఎన్‌క్లోజర్లలో ఉన్న జంతువులు, పక్షులను ఆయన తిలకించారు. ఈ సందర్భగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జూపార్కు అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్టుమెంట్ జిపి షాజియా ఫర్వీన్, న్యాయవాది మోసిన్‌ఖాన్, జూపార్కు క్యూరేటర్ సునీల్ ఎస్ హీరామత్, అసిస్టెంట్ క్యూరేటర్ నాగమణి, పిఆర్‌ఓ మహ్మద్ హనీఫ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



# టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

**బెంగళూరు, మే 25:** టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు నోటీసులు జారీ చేసారు. బెంగళూరు శివార్లలోని ఒక ఫామ్‌హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ లో ఆమె ఉన్నట్లు ధృవీకరించిన పోలీసులు అందరికీ నార్కొటిక్‌పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో హేమకూడా డ్రగ్స్ తీసుకు న్నట్లు నిర్ధారించారు. ఫామ్‌హౌస్‌లో గుర్తించిన ఆమెను పోలీసులు పట్టుకునేలోపే ఆమె అక్కడినుంచి తప్పించుకుని తప్పుడు ప్రకటనలు ఇచ్చి చిక్కుల్లో పడ్డారు. బెంగళూరు సిటీ కమిషనర్ హేమ నుంచి సేకరించిన రక్త నమూనాల వివరాలతోపాటు రేవ్‌పార్టీలో నటి హేమ కూడా ఉందని నగర పోలీసులు ప్రకటన విడుదల చేసారు. ఆమె రక్తనమూనాల పరీక్షల్లో డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని ప్రకటించారు. దీనితో నటి హేమకు పోలీ సులు నోటీసులు జారీచేసారు. బెంగళూరు పోలీసులముందు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

రేవ్‌పార్టీపై సీరియస్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు మరికొందరిని రానున్న రెండురోజుల్లో అరెస్టులు చేయవచ్చని సమాచారం. విచారణను సైతం వేగవంతం చేసారు.

# రుణమాఫీ నిధులకై వేట

**ఆదాయంపై సర్కార్ ఫోకస్**
**వనరుల అన్వేషణలో నిమగ్నం**
**ప్రత్యమ్నాయ మార్గాలపై దృష్టి**
**ఎఫ్ఆర్‌బిఎం లోబడి వీలైనన్ని ఎక్కువ అప్పులు**

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ తెలంగాణ సర్కార్‌కు పెద్ద సమస్యగా తయారైంది. తగినంత ఆదాయం లేక ఇప్పటికే ప్రారంభించిన గ్యారెంటీ పథకాల అమలులో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి రుణ మాఫీకి కావాల్సిన దాదాపు 25వేల కోట్ల రూపాయల సేకరణ మరింత కష్టాల్లోకి నెడుతోంది. రుణ మాఫీచేయకుండా ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆ అంశాన్ని ఎజెండాగా చేసుకుని ఒక పక్క విపక్షాలు ఆందోళనలు చేస్తుండగా, వచ్చే అగస్టు నాటికి ఎట్టి పరిస్థితుల్లోనే అమలు చేసి తీరతామని సీఎంతో సహా, మంత్రులు పదే పదే ప్రకటనలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రుణ మాఫీ అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం అందుకు అవసరమైన నిధుల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఒకే దఫా 2 లక్షల రూపాయల మేర రుణ మాఫీ చేయడం, అందుకు అవసరమైన రుణాలు సేకరించడం, వాటిని తిరిగి చెల్లించడం కోసం రైతు సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ఖజానాకు వివిధ రూపాల్లో ప్రతీ నెలా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ఈ కార్పొరేషన్‌కు జమ చేసి తద్వారా బ్యాంకుల్లో తెచ్చిన అప్పులకు చెల్లింపులు చేయాలనే ప్రతిపాదన చేసింది. ఈ విధంగా రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితే దీన్ని 50 నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతోంది.

కాగా మాఫీ నిమిత్తం కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం హామీ ఉండి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే అవి కూడా ఎఫ్ఆర్‌బిఎం (ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజన్‌మెంట్) పరిధిలో వస్తాయని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పింది.

అంతేకాకుండా ఇందుకు రిజర్వ్ బ్యాంక్ అంగీకరించకపోతే నిధుల సమీకరణ ఎలా అనే దానిపై ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా వివిధ పన్నుల చెల్లింపుల్లో లీకేజీలను అరికట్టడం, ఏళ్ల తరబడి ఉన్న మొండి బకాయిలను వసూలు చేయడం తదితర మార్గాల ద్వారా ఖజానాకు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై కసరత్తు చేస్తోంది. అంతేకాకుండా భూముల అమ్మకం, ఎల్ఆర్ఎస్ అమలు తదితర వాటిపై కూడా దృష్టి పెట్టింది. వీటితో పాట అవసరమైతే గుత్తేదార్లు, ఇతర బిల్లుల చెల్లింపులను కొంతకాలం పాటు నిలిపివేసి వాటిని రుణ మాఫీకి వినియోగించాలనే ఆలోచనలో ఉంది. ఇదే సమయంలో ఎఫ్ఆర్‌బిఎం పరిధికి లోబడి బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా వీలైనంత ఎక్కువ అప్పులు తీసుకురా వాలని మరో ప్లాన్ వేసింది.

ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 59 వేల కోట్ల రూపా యలను రుణంగా సేకరించాలని అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. ఇందులో మొదటి 9 నెలల కాలంలో తీసుకునే రుణానికి ఇప్పటికే కేంద్రం అనుమతినిచ్చింది. ఈ మొత్తం దాదాపు 33 వేల కోట్ల రూపాయలుగా ఉండవచ్చని అంచనా.

ఇందులో ఇప్పటి వరకూ 8 వేల కోట్ల రూపాయల మేర అప్పు తీసుకుంది. మిగిలిన ఇండెంట్‌లో మరి కొంత రుణంగా తీసుకోవాలని భావిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# బిజెపి అభ్యర్థిపై టిఎంసి గూండాల దాడి: ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది తలకు గాయాలు

**కోల్‌కత్తా, మే 25:** ఆరోవిడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌సందర్భంగా బెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్‌జిల్లాలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. గార్బేట సమీపంలో మంగలాపోటా ప్రాంతంలో బిజెపి అభ్యర్థిపై రాళ్లు రువ్వడంతో ఆయన పరుగులు తీసారు. ఝర్‌గ్రామ్ బిజెపి అభ్యర్థికొన్ని పోలింగ్ బూత్‌లు సందర్శించేందుకు రావడంతో టిఎంసికి చెందిన అల్లరిమూకలు ఆయనపై రాళ్లు రువ్వినట్లు తేలింది. బిజెపి అభ్యర్థి ప్రణత్ తుడును కొందరుయువకులు వెంబడించారు. అంతేకాకుండా ఆయన కేడర్‌ను చెల్లాచెదురు చేసేందుకు రాళ్లుసైతం రువ్వారు. ఒక పెద్దరాయి వచ్చి నేరుగా ఒక సీనియర్ నాయకుడి ముందు పడింది. మరికొన్ని రాళ్లుకూడా బిజెపి కేడర్, రక్షణ సిబ్బందిచుట్టూ పడ్డాయి. దీనితో అక్కడికి వచ్చినబిజెపి అభ్యర్థితో సహా అందరూ పరుగులుతీసారు. టిఎంసి గూండాలు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని బిజెపి అభ్యర్థి తుడు ఆరోపించారు. తన ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారని వారిని ఆసుపత్రిలోచేర్పించినట్లు తెలిపారు. అయితే బెంగాల్‌లోని టిఎంసి ఒకప్రకటన విడుదలచేస్తూ పోలింగ్ బూత్‌వద్ద ఓటువేసేందుకు క్యూలో నిలుచుని ఉన్న ఒక మహిళపై సెక్యూరిటీ సిబ్బంది దాడిచేసి హింసించారని అందువల్లనే ఉద్రిక్తతలు చెలరేగాయని అన్నారు. బెంగాల్ బిజెపి కో ఇన్చార్జి అమిత్ మాలవీయ కూడా టిఎంసి ఈ దాడికి బాధ్యత వహించాలనికోరారు. ప్రజలు ముఖ్యమంత్రి మమతా బెనర్జీని అధికారంనుంచి తరిమేసేందుకే కంకణం కట్టుకున్నారన్నారు. బిజెపి పోలింగ్ ఏజెంట్లను లోనికిఅనుమతించడంలేదన్న సమాచారంతో తాను ఆప్రాంతానికి వెళ్లానని ఒక్కసారిగా టిఎంసి గూండాలు రోడ్లను బ్లాక్‌చేసి ఇటుకలు విసరడం ప్రారంభించారని, తన సెక్యూరిటీ సిబ్బంది జోక్యంచేసుకోగా వారికిసైతం గాయాలయ్యాయన్నారు. ఇద్దరు సిఐఎస్ఎఫ్ జవాన్లు ఆసుపత్రిలో చేరారన్నారు. అయితే టిఎంసి మాత్రం తుడు సెక్యూరిటీ సిబ్బందే పోలింగ్ బూత్‌వద్ద లైన్‌లో ఉన్న మహిళపై చేయి చేసుకున్నారని దీనితో ఉద్రిక్తతలు ప్రారంభం అయ్యాయని ఆరోపించింది. గత ఎన్నికల్లో బిజెపి గెలుచుకున్న 19స్థానాల్లో ఝర్‌గ్రామ్‌స్థానం కూడా ఉంది. ఈసారి పోటీలో తుడుపై టిఎంసి అభ్యర్థి కాలిపాద సోరెన్ పోటీలో ఉన్నారు. సిపిఎం నుంచి సోనామాము ముర్మ పోటీలో ఉన్నారు.

# పారిశ్రామికాభివృద్ధికి ప్రవాస తెలంగాణీయులు చేయూతనివ్వాలి



## పెట్టుబడులతో వచ్చే పారిశ్రామికవేత్తలకు సకల సౌకర్యాలు కల్పిస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధికి ప్రవాస తెలంగాణీయులు చేయూత నివ్వాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. అమెరికా వాషింగ్టన్ డిసిలోని సియా టెల్‌లో జరుగుతున్న తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ మెగా కన్వెన్షన్‌కు ముఖ్యఅతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడులతో వచ్చే పారిశ్రామిక వేత్తలకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసీలు అనునిత్యం కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. ముఖ్యంగా ఎక్కువమందికి ఉపాధి కల్పించే సంస్థల్లో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బిడ్డలు ఎక్కడ ఉన్నా కలిసి మెలసి ఉండాలని దేశం కోసం మీ విజ్ఞానం ఉపయోగించాలని ఆయన కోరారు. మెగా కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు అనిరుద్‌రెడ్డి మదన్ మోహన్, మల్లా రెడ్డితోపాటు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు పైలా మల్లారెడ్డి టిటిఎ ప్రెసిడెంట్ వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 20న రాజీవ్‌గాంధీ విగ్రహం ప్రియాంక చేతుల మీదుగా ఆవిష్కరణ

## మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ ఉప్పల్ స్టేడియంలో 13 అడు గుల ఎత్తుతో వెయ్యికిలోల బరువు కలిగిన రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహాన్ని ఆయన కూతురు ప్రియాంక చేతుల మీదుగా ఆవిష్కరించాలని ఆశిస్తున్నానని మాజీ ఎంపి వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లా డుతూ ఆగస్టు 20న రాజీవ్‌గాంధీ జయంతి రోజున ఆవిష్కరించాలని ముహూర్తం ఖరారు చేశానని అన్నారు. అమలాపురంలో రాజీవ్‌గాంధీ విగ్రహం రాజ్‌కుమార్ వడియర్‌తో చేయించానని ఆయన చెప్పారు. అంబెద్కర్ సన్మా నించిన శ్రీనాథ్ వడియార్ శిల్పి ట్యాంక్‌బండ్ మీద ఉన్న విగ్రహాలను మలి చారని ఆయన కొడుకే రాజ్‌కుమార్ వడియార్ అని వివరించారు. ఉప్పల్ స్టేడియం నిర్మాణ సమయంలో నిధుల సరిపోకపోతే సోనియాగాంధీ చొరవతో అది పూర్తి చేశామని అందుకు కృతజ్ఞతగా రాజీవ్‌గాంధీ పేరు పెట్టాలని ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు సూచించగా ఎన్నోపేర్లు ప్రతిపాదనలో ఉన్నా ఆయన పేరు పెట్టారని చరిత్రను గుర్తు చేసుకున్నారు. ఇన్నాళ్లయినా ఆయన విగ్రహం లేకపోవడం కొరతగా ఉందని ఆయన అన్నారు.

# 28 కిలోల గంజాయి పట్టుకున్న రైల్వే పోలీసులు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఖమ్మం రైల్వేస్టేషన్‌లో నాలుగు బ్యాగుల్లో వున్న 28 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను రైల్వే అదనపు డిజి మహేష్‌భగవత్ శనివారం మీడియాకు వెల్లడించారు. ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయం త్రం నలుపురంగులో ఉన్న మూడు స్టూడెంట్ బ్యాగ్‌లు, మరో హ్యాండ్‌స్టిక్ బ్యాగ్ అనుమానాస్ప దంగా ఉండడంతో దీనిపై సమాచారం అందుకున్న స్థానిక రైల్వే ఎస్ఐ భాస్కర్‌రావు తన సిబ్బందితో హుటాహుటిన అక్కడి వెళ్లారు. ఈ నాలుగు బ్యాగుల గురించి స్థానికులతో పాటు అక్కడి దుకాణాల నిర్వాహకులతో మాట్లాడగా ఇవి ఎవరివనే దానిపై వివరాలు చెప్పలేక పోయా రు. దీంతో పోలీసులు ఆ బ్యాగులను తెరిచి చూడగా రెండింటిలో ఐదేసి ప్యాకెట్లు, ఒక దాంట్లో నాలుగు, మరో దాంట్లో ఒక ప్యాకెట్ గంజాయి వుంది. వీటి బరువు 28 కిలోలుగా తేలింది, వీటి విలువ ఏడు లక్షల రూపాయలుగా తేలింది.

కాగా ఈ గంజాయి ప్యాకెట్లు రైల్వే పోలీసు స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద ఎవరు వుం చారనే దానిపై రైల్వేపోలీసులు ఆరా తీయ సాగారు. దీనిపై రైల్వేస్టేషన్‌లోని సిసి కెమెరాలను పరిశీలిస్తున్నారు. స్థానిక స్మగ్లర్లు లేదా అంతర్రాష్ట్ర స్మగ్లర్లు వీటిని ఇక్కడ వుంచి పోలీసుల రాకను గమనించి పారిపోయి వుండ వచ్చని భావిస్తున్నారు. ఈ కేసును ఖమ్మం రైల్వే పోలీసులు విచారిస్తున్నారు.

# ప్రలోభాలకు బిజెపి దూరం.. ఓటు ఆత్మగౌరవానికి ప్రతీక

## కెసిఆర్‌కు నిరుద్యోగులు ఇప్పుడు గుర్తొచ్చారా?

## దేశ భవిష్యత్తు కోసం ప్రేమేందర్‌రెడ్డికి ఓటువేయాలి: ఈటల



మాట్లాడుతున్న మాజీమంత్రి ఈటల రాజేందర్

**కొత్తగూడెం టౌన్, మే 25, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ఎప్పుడు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయదని ఓట్లను కొనుగోలు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడదని ప్రలోభాలకు దూరంగా ఉండే ఏకైక పార్టీ బీజేపీ అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల చివరిరోజు శనివారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో పాల్గొని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ (ఆర్‌కే) అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ఆత్మ గౌరవానికి ప్రతీక అని అటువంటి ఓటును అమ్ముకోవడం, వృధాచేసుకోవడం సరైంది కాదని, ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించు కోవాలని, దేశం కోసం నిత్యం పాటుపడే బీజేపీకే వేయాలని అన్నారు. 9 సంవత్సరాలు అధికా రంలో ఉన్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను నయవం చనకు గురి చేశాడని, తెలంగాణ ప్రజలతో పాటు తెలంగాణలో ఉన్న ప్రతీ ఒక్కరూ నమ్మి మోసపోయారని, కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని నిరుద్యోగుల ఓట్లు అడుగుతు న్నారని ప్రశ్నించారు.

కేసీఆర్ కంటే విచిత్రమైన మనిషి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ నోటిఫి కేషన్‌ను విడుదల చేస్తానని తొలి సంతకం నిరుద్యోగుల భవిష్య త్తును తీర్చిదిద్దుటకైనని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారం లోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులని రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ ఇక తిరుగు లేదనుకుంటే మేమున్నా మంటూ ఓటుతో బుద్ధి చెఇప్ప ఇంటికి సాగనం పారని వంటి చైతన్యవంతులైన నిరుద్యోగులు పట్టభద్రులు దేశ భవిష్యత్తు కోసం అనునిత్యం ఆరాటపడే బీజేపీకి ఓటువేయాలని పిలుపు నిచ్చారు. ఆర్థికంగా, అభివృద్ధిలో సంపన్న దేశాల దేశాన్ని నిలిపిన మహనీయుడు మోడీ అని అటువంటి మోడీ ఆశీర్వాదంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేంద్రబాబు, నాయకులు రమేష్, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై మాజీమంత్రి కెటిఆర్ అభ్యంతర వ్యాఖ్యలు చేయడం తగదు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి



ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్‌ను కలిసి మాజీమంత్రి కెటిఆర్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేస్తున్న మల్లు రవి

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ తీన్మార్ మల్లన్నను అర్హుడిగా ఒప్పు కొందని, మాజీమంత్రి కెటిఆర్ పల్లి-బఠానీ అంటూ అభ్యంతర వ్యాఖ్యలు చేయడం తగదని వెంటనే ఆయన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నాగర్‌కర్నూల్ అభ్యర్థి మల్లు రవి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి బిట్స్‌పిలానీ అభ్యర్థని సోషల్‌సైన్స్ పట్టభద్రులపై బిఆర్ఎస్ నిర్లక్షవైఖరీ ఏంటో కనిపిస్తుందని దుయ్య బట్టారు. బిట్స్‌పిలానీ అభ్యర్థి అయి తే అక్కడే ఓట్లు అడగం డని మల్లు నిష్టూరాలు ఆడారు. కెటిఆర్ మాట లపై ఎలక్షన్ కమి షనర్ కు ఫిర్యాదు చేస్తామని, ఇసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జూన్ 2న సోనియాగాంధీ వస్తున్నది ఆమెను ఘనంగా సన్మానిస్తాం అని ఆయన తెలిపారు. తెలంగాణ సాధన కోసం పనిచేసి అన్ని పార్టీలను ఆ రోజు పిలుస్తాం. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచాక కాంగ్రెస్ భావాజాలాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కౌన్సిల్‌లో పట్టభద్రులు గురించి నిరుద్యోగులు, మహిళలు గురించి ఆయన గొంతు వినిపిస్తారని తెలిపారు. అనంతరం మల్లు రవి ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్‌ను కలిసి కెటిఆర్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

# చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరంలో మధ్యప్రదేశ్ సిఎం మోహన్‌యాదవ్ దంపతుల పూజలు



చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరంలో పూజలు నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ దంపతులు

**హైదరాబాద్ (చార్మినార్), మే 25, ప్రభాతవార్త:** చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ సందర్శించారు. శుక్రవారంరాత్రి పది గంటల సమయంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, సతీమణి సీమా యాదవ్‌లు భాగ్యలక్ష్మి మంది రానికి చేరుకున్నారు. మందిరం ట్రస్టీ శశికళ ఆలయ మర్యాద లతో మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికారు. ఎంపి ముఖ్యమంత్రి మోహన్‌యాద వ్, సతీమణి సీమాయాదవ్ భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. శశికళ మంది రం తరఫున మోహన్ యాదవ్‌కు అమ్మవారి చిత్రపటాన్ని బహూ కరించారు. ఈ సందర్భంగా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు.

# జెఎన్‌టియు ఇన్‌ఛార్జి వైస్‌చాన్సలర్‌గా బుర్రా వెంకటేశం బాధ్యతలు

## యూనివర్సిటీ పేరు ప్రతిష్టలు నిలబెట్టేలా వ్యవహరించాలని అధ్యాపకులకు ఆదేశం

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్‌టీయూ) ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్‌గా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం బాధ్యతలు తీసుకున్నారు. శనివారం యూనివర్సిటీని సందర్శించిన ఆయన ఇన్‌ఛార్జ్ వీసీగా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డితోపాటు రిజిస్ట్రార్ డాక్టర్ కె వెంకటేశ్వర రావుతో పాటు యూనివర్సిటీలోని డైరక్లర్లను, కాలేజీ ప్రిన్సిపాల్, క్యాంపస్ కాలేజీల్లోని పలు డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేస్తున్న ప్రొఫెసర్లతో బుర్రా వెంకటేశం సమావేశం నిర్వహించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి మంచి విద్యా బోధన చేయాలని సూచించారు. అధ్యాప కులుగా సంతృప్తిని ఇచ్చేదిగా వారు చదువు నేర్పిన విద్యార్థులు ఉన్నతస్థితిలో ఉంటే అటువంటి ప్రొఫెసర్ల సంతోషం వేరుగా ఉంటుందనానరు. వచ్చే వారం తాను యూనివర్సిటీలో ప్రతి డిపార్ట్‌మెంట్‌ను సందర్శించుతానని చెప్పారు. దేశంలో పేరున్న జేఎన్‌టీయూ యూనివర్సిటీకి ఉన్న పేరు ప్రతిష్టలను కాపాడాలంటూ మరింత మెరుగైన సేవలను అందించాలని ప్రొఫెసర్లకు సూచించారు.

# బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడిపై కాంగ్రెస్ కార్యకర్త దాడి

## పెట్రోల్‌పోసి హత్యాయత్నం..

## పోలీసుల అదుపులో నిందితుడు

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 25, ప్రభాత వార్త :** రామాయంపేట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు పై పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పోచమ్మల గణేష్ శనివారం దాడి చేశారు. పెట్రోల్ పోసి, హత్యాయత్నం చేశాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... రామాయంపేట పట్టణానికి చెందిన పోచమ్మల గణేష్ పట్టణంలో తన అమ్మ పేరుమీద ఉన్న ఎకరం భూమిని డెవలప్‌మెంట్ గురించి రామాయంపేట పట్టణానికి చెందిన గజవాడ నాగరాజుతో అగ్రిమెంట్ చేసుకోగా, ఇట్టి విషయమై ఇద్దరి మధ్యలో ఆర్థిక విభేదాలు రావడం జరిగింది. ఈ విషయంపై శనివారం నాడు ఉదయం స్థానిక పెద్దమ్మ గుడివద్ద పెద్దమనుషుల ముందు మాట్లాడటానికి కూర్చున్నారు.

అందరూ చూస్తుండగానే పోచమ్మల గణేష్, గజవాడ నాగరాజుపై పెట్రోల్ పోసి, నిప్పు అంటించేందుకు ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న వారు అడ్డుకున్నారు. ఇట్టి హత్యాయత్నం పై నాగరాజు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి, నిందితున్ని అరెస్టుచేసి, విచారణ ప్రారంభించినట్లు స్థానిక సీఐ తెలిపారు.

# సిద్దిపేటలో అంతర్‌జిల్లాల దొంగ అరెస్టు

## 47.70 తులాల బంగారం, 65 తులాల వెండి, 34 వేల నగదు స్వాధీనం

## అడిషనల్ డిసిపి మల్లారెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాత్రి సమయాలలో ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందితున్ని శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అరెస్టు చేసినట్లు అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి తెలిపారు. అయన విలేకరులకు అందిం చిన వివరాలు ఇలా ఉన్నాయి. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం వంతెనపల్లి గ్రామానికి చెందిన టేకం రామరావు అలియాస్ ఉమేష్(38) అనే నిందితుడు జిల్లాలోని టూ టౌన్, త్రీటౌన్, చేర్యాల, కరీంనగర్, అదిలాబాద్, అసిఫాబాద్‌లో 24 దొంగతనకు పాల్పడినట్టు లెలిపారు. చోరీ చేసిన బంగారు, వెండి అభరాణా లను సిద్దిపేట, కరీంనగర్‌లో అమ్మడానికి టిఎస్01ఈపి3252 నంబరుల స్కూటీపై వెళ్తుండగా సిద్దిపేట పట్టణంలో రాజీవ్ రహదారి నర్సాపూర్ చౌరస్తా వద్ద టూ టౌన్ సీఐ ఉపేందర్ వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా పలు దొంగతనాలు చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. నిందితుని వద్ద 47.70 తులాల బంగారం, 65 తులాల వెండి రూ.34 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నేరస్థున్ని చాకచక్యంగా పట్టుకున్న టూ టౌన్ సీఐ ఉపేందర్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది వెంకటరెడ్డి, రవీందర్, ప్రశాంత్‌రెడ్డి, బాబు, లింగం, శ్రీకాంత్, రమేష్‌లను అభినందించారు.

# కామారెడ్డి జిల్లా వైద్యాధికారిపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** మహిళా వైద్యాధికారులను లైంగికంగా వేధించినట్టు తేలడంతో కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి లక్ష్మణ్‌సింగ్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు ప్రభుత్వం జారీచేసింది. లైంగిక వేధింపుల ఆరోపణలతో లక్ష్మణ్ సింగ్‌ను పోలీసులు గురువారం అరెస్టుచేశారు. ఐపిసి 506,356,375 సెక్షన్ల ప్రకారం వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సూపరిటెం డెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ నాయక్‌పై కూడా కేసు నమోదైంది. ఈనెల 8న కామారెడ్డిలో ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలోఈ విషయం వెలుగు చూసింది. మహిళా వైద్యులు డిఎం అండ్‌హెచ్‌వో తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని కలెక్టర్‌కు ఎస్‌పికి ఫిర్యాదు చేశారు దీనితో ఆయనపై లైంగిక కేసు నమోదు చేశారు.

# రెండోరోజు ఇంటర్ పరీక్షల్లో 12 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

## మొదటి సంవత్సరంలో 91 శాతం, ద్వితీయ సంవత్సరంలో 88 శాతం హాజరు

## 926 కేంద్రాల్లో కొనసాగుతున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ పరీక్షల్లో రెండో రోజు 12 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. శుక్రవారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభ మైన సంగతి తెలిసిందే. శనివారం జరిగిన ఇంటర్ పరీక్షల్లో మొదటి సంవత్సరంలో 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. ద్వితీయ సంవత్సరంలో 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు. శనివారం ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షకి 66,300 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 60,799 మంది హాజరయ్యారు. రంగారెడ్డి, మెదక్‌లో ఒక్కో కేసు నమోదు కాగా, కామారెడ్డిలో 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇంటర్ సెకండియర్ ఇంగ్లీష్ పేపర్-2కి 18,094 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,019 మంది హాజరయ్యారు. నిజామా బాద్‌లో మూడు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిపిఎం నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతులు, ఇండ్లు లేని పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, జి నాగయ్య శనివారం సీఎం రేవంత్ రెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు.

రైతులకు బోనస్‌ను సన్న బియ్యానికే కాకుండా రైతులందరికీ వర్తింప చేయాలని కోరారు. రైతులకి పెట్టుబడిసాయం సకాలంలో అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో వాగ్ధానం చేసిన మాదిరిగా రైతు భరోసా నిధులను జూన్ మొదటి వారంలోనే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గత బీఆర్ఎస్ పాలనలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగుభూమి తదితర సమస్యల మీద ఆందోళన సందర్భంగా పెట్టిన కేసులను ఉపసంహ రించుకుంటామని గతంలో మీరు వాగ్ధానం చేశారని.. ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే కేసులను ఉపసంహరించేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నేతలు సీఎంని కోరారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్ధానం చేశారని.. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న వారికి పట్టాలు ఇస్తామని సీపీఎం ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చి ఉన్నారని.. ప్రతి కుటుంబానికి 120 గజాల స్థలం కేటాయించి పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని సిపిఎం నేతలు కోరారు.

# ఎన్నికల్లో నోటాపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విస్తృత చర్చ




రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న ఫోరం ఫర్ గుడ్ గవ ర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి, సంస్థ సభ్యులు.

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పలుచోట్ల కొందరు ఎంపిలు ఏకగ్రీవంగా ఎన్నికవడం సరైన విధానం కాదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్య దర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఒక్క పార్లమెంట్ ఎన్నికలే కాకుండా అన్ని ఎన్నికల్లో నోటా అనేది వుండాలని ఆయన కోరారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్‌రాజ్‌కు పద్మనాభ రెడ్డితో పాటు ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ బృందం సభ్యులు శనివారం వినతిపత్రం సమర్పి ంచారు. ఎన్నికల బరిలో తమకు ఏ అభ్యర్థి నచ్చనపుడు ఓటర్ నోటాకు ఓటు వేస్తాడని, దీనివల్ల ఒరిగేది ఏమీ వుండకున్నా ఇదొక మంచి సంప్రదాయమని పద్మనాభ రెడ్డి తెలిపారు. నోటాను కల్పిత అభ్యర్థిగా గుర్తించి ఏకగ్రీవ ఎన్నికను ఆపాలని సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్న తరుణంలో పలుచోట్ల పార్లమెంట్ ఎన్నిక ఏకగ్రీవం అ వడం సరైంది కాదని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అనేకచోట్ల కొందరు పెద్దఎత్తున వేలం పాట నిర్వహించి ఏకగ్రీవాలు జరపడం సరైన విధానం కాదని ఆయన ఆక్షేపించారు. తెలంగాణలో భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా గుర్తించాలని ఆయన కోరారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు కూడా సూచించారు. దీనిపై ఈ నెల 28వ తేదీన ప్రెస్ క్లబ్‌లో నిపుణుల చేత విస్తృత చర్చను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నిరుద్యోగులను తప్పదోవ పట్టిస్తున్న మాజీమంత్రి కెటిఆర్

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

## ఫీజుల నియంత్రణపై సిఎంకు విన్నవిస్తాం: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్




**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** నిరుద్యోగులను తప్పుదోవపట్టించేలా కెటిఆర్ మాట్లాడుతున్నారని గత ప్రభుత్వం ఉద్యోగాలు అమ్ముకోవడానికి పేపర్ లీకేజి చేశారని ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే ఉద్యోగ నియామక పత్రం ఇచ్చినట్లు కాదని మాజీ మంత్రి కెటిఆర్ గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్సీ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో శనివారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇచ్చి వాళ్ల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలిపారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఆయనను గెలిపిస్తే మేం ఇద్దరం మీతరుపున వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తామని తెలిపారు. పదేళ్ళలో బిఆర్ఎస్ విద్యార్థులను నిరుద్యోగులన నిర్లక్ష్యం చేసిందని ఆయన తెలిపారు. మేం జీవో 46 వ్యతిరేకించాం జివో 46పై క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారని గుర్తుచేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే 317,46 జివో సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. జిఒ 46పై కెటిఆర్ అసత్యాలు చెబుతు న్నారని దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ ముగియగానే జూన్‌లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. మూడు నెలలో మా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు అనేకం చేశామని చర్చకు సిద్ధమా అని కెటిఆర్‌ను సవాల్ చేశారు. ఫీజుల నియంత్రణ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసి వినతి పత్రం ఇస్తామని తెలిపారు. సమ్మర్ క్లాస్ నడుపుతున్న వారిపై చర్యలు తీసు కొంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు తీసుకోలేదని మేం తీసుకున్నామని తెలిపారు.

## యేవమ్ టీజర్ విడుదల

మీ సినిమా ఓపెనింగ్‌కు వచ్చిన నేను మళ్లీ మీ చిత్రం టీజర్ విడుదల చేయడం హ్యాపీగా వుంది. యేవమ్ చాలా మంచి టైటిల్. మీ ప్రమోషన్ కంటెంట్ చూస్తుంటే చిత్రం కూడా వుంటుందని అనిపిస్తుంది. టీజర్ చాలా ఇంప్రెసివ్‌గా వుంది. మీకు ఆల్ దిబెస్ట్‌అంటూ హరీష్ శంకర్ యేవమ్ టీజర్‌ను లాంచ్ చేసి యేవమ్



టీమ్‌ను సపోర్ట్ చేసి సినిమా సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మాసినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నాం. మా టీజర్‌ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్‌శంకర్ విడుదల చేయడం ఆనందంగావుంది. ఇటీవల ఈచిత్రానికి సంబంధించిన చాందినిచౌదరి,ఆషూరెడ్డి, వశిష్టసింహా, భరత్‌రాజ్ పాత్రలకు సంబంధిచిన లుక్స్ విడుదల చేశాంఅన్నారు. చాందినిచౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటో గ్రాఫర్ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'సత్యభామ' సినిమా ట్రైలర్ రిలీజ్

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ' నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. జూన్ 7న 'సత్యభామ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ రోజు నటసింహం బాలకృష్ణ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ పవన్ కల్యాణ్ మాట్లాడుతూ



– 'సత్యభామ' ఒక మల్టీఫోల్డెడ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ. ఈ సినిమాకు ఎడిటింగ్‌తో పాటు కాజల్ అగర్వాల్‌కు అసిస్టెంట్ రోల్‌లో నటించాను. సుమన్ చిక్కాల డైరెక్టర్ కావాలనే తన కలను ఈ మూవీతో తీర్చుకుంటున్నారు. లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ, మా సత్యభామ ఈవెంట్‌కు అతిథులుగా వచ్చిన బాలకృష్ణగారు, అనిల్ రావిపూడి గారు ఇతర గెస్టలకు థ్యాంక్స్. బసవతారకం ఆస్పత్రి ద్వారా బాలకృష్ణ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూస్తుంటే ఎంతో ఇన్స్‌పైరింగ్‌గా ఉంటాయి. సత్యభామ సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటాన్నా అన్నారు. లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ – మా సత్యభామ ఈవెంట్‌కు అతిథులుగా వచ్చిన బాలకృష్ణ, రావిపూడి, ఇతర గెస్టలకు థ్యాంక్స్.

సత్యభామ సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.
మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల మాట్లాడుతూ, బాలకృష్ణ త్వరగా వస్తున్నారని తెలిసి పరుగెత్తుకుంటూ ఈ ఫంక్షన్‌కు వచ్చాను. ఆయన నా కెరీర్ బిగినింగ్‌లో గుంటూరు టాకీస్ సినిమా టైమ్‌లో ఆడియో రిలీజ్‌కు గెస్ట్ వచ్చి నన్ను బెస్ల్ చేశారు.
డైరెక్టర్ సుమన్ చిక్కాల మాట్లాడుతూ, యుద్ధంలో కృష్ణుడికోసం సత్యభామ ఫైట్ చేసింది. ఈ రోజు సత్యభామ ఈవెంట్ కోసం ఈ బాలకృష్ణుడు అతిథిగా వచ్చారు. నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి మాట్లాడుతూ, బాలకృష్ణగారి అభిమానిగా ఈ గుంపులో ఉండాల్సిన వాడిని. ఈ వేదికమీద నుంచి మాట్లాడుతున్నాం. ఆయన రావడంతో రిలీజ్‌కు ముందే సక్సెస్ అందుకున్నంత హ్యాపీగా ఉంది. మా మూవీని సపోర్ట్ చేసినందుకు వచ్చిన అనిల్ రావిపూడికి థ్యాంక్స్. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, బాలకృష్ణ గారు, అనిల్ రావుపూడి గారు మా సత్యభామ ట్రైలర్ లాంఛ్‌కు రావడం హ్యాపీగా ఉంది. బాలకృష్ణగారితో వీరసింహారెడ్డి చేశాను. సెట్‌లో ఆయన ఎనర్జీ చూసి ఆశ్చర్యపోయాను. పదిమంది రౌడీలను కొట్టే ఒకయాక్షన్ సీక్వెన్స్ సింగిల్ టేక్‌లో చేశారు. డైరెక్టర్ అనిల్ రావుపూడి మాట్లాడుతూ, సత్యభామ మూవీ చాలా బాగా వచ్చిందని తెలుసు. నవీన్‌చంద్ర మంచి యాక్టర్ అతనికి ఈ సినిమా సక్సెస్ ఇవ్వాలి.
హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, సత్యభామ సినిమా ట్రైలర్ బాలకృష్ణ గారి చేతుల మీదుగా రిలీజ్ కావడం సంతోషంగా ఉంది. నేను లైఫ్‌లో ఫేజ్‌లోకి అడుగుపెట్టిన టైమ్‌లో భగవంత్ కేసరి సినిమాలో నటించాను. అప్పుడు బాలకృష్ణగారు ఇచ్చిన సపోర్ట్‌తో నాకు ఎంతో కాన్ఫిడెన్స్ వచ్చింది.
నటసింహ బాలకృష్ణ మాట్లాడుతూ, ఎలక్షన్ క్యాంపెయిన్ వల్ల 45 రోజులుగా కెమెరాను చూడలేదు. ఇన్ని రోజులు మిస్ అయిన ఆ సందడి అంతా ఈ రోజు సత్యభామ ఈవెంట్‌లో చూస్తున్నాను. సత్యభామ ట్రైలర్ లాంఛ్‌కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. చిత్ర దర్శకుడు సుమన్‌చిక్కాల, నిర్మాతలు బాబీతిక్క, శ్రీనివాస్‌రావు, సమర్పకులు శశికిరణ్‌తిక్క అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది. జూన్ 7న థియేటర్స్‌లో చూడండి అన్నారు.



కృతి సనన్ న్యూ లుక్

## 'కన్యాకుమారి'లో రైతు టీజర్

గీత్‌సైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా 'కన్యాకుమారి' ఈ చిత్రాన్ని రాడికల్స్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక నిర్మాత సృజన్ రూపొందిస్తున్నారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్ ఎంటర్‌టైనర్‌గా రూపొంతున్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు 'కన్యాకుమారి' సినిమా నుంచి తిరుపతి క్యారెక్టర్‌ను పరిచయం చేస్తూ రైతు



టీజర్ రిలీజ్ చేశారు.రైతు టీజర్ ఎలా ఉందో చూస్తే – శ్రీకాకుళం జిల్లాలోని పెంటపాడులో ఐదు ఎకరాల రైతు తిరుపతి. ఏడో తరగతి చదువుకున్న తిరుపతి వ్యవసాయం చేస్తుంటాడు. ఈ వృత్తే అతని పెళ్లికి అడ్డుగా మారుతుంటుంది. సంబంధాల కోసం వెళ్లిన చోట్ల ఉద్యోగస్తుడైన కుర్రాడికే మా అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేస్తాం అంటారు. తిరుపతి రైతు అనే చిన్నచూపు చూస్తుంటారు. బాగా చదువుకున్న అమ్మాయినే పెళ్లి చేసుకుంటానని తనను తక్కువ చేసి మాట్లాడిన వాళ్లతో ఛాలెంజ్ చేస్తాడు తిరుపతి. ఈ యువరైతు చేసిన సవాలును నిలబెట్టుకున్నాడా లేదా అనేది సినిమాలో చూడాలి. ఫన్నీగా, ఇంట్రెస్టింగ్‌గా ఉన్న రైతు టీజర్ ఆకట్టుకుంది. నటీనటులు : గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ, టెక్నికల్ టీమ్ : ఎడిటింగ్ – నరేష్ అడుప, సినిమాటోగ్రఫీ – శివగాజుల, హరిచరణ్ కె, మ్యూజిక్ – రవి నిడమర్తి, సౌండ్ డిజైనర్ – నాగార్జున తాళ్లపల్లి, పీఆర్‌ఓ – జీఎస్‌కే మీడియా, బ్యానర్ – రాడికల్ పిక్చర్స్, కోప్రొడ్యూసర్స్ – సతీష్‌రెడ్డి చింతా, వరీనియా మామిడి, అప్పలనాయుడు అట్టాడ, సిద్ధార్థ్.ఎ, రచన, ప్రొడ్యూసర్, డైరెక్టర్ – సృజన తదిరతులు.

## 'యక్షిణి' ట్రైలర్‌కు సూపర్ రెస్పాన్స్

ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కాంబినేషన్‌లో వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ 'యక్షిణి'. ఈ వెబ్‌సిరీస్‌ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు తేజ మార్ని 'యక్షిణి' సిరీస్‌ను రూపొందిస్తున్నారు. జూన్ 14న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి' వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. శనివారం 'యక్షిణి' వెబ్ సిరీస్ ట్రైలర్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. నిర్మాత ప్రసాద్ దేవినేని మాట్లాడుతూ, పరంపర తర్వాత డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌తో కలిసి మేము చేస్తున్న రెండో సిరీస్ ఇది. ఈ సిరీస్ పూర్తిగా దర్శకుడు తేజ మార్ని విజన్ అని చెప్పాలి. మా ఆర్క టీమ్‌కు, డిస్నీ టీమ్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. నటి మంచులక్ష్మి మాట్లాడుతూ, యక్షిణి వెబ్ సిరీస్‌లో జ్వాల క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఈ స్క్రిప్ట్ చదివినప్పుడు ఈ క్యారెక్టర్ నేను తప్ప మరెవరు చేస్తారు అనిపించింది. నేను ఈ సిరీస్ చేయాలని




రాసిపెట్టి ఉందని భావిస్తాను. ఆర్కా మీడియా, డిస్నీతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. అజయ్ అలా నిల్చుని ఉంటే చాలు పర్‌ఫార్మ్ చేసినట్లే. నటుడు అజయ్ మాట్లాడుతూ, వెబ్‌సిరీస్‌లు నటీనటులకు ఒక వరం లాంటివి. ఫాంటసీ ఎలిమెంట్స్‌తో వచ్చే కమర్షియల్ వెబ్ సిరీస్‌లు తెలుగులో చాలా తక్కువ. హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, ప్రపంచ సినిమాపై గుర్తుండిపోయే బాహుబలి లాంటి ప్రాజెక్ట్ చేసిన ఆర్కాటీమ్, డీస్నీ టీమ్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. వంశీ రాసిన ఈ స్క్రిప్ట్‌లో చాలా షేడ్స్ ఉన్నాయి. ఆయన కొన్ని నెలల టైమ్ ఈ స్క్రిప్ట్ కోసం తీసుకుని వుంటారు. క్యారెక్టర్స్‌లో ఎంతో డెప్త్, వేరిషేషన్ వుంది. యక్షిణి మా ప్రతి ఒక్కరి కెరీర్‌లో ఎంతో స్పెషల్. ఛాలెంజింగ్‌గా అనిపించేది. దర్శకుడు తేజ మార్ని మాట్లాడుతూ, సినిమా చేయడానికి సిరీస్ మేకింగ్‌కు చాలా తేడా ఉంటుంది. సినిమాను రెండున్నర గంటల్లో చెబితే సిరీస్‌లో ప్రతి ఎపిసోడ్ డిజైన్ చేయాలి. నేను యక్షిణి చేసే ప్రాసెస్‌లో దర్శకుడిగా చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇది ఫస్ట్ వెబ్ సిరీస్. ఆర్కా లాంటి బిగ్‌బ్యానర్‌లో నేనుఈ సిరీస్ చేయడం హ్యాపీగా ఉంది. రైటర్ రామ్ వంశీకృష్ణ నా ఫస్ట్ మూవీ జోహార్ నుంచి ట్రావెల్ చేస్తున్నాడు.రైటర్ రామ్‌వంశీకృష్ణ నా ఫస్ట్ మూవీ జోహార్ నుంచి ట్రావెల్ చేస్తున్నాడు. ఆయన ఒక సోషియా ఫాంటసీలైన్‌తో యక్షిణి స్క్రిప్ట్ చెప్పాడు. లైన్‌గా చెప్పాలంటే అలకాపురి అనే లోకం నుంచి ఒక శాపం వల్ల భూమ్మీదకు వచ్చిన యక్షిణి వంద మందిని చంపితే గానీ శాపవిముక్తి కాదు. ఆ వంద మందిని ఎలా చంపింది.

## 'రాయన్' నుంచి మెలోడీ సాంగ్

నేషనల్ అవార్డు విన్నర్ సూపర్‌స్టార్ ధనుష్ ల్యాండ్ మార్క్ 50వ చిత్రం 'రాయన్'లో సందీప్ కిషన్, అపర్ణబాలమురగన్ మెయిన్ లీడ్‌లో ఒకరుగా కనిపించనున్నారు. ఫస్ట్‌సింగిల్‌తో మాస్‌ట్రీట్ అందించిన తర్వాత ఈ యాక్షన్ థ్రిల్లర్‌మేకర్స్ సందీప్ కిషన్, అపర్ణ బాలమురగన్ నటించిన ఫుట్–ట్యాపింగ్ మెలోడీని విడుదల చేశారు.
ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ కాంట్రాస్ట్ ట్యూన్ చేశారు. ఇది గ్రూపీ బీట్‌లతో కూడిన రొమాంటిక్ మెలోడీ. ఇది స్లో పాయిజన్‌లాగా ఇంజెక్ట్ అవుతుంది. సందీప్‌కిషన్, అపర్ణ బాలమురగన్ స్టీమీ రొమాన్స్‌తో కూడినీ పాటని విజయ్‌ప్రకాష్, హరిప్రియ పాడిన తీరు మరింత స్పైసీని జోడించింది. రామ జోగయ్యశాస్త్రి రాసిన సాహిత్యం ఒకరికొకరు ప్రధాన జంట యొక్క రొమాన్స్‌ని ఆకర్షణీయంగా వర్ణించింది. సందీప్‌కిషన్‌కి ఇది మరో చార్ట్ బస్టర్ సాంగ్. రాయన్‌కోసం ధనుష్ రెండోసారి మెగాఫోన్ పట్టారు. సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాళిదాస్‌జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, దుషారవిజయన్ ఇతర ముఖ్య తారాగణం. ఏఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఓంప్రకాష్ కెమెరా హ్యాండిల్ చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు.
జూన్ 13న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను విడుదల చేయనుంది. తారాగణం : ధనుష్, సందీప్‌కిషన్, కాళిదాస్ జయరామ్, ఎస్‌జె. సూర్య, సెల్వ రాఘవన్, అపర్ణబాలమురళి, దుషావిజయన్.



సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : ధనుష్, నిర్మాత : సన్‌పిక్చర్స్, తెలుగు విడుదల : ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి, సంగీతం : ఏఆర్ రెహమాన్, డీవోపీ : ఓంప్రకాష్, ఎడిటర్: ప్రసన్న జికె, ప్రొడక్షన్ డిజైనర్: జాకీ, యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: శ్రేయాస్ శ్రీనివాసన్, పీఆర్వో: వంశీ – శేఖర్ తదితరులు.

## జూన్ 7న 'మనమే' విడుదల

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ చిత్రం 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి సిద్ధంగా వున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టిజి విశ్వప్రసాద్‌లావిష్‌గా నిర్మించిన ఈ చిత్రం సమ్మర్ రేసులో చేరింది. సమ్మర్‌ని ముగించడానికి మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లు జూన్ 7న 'మనమే' విడుదల కానుంది. సినిమాలకు సమ్మర్ బిగ్గెస్ట్ సీజన్లలో ఒకటి. అయితే, ఈ ఏడాది సమ్మర్‌లో టాలీవుడ్‌లో డీసెంట్ రిలీజులు జరగలేదు. ఔట్ అండ్ ఎంటర్‌టైనర్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జూన్ 7న మనమే సినిమా థియేటర్లలోకి రావడంతో వారి నిరీక్షణ మరో రెండువారాల్లో ఫలిస్తుంది. విడుదల తేదీ పోస్టర్ చేతిలో ల్యాప్‌టాప్ బ్యాగుతో సూట్‌లో స్మార్ట్ అండ్ మోడరన్ అవతార్‌లో శర్వానంద్‌ని ప్రజెంట్ చేస్తోంది. తన ముఖం మీద ఆకర్షణీయమైన చిరునవ్వుతో చాలా ఆనందంగా కనిపించారు.టీజర్‌లో చూపించినట్లుగా, ఈ చిత్రంలో శర్వానంద్, కృతిశెట్టి విభిన్న పాత్రలలో అలరించనున్నారు. ఇందులో విక్రమ్‌ఆదిత్య కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ న్యూఏజే ఎంటర్‌టైనర్‌లో శ్రీరామ్ ఆదిత్యమార్క్ ఎంటర్‌టైన్మెంట్ అద్భుతంగా వుంటుంది. ఈ చిత్రానికి విష్ణుశర్మ, జ్ఞానశేఖర్ వీఎస్ సినిమాటోగ్రఫర్‌లు కాగా, హేషమ్



అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, కృతి ప్రసాద్, ఫణివర్మ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ టెక్నీషియన్ ప్రవీణ్‌పూడి ఎడిటర్, జానీషేక్ ఆర్ట్‌డైరెక్టర్. ఈ చిత్రానికి డైలాగ్స్‌ని అర్జున్ కార్తిక్, ఠాగూర్, వెంకీ అందించారు. తారాగణం : శర్వానంద్, కృతిశెట్టి, విక్రమ్‌ఆదిత్య, సాంకేతిక సిబ్బంది : కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : శ్రీరామ్‌ఆదిత్య, నిర్మాత : టీజే విశ్వప్రసాద్, బ్యానర్ : పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు : కృతిప్రసాద్, ఫణివర్మ, అసోసియేట్ ప్రొడ్యూసర్ : ఏడిద రాజా, డైలాగ్స్: అర్జున్ కార్తిక్, ఠాగూర్, వెంకీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీవోపీ: విష్ణుశర్మ, జ్ఞానశేఖర్, విఎస్, ఎడిటర్ ప్రవీణ్‌పూడి, ఆర్ట్:జానీషేక్, పీఆర్వో:వంశీశేఖర్ తదితరులు.

# 'లవ్ మీ' ఓ డిఫరెంట్ మూవీ ..

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ' ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక.. ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా నేడు గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఎస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'ఆశిష్ హండ్రెడ్ పర్సెంట్ ప్రామిసింగ్ పర్సనాలిటీ,ఇలాంటి యంగ్ హీరో ఈ బ్యానర్‌లో వర్క్ చేస్తే మంచి ఫలితం రావటం తథ్యం. ఇది తనకు బిగినింగ్ మాత్రమే. డైరెక్టర్ అరుణ్‌ని కలిశాను. కొత్త వాళ్లతో సినిమా చేసే ధైర్యం దిల్‌రాజు అండ్ కో మాత్రమే సాధ్యం. డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లాడుతూ, 'లవ్ మీ' అనౌన్స్‌మెంట్ రోజున నుంచే అందరిలో ఆసక్తి నెలకొంది. కీరవాణి, పి.సి.శ్రీరామ్ వంటి లెజెండ్స్‌తోపాటు దిల్‌రాజు వంటి బలంకొత్త దర్శకుడైన అరుణ్ వెనుక నిలబడింది. కచ్చితంగా ఓకొత్త సినిమా వస్తుందని టీమ్ గురించి బయటకు వచ్చిన రోజునే అనిపించింది. ట్రైలర్‌చూస్తే అది అర్థమవుతుంది. చిత్ర దర్శకుడు అరుణ్ భీమవరపు మాట్లాడుతూ, 'సినిమాతో ఇప్పటి వరకు చేసిన జర్నీ, హడావుడి అన్నింటినీ ఇక మిస్ అవుతున్నాం. దిల్‌రాజుతో అనుబంధాన్ని మరిచిపోలేను. తొలిదర్శకుడినైనా ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను. కీరవాణి సంగీత దర్శకత్వంలో వర్క్ చేయటం బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియెన్స్. ఆశీష్‌గారైతే ఏడు గంటలకు మేకప్‌తో రెడీగా వుండేవారు. నా వెనుక బ్యాక్‌బోన్‌లా నిలిచారు. అర్జున్ పాత్రలో ఆయన అద్భుతంగా చేశారు.

ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, సాధారణంగా నాన్ లీనియర్ నేరేషన్ అంటే అర్థం తెలియని దర్శకులుండరు అటువంటి అరుణ్ భీమవరపు ..లవ్‌మీ సినిమాతో నాన్ లీనియర్ నేరేషన్‌కు కొత్త నిర్వచనాన్ని



హీరోయిన్ అన్నారు. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ 'లవ్ మీ' ఇఫ్‌యు డేర్ సినిమా కోసం అందరూ కష్టపడ్డారు. ఆకష్టం చూసి చాలా మోటివేట్ అయ్యాను. దర్శకుడు అరుణ్ చాలా మైండ్‌ఫుల్ పర్సన్ చాలా విషయాలను నేర్చుకున్నాను. ఆయనకున్న నాలెడ్జ్ ను ఈ సినిమా రూపంలో డైలాగ్స్‌రూపంలో పెట్టారు. రాజుగారు, శిరీష్‌గారు, హర్షిత్, హన్షితగారికి థ్యాంక్యూ.
హీరో ఆశిష్ మాట్లాడుతూ, 'నేడు (శనివారం) థియేటర్స్‌లో మా లవ్‌మీ సినిమా మాట్లాడుతుంది. మంచి, డిఫరెంట్ మూవీ చేశామని కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. కీరవాణి గారు మా సినిమాకు వర్క్ చేయటం మా అదృష్టం. పి.సి.శ్రీరామ్‌గారు క్రేజ్ విజువల్స్ ఇచ్చారు. నేను, నాగ, అరుణ్ కలిసి ఈ సినిమాకు చేసిన జర్నీని మరిచిపోలేం. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, నాది, శిరీష్, లక్ష్మణ గారి జర్నీ గురించి అందరికీ తెలిసిందే. ఎక్కడో ఆటో మొబైల్ ఫీల్డ్ నుంచి వచ్చి సినిమాపై ఆసక్తితో డిస్ట్రిబ్యూటర్స్‌గా ప్రారంభించి 20 ఏళ్లు పూర్తి చేశాం. హర్షిత్ మంచి స్టూడెంట్ వాళ్లమ్మగారు బాగా చదువుకోవాలని కోరుకుంది. తన పై సినిమాపై ఉన్న ఆసక్తితో యు.ఎస్‌కు వెళ్లి సినిమా గురించి నేర్చుకుని ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మా థియేటర్ అకౌంట్స్ చూసుకోవడానికి ఎంబీఏ చదివిన హన్షిత సినీరంగంలోకి అడుగు పెట్టింది. అలా దిల్‌రాజు ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం.సినిమా బాగా నచ్చుతుంది. ప్రేక్షకులు సినిమాను పెద్ద సక్సెస్ చేస్తారని నమ్ముతున్నాం. కీరవాణి గారు సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతం, కొత్తవాళ్లైనా పది పాటలు అడిగితే అన్నీ ఇచ్చారు.

# మేకప్ మరకలా?

**వేడుకలన్నాక కాస్త మేకప్ టచ్ లేకపోతే ఎలా? సమస్యల్లా ఆ సందడిలోపడి ఆదమరిచినప్పుడే! గమనించుకోకుండా కాటుకో, లిప్‌స్టిక్కో దుస్తులకు అంటిందో.. వదిలించడం పెద్ద తలనొప్పి. సులువుగా పోగొట్టే మార్గాలు కావాలా.. అయితే చదివేయండి.**



♦ హైనెక్ కాలర్ డ్రెస్ వేడుకున్నారా? మనం ప్రత్యేకంగా అంటించుకోనక్కర్లేదు. మెడకు వేసిన ఫౌండేషన్, కాంపాక్ట్ చక్కగా దుస్తులకు అతుక్కుపోతుంది. లేత దుస్తులైతే మరకలు మరింత బాగా కనిపిస్తాయి. ఇలాంటప్పుడు ఒక చిన్న గిన్నెలో గోరువెచ్చని నీటిని తీసుకొని దానికి కొద్దిగా లిక్విడ్ డిషవాష్‌ను కలపాలి. దూదిని ఆ నీటిలో ముంచి, నెమ్మదిగా మరక ఉన్నప్రాంతంలో రుద్దకుండా సున్నితంగా అద్దాలి. దూదితోపాటుగా మేకప్ వచ్చేస్తుంది. అవసరమైతే దూదిని మార్చుకుంటే సరిపోతుంది.

♦. చూసుకోకుండా లిప్‌స్టిక్, మస్కారా, ఐ లైనర్ పూసేసుకున్నారా? ఇంట్లో షేవింగ్ ఫోమ్ ఉంటే సమస్య తీరినట్లే. షేవింగ్ ఫోమ్‌ని మరక ఉన్నచోట రాసి, పావుగంట వదిలేయండి. తరవాత దూదితోగానీ శుభ్రమైన వస్త్రంతోగానీ ఫోమ్‌ని తుడిచేయాలి. ఆపై చల్లని నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఇంకా ఆనవాళ్లు కనిపిస్తోంటే మరోసారి ఈ ప్రక్రియను అనుసరిస్తే సరి.

♦ నెయిల్ పాలిష్ అంటితే.. రెండు దూది ఉండలను తీసుకొని నెయిల్ పాలిష్ రిమూవర్‌లో ముంచాలి. మరక ఉన్న ప్రాంతంలో వస్త్రానికి ఇరువైపులా వాటిని ఉంచి కొద్ది సేపు అద్దితే చాలు. అదే ఊడొస్తుంది.

♦ ముదురు రంగు దుస్తులు వేసుకుని అలా అలా పౌడర్ ఫౌండేషన్‌తో టచప్ ఇద్దామనుకున్నామనుకోండి. అది పొరపాటున వాటిపై పడితే తిప్పలు మామూలుగా ఉండవు. దుస్తులపై తెల్లని పొరలా ఎంతసేపటికీ వదలదు. అలాంటప్పుడు చేతులకు కాకుండా హెయిర్ డ్రైయ్యర్‌కి పనిచెప్పండి. దాంతో బ్లో చేస్తే.. ఆనవాళ్లు లేకుండా పౌడర్ వదిలిపోతుంది. కావాలంటే చూడండి. □

# తన గొంతుతో జంతువుల గొంతు అనుకరిస్తూ..



**పిల్లలంతా ఓ కోడిపిల్ల చెబుతున్న కథలో మునిగిపోయారు. అది వినిపిస్తున్న జోక్స్‌కు పగలబడి నవ్వుతున్నారు. అకస్మాత్తుగా కథలో కప్పకేదో ప్రమాదం ఎదురైందని తెలిసి వారి ముఖాలన్నీ వాడిపోయాయి. ఆ కష్టం నుంచి అది బయటపడిందని చెబితే హమ్మయ్య అంటూ ఊపిరి తీసుకున్నారు. ఇలా శ్రీదేవి సునీల్ తన గొంతుతో జంతువులను అనుకరిస్తూ చెప్పే కథలకు చిన్నారులు మైమరిచిపోతారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్నే కాదు పెద్దవాళ్లను సైతం శ్రోతలుగా మార్చగలిగే వారు...**

కథ చెప్పడంలాగే వినడం కూడా ఒక కిక్కే అనేది నాకు చిన్నప్పుడే తెలిసింది. అమ్మ చెప్పిన రామాయణం, భాగవతం కథలు ఇప్పటికీ నాకు గుర్తున్నాయి. అమ్మమ్మ గురించి తను కథలుగా చెప్పిన మరెన్నో విషయాలు నా మనసులో నాటుకుపోయాయి. అలా నన్ను కథ బాల్యంలోనే ప్రభావితం చేసింది. మాది తమిళనాడు. నాన్న స్వామినాథన్, అమ్మ ఇందిర. నాన్న ఉద్యోగరీత్యా దేశమంతా తిరిగాం. అలా ముంబయిలో డిగ్రీ చేసి 2006లో టీచర్‌నయ్యా. ఆ తర్వాత సునీల్‌తో పెళ్లైంది. ఇద్దరు పిల్లలతో ఉద్యోగం నుంచి విరామం తీసుకున్నా. ఏదైనా చేయాలనిపించే సమయంలో కథ చెప్పడమనే కెరియర్ మళ్లీ మచ్చిందని నా ఫ్రెండ్ చెప్పింది. మెట్రో నగరాల్లో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలతో ఒంటరిగా పిల్లలను పెంచుతున్నారు. టివి, ఫోన్‌వంటివి పిల్లలను కథకు దూరం చేస్తున్నాయి. కానీ కథ మన జీవితంలో కలిసిపోయి ఉంది. మధ్యలో కొంత తగ్గినా మళ్లీ దీనికి ప్రాచుర్యం పెరిగిందని గుర్తించా. అప్పుడే 'స్టోరీ టెల్లింగ్ ఆలోచన మొదలైంది. దీనిపై అధ్యయనం చేశా. కథ చెప్పే విధానాన్ని తెలుసుకున్నా. వాయిస్ మాడ్యులేషన్ నేర్చుకొని బొమ్మలతో కథ చెప్పే విధానాన్ని ఎంచుకున్నా.

**అందరికీ చేర్చాలని...** పిల్లలు ఇప్పుడు ప్రతి విషయాన్ని ఇంటర్‌నెట్‌లో తెలుసుకోగలమనుకుంటున్నారు. దీంతో బోధన చేయడమనేది ఉపాధ్యాయులకు సమస్యగా మారింది. అలాంటప్పుడు పిల్లలను పాఠ్యాంశంలోకి లాజిక్‌గా తీసుకెళ్లడానికి కథను ఉపయోగించొచ్చు. ఈ విధానంపై అందరికీ కథల ద్వారానే అవగాహన కలిగిస్తున్నా. నా కథలో పంచతంత్రం, సంప్రదాయం, పురాణేతిహాసాలువంటివే కాదు, చరిత్ర, గణితం, భౌతిక, రసాయన శాస్త్రం వంటివన్నీ వినిపిస్తాయి. దానికి తగినట్లు కథను అల్లుకుంటా. దాన్ని ఇతరులకు చేర్చడానికి పప్పీ, కుందేలు, పిల్లి, కోతి, కప్ప వంటివాటిని ఆసరాగా తీసుకుంటా. వాటి గొంతులను అనుకరిస్తూ చెప్పాల్సిన విషయాన్ని అవతలివారికి చేరుస్తా. అలా పిల్లలే కాదు, తల్లిదండ్రులు, వ్యాపారులు, వైద్యులు, రోగులు, నర్సులు, ఉపాధ్యాయులు వంటి వారందరూ నాకు శ్రోతలే. ఎన్జీవోలు, క్యాన్సర్ ఆసుపత్రులకు వెళ్లి ఉచితంగా కథలు చెబుతున్నా. ఆరేళ్ల వయసువారి కోసం పాటలనూ కలుపుతూ.. మ్యూజికల్ పప్పెట్ షోలు చేస్తున్నా. వర్క్‌షాపులూ నిర్వహిస్తున్నా. ఇప్పటివరకు లక్షలమంది వేలకొద్దీ కథలు వినిపించా. లాక్‌డౌన్‌లో ఆన్‌లైన్‌లో వందల షోలు చేశా. ఇండియాసహా అమెరికా, లండన్ వంటి దేశాల నుంచి కూడా నా కథలు వింటారు. ట్రెండింగ్‌లో ఉన్న పాట లేదా డైలాగ్, అలాగే కరెంట్ అఫైర్స్ వంటివీ కథకు జోడిస్తుంటా. ఇవన్నీ యువతనూ ఆకర్షిస్తాయి.



**మరవలేను...** ఓసారి క్యాన్సర్ బాధిత చిన్నారులను నవ్వించడానికెళ్లినప్పుడు కప్ప బొమ్మతో వెళ్లా. పూర్తిగా కప్పలా మాట్లాడుతూ.. ఓ 12 ఏళ్ల అమ్మాయితో నేనొక రాణిని వెతకడానికొచ్చా. ఆ రాణి నువ్వేనా? అని అడిగా. కాదని పాప చెప్పడంతో నికెవరంటే ఇష్టమని అడిగా. షారూక్‌ఖాన్ అనగానే ఆ సంభాషణ పొడిగించా. పావుగంటకు మేమిద్దరం కలిసి హిందీ పాటలెన్నో పాడాం. తన ఉత్సాహాన్ని చూసి నా కళ్లు చెమర్చాయి. ఇలాంటి మరలేని అనుభవాలెన్నో అందుకే అందరిలా కాకుండా పప్పెట్‌లతో కథలు చెబుతూ పిల్లల్నీ, పెద్దల్నీ నవ్విస్తుంటా అంటున్న శ్రీదేవి సునీల్ కృషి ప్రశంసనీయం కదూ! □

# గుండె పదిలంగా ఉండాలా..



**శారీరక ఆరోగ్యానికి నడక, యోగా.. ఇలా నచ్చిన వ్యాయామాలను చేస్తుంటాం కదా! వాటిలో శ్వాస వ్యాయామాలకీ చోటివ్వండి వీటితో మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు నిపుణులు.**

★ నేలమీద కూర్చొని దీర్ఘంగా శ్వాస తీసుకోవాలి. తరవాత నెమ్మదిగా నోటితో ఆ గాలిని వదిలేయాలి. లేదా ముక్కు ఒక రంధ్రంతో దీర్ఘశ్వాస తీసుకొని మరోదాని నుంచి వదలాలి. వీటిలో నచ్చినదాన్ని రోజుకు కనీసం 2 నిమిషాలైనా ప్రయత్నించాలి.

★ రోజులో ఇంటిపని, ఆఫీసుపని అంటూ పరుగులు పెడుతుంటాం. ఈ క్రమంలో ఒత్తిడి బారిన పడతాం. దాన్నుంచి బయటపడటానికి శ్వాస వ్యాయామాలు ఉత్తమ పరిష్కారం.ఇవి నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచి ఒత్తిడి, ఆందోళలను తగ్గిస్తాయి.

★ ప్రతిరోజూ వీటిని జీవనశైలి భాగం చేసుకుంటే ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది. అంతేకాదు, ఆస్తమా మొదలైన దీర్ఘకాలిక వ్యాధులకూ ఇది ప్రయోజనకరం.

★ లోతుగా ఊపిరి పీల్చుకుని వదలటం వల్ల శరీరానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దాంతో అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. రక్తపోటును తగ్గించడానికీ ఇది ఉత్తమ సాధనం. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. □

## చెలి చిట్కా

★ తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలనల శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

★ అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు.

★ ఖాళీడబ్బాలను తలక్రిందులుగా అలమరలో పెట్టినట్లయితే మీకు కావలసిన డబ్బాను గుర్తించడం సులభం. □

# మస్త్ మస్త్ మటన్ !

## కోషా మటన్..

**కావలసినవి :** మటన్ ముక్కలు: అరకిలో, ఆవనూనె: పావుకప్పు, లవంగాలు: నాలుగు, యాలకులు: రెండు, ఉల్లి ముక్కలు అరకప్పు, అల్లంవెల్లుల్లి: టేబుల్ స్పూను, కారం: రుచికి సరిపడా, పసుపు: అర టేబుల్‌స్పూన్/, జలకర్ర టేబుల్‌స్పూణు, నీళ్లు లేకుండా వడేసిన పెరుగు: అరకిలో, ఉప్పు తగినంత.

**తయారు చేసే విధానం :** ★ బాణలిలో నూనె వేసి లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క వేసి వేయించాలి.

★ తరవాత ఉల్లిముక్కలు కూడా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద,కారం, పసుపు వేసి వేయించాలి. ★ మటన్ ముక్కలు కూడా వేసి బాగా వేయించాలి. తరవాత పెరుగు, జీలకర్ర ఉప్పు వేసి కలిపి, ఊత పెట్టి సిమ్‌లో ముక్క మెత్తబడేవరకూ ఉడికించాలి



## మలన్ చిల్లీ వేపుడు

**కావలసినవి :** బోన్‌లెస్ మలన్ : అరకిలో, పచ్చిమిర్చి : ఆరు, వెల్లుల్లి తురుము: 3 టీ స్పూన్లు, పసుపు: అరటీస్పూను, యాలకులు: నాలుగు, దాల్చినచెక్క: అంగుళం ముక్క, ఉప్పు: తగినంత, నూనె: 2 టేబుల్‌స్పూన్లు, ఆవాలు: అరటీస్పూను, కరివేపాకు: 2 రెబ్బలు, అల్లంముక్క: 2 అంటుళాల ముక్క, ఉల్లిపాయలు: రెండు, మిరియాలు: టీస్పూను, కొత్తిమీర తురుము: 2 టేబుల్‌స్పూన్లు.

**తయారు చేసే విధానం :** ★ ప్రెషర్ కుక్కర్‌లో మటన్, టీస్పూను వెల్లుల్లి తురుము, పసుపు, యాలకులు, దాల్చినచెక్క, నాలుగు కప్పుల నీళ్లు పోసి ఐదారు విజిల్స్ రానివ్వాలి. ★ పూర్తిగా చల్లారిన తరవాత అందులోని యాలకులు, దాల్చినచెక్క పక్కకు తీసి నీళ్లు కూడా వంపి ఓ పక్కగా ఉంచాలి. అల్లం పొట్టు తీసి పలుచగా తరిగినట్లుగా కోయాలి. బాణలిలో నూనె వేసి ఆవాలు వేసి వేగాక, పచ్చిమిర్చి ముక్కలు కరివేపాకు, మిగిలిన వెల్లుల్లి తురుము. అల్లం ముక్కలు వేసి మంచి వాసన వచ్చేవరకూ వేయించాలి. ఇప్పుడు ఉల్లిముక్కలు కూడా వేసి వేగాక మటన్ ముక్కలు వేసి కలపాలి. కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు, ఉప్పు వేసి కలపాలి. తరవాత మటన్ ఉడికించిన నీళ్లను పోసి అవన్నీ ఆవిరైపోయేవరకూ ఉడికించి చివరగా కొత్తిమీర తురుము చల్లి దించాలి.



## కట్టా మటన్..

**కావలసినవి :** మటన్: పావుకిలో, ఆవనూనె: 2 టేబుల్‌స్పూన్లు, దాల్చినచెక్క: అర అంగుళం ముక్క, జీలకర్ర: ఒకటిన్నర టీస్పూన్లు, లవంగాలు : రెండు, యాలకులు: రెండు, ఉల్లిపాయలు: నాలుగు, వెల్లుల్లి ముద్ద: 3 టీస్పూన్లు, అల్లంముద్ద : 2 టీస్పూన్లు, కసూరిమెంతి: 2 టీస్పూన్లు, పసుపు: ఒకటిన్నర టీస్పూన్లు, ఉప్పు : తగినంత : కశ్మీరీ మసాలా: టీస్పూను, ఎండుమిర్చి: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, ఆమ్‌చూర్‌పొడి : రెండున్నర టీస్పూన్లు.

**తయారు చేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగక దాల్చినచెక్క, జీలకర్ర, లవంగాలు, యాలకులు, ఉల్లిముక్కలు వేసి వేయించాలి. తరవాత అల్లం, వెల్లుల్లి ముద్దలు వేసి వేగాక కస్తూరి మెంతి, పసుపు, ఉప్పు, కశ్మీరీ మసాలా, ఎండుమిర్చి పచ్చిమిర్చి ముక్కలు వేసి ఓ నిమిషం వేయించాక కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. తరవాత మటన్ ముక్కలు వేసి పది నిమిసాలు ఉడికిన తరవాత మరో 2 కప్పుల నీళ్లు పోసి మరిగించాలి. ఇప్పుడు మూతపెట్టి మీడియం మంటమీద ముక్క మెత్తగా అయ్యేవరకూ ఉడికించాలి. తరవాత ఆమ్‌చూర్ పొడి కలిపి చివరగా కొత్తి మీర తురుము చల్లితే సరి.



## బెండకాయ మటన్ ..

**కావలసినవి :** బోన్‌లెస్ మటన్ : ముప్పావుకిలో, బెండకాయలు:పావుకిలో, టొమాటోలు: నాలుగు, ఉల్లిపాయలు: రెండు, అల్లం వెల్లుల్లి: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, ధనియాలపొడి: 2 టీస్పూన్లు, గరంమసాలా: 2 టీస్పూన్లు, కారం: 4 టీస్పూన్లు, దాల్చినచెక్క: 2 అంగుళాల ముక్క, పలావు ఆకులు: రెండు, యాలకులు: రెండు, లవంగాలు: 12, నూనె: 6 టేబుల్‌స్పూన్లు.

**తయారుచేసే విధానం :** ○ బెండకాయల్ని కడిగి తడి లేకుండా తుడిచి ముక్కలుగా కోయాలి. ○ టొమాటోల్నీ ఉల్లిపాయల్నీ తురిమినట్లుగా సన్నని ముక్కలుగా కోయాలి. ○. బాణలిలో నూనె వేసి ఉల్లిముక్కలు వేయించాలి. తరవాత దాల్చినచెక్క ముక్కలు, లవంగాలు, పలావు ఆకులు యాలకులు వేసి వేగనివ్వాలి. అల్లం వెల్లుల్లి కూడా వేసి వేగాక మటన్ ముక్కలు ఉప్పు వేసి పది నిమిషాలు ఉడికించాలి.

○. కారం, ధనియాలపొడి వేసి ఓ రెండు నిమిషాలు ఉడికించాక టొమాటో ముక్కలు వేసి నూనె బయటకు వచ్చేవరకూ వేగనివ్వాలి. ఇప్పుడు ఈ కూర మిశ్రమానినన మొత్తంగా కుక్కర్‌లో వేసి సుమారు ఆరు కప్పుల నీళ్లు పోసి గరం మసాలా కూడా వేసి మూతపెట్టి ఐదారు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి. తరవాత బెండకాయ ముక్కలు కూడా వేసి అవి ఉడికేమరకూ సిమ్‌లో సుమారు అర గంటసేపు ఉడికించి దించాలి. □



# ఆడిద్దామా... స్పడ్ !



ముందుగా పిల్లల్లో ఎవరో ఒకరు బంతిని గాల్లోకి ఎగరవేయాలి. ఎగరవేసిన వెంటనే ఇతర పిల్లల్లో ఎవరో ఒకరి పేరుని గట్టి అరవాలి. అలా ఎవరి పేరు చెప్పారో వాళ్లు ఆ బాల్‌ని కిందపడే లోగా పట్టుకోవాలి. వెంటనే ఎస్‌పియూడి (స్పడ్) అని అరవాలి. దీంతో మిగతా పిల్లలు ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే కదలకుండా ఉండిపోవాలి. బాల్ పట్టుకున్న పిల్లవాడు నిల్చున్న చోటునుంచే దాన్ని ఎవరో ఒకరి మీదకు విసరాలి. బాల్ తగిలిన వాళ్లకు ఒక 'ఎస్' అక్షరం వచ్చినట్లు. తర్వాత వాళ్లే బాల్‌ను కూడా పైకి విసరాల్సి ఉంటుంది. అలా ఎవరికైతే ముందుగా ఎస్‌పియూడి అక్షరాలు వస్తాయో వాళ్లు ఓడిపోయినట్లు మిగిలిన వాళ్లు ఆటను కొనసాగిస్తారు! ఈ ఆటవల్ల పిలల్లో మెంటల్ అలర్జ్‌నెస్ అలపడుతుంది. □

# అందరికీ మేలు చేద్దాం



'మనము మేలు చేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము. కాబట్టి మనము సమయము దొరికినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహవునకు చేరినవారియెడలను మేలు చేయదము' (గలతీ: 6:9,10). మనం సాధ్యమైతే అందరియెడల, ప్రత్యేకంగా విశ్వాసులకు మేలు చేయాలి. మంచిని చేయాలి. ఇక్కడ మేలు అంటే ఏదో ఆర్థికంగా సాయమని అనుకుంటారు. ఆర్థికంగా సాయం చేసే స్తోమత అందరికీ ఉండకపోవచ్చు. ఇక్కడ మేలు అంటే అదొక్కటే కాదు, ప్రార్థనసాయం కావచ్చు. ప్రోత్సహించి, ధైర్యంచెప్పే మాటలు కావచ్చు. ఆరోగ్యం బాగలేకపోతే వైద్యులవద్దకు తీసుకునివెళ్లడం, లేదా బాధల్లో ఉన్నప్పుడు ఓదార్చడం, భోజనం పెట్టడం ఏదైతేనేం..ఒక్కమాటలో చెప్పాలంటే ఆ సమయంలో ఎవరికి ఏది అవసరమో దాన్ని చేయడం. విశ్వాసయాత్రలో మనకు ఎన్నో ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. మేలు చేసిన దానికి బదులుగా కీడు చేయవచ్చు. చేసిన మేలులను మర్చిపోయి, అపార్థం చేసుకోవచ్చు. ఏదైతేనేం అన్నింటిని ఓర్చుకుని, క్షమించాలి. కీడుకు ప్రతికీడు చేయకూడదు. మేలు చేత కీడును జయించాలి. వారి రక్షణ గురించి ప్రార్థించాలి. తోటివిశ్వాసులకైతే వారి అవసరాలు ఏమిటో గమనిస్తూ ఉండాలి. ప్రత్యే కంగా ఆధ్యాత్మిక సాయం చేయాలి. నిరాశలో ఉంటే దేవుడి వాక్యం ద్వారా ధైర్యపరచి, దేవుడిలో ఎదిగేలా చేయాలి. ఒకవేళ ఆధ్యాత్మికంగా చల్లారిపోయి, దేవుడికి వ్యతిరేకంగా పాపంలో జీవిస్తుంటే, మనం మనవంతు సాయం చేయాలి. తిరిగి దేవుడిలో పయనించేలా కృషి చేయాలి. ఈ ప్రయత్నంలో కొన్నిసార్లు గద్దించినా పర్వలేదు. మేలు చేసే శ్రేయోభిలాషి గద్దించినా, కోపపడినా పర్వలేదు. అంతిమంగా వారు దేవుడిలో బలపడి, విశ్వాసయాత్రలో మనతోపాటు ముందుకు సాగిపోయేలా చేయాలి. ఇదే కదా దేవుడు మనకు ఇచ్చిన బాధ్యత, భారం! మనం కూడా ఎన్నోసార్లు దేవుడికి వ్యతిరేకంగా పాపం చేసినవారమే, తప్పులు చేసినవారమే, అయినా కరుణామయుడైన దేవుడు మనల్ని క్షమించి, బలపరిచాడు. మనల్ని విడువని దేవుడు, మనల్ని ప్రేమిస్తున్నట్టుగానే ఇతరులను కూడా ప్రేమిస్తున్నాడు అనే సత్యాన్ని గ్రహించి, అందరియెడల, విశేషంగా విశ్వాసులయెడల మేలు, సాయం చేద్దాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# చంటి పిల్లల్లో సమస్య..

**చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం.** పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగుపెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది. ఎవర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంటున్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

○ వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.



○ బుజ్జిపొట్టపై కొబ్బరినూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీని వల్ల పేగు కదలికలు మెరుగువుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయానుగుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధాకాన్ని తగ్గిస్తాయి. □

# నేడే ఫైనల్ సమరం




## ఐపిఎల్ విజేత ఎవరు?
## కోల్‌కతాతో హైదరాబాద్ ఢీ
### బలాబలాల్లో రెండు జట్లూ సమ ఉజ్జీలే

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 నేటి ఫైనల్ మ్యాచ్‌తో ముగియబోతోంది. చెన్నైలోని చెపాక్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌కు సన్ రైజర్స్ హైదరాబాద్‌కు మధ్య ఆదివారం కీలక తుది పోరు జరనుంది. రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందులో ఐపీఎల్-2024 విజేత ఎవరనేది తేలిపోనుంది. ఈ టోర్నీని దక్కించుకునేందుకు కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ రెండు జట్లూ పట్టుదలతో ఫైనల్ సమరంలో ఎదుర్కొనబోతున్నాయి. ఆల్ రౌండ్ ప్రదర్శనతో క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రయల్స్‌ను మట్టికరిపించిన సన్ రైజర్స్ ఫైనల్‌లోకి దూసుకొచ్చింది. తుది పోరులో కూడా అదే జోరు కొనసాగించి 8 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలనే కృతనిశ్చయంతో సిద్ధమవుతోంది. ఇక బలాబలాల పరంగా కోల్‌కతా, హైదరాబాద్ రెండు జట్లూ దాదాపు సమ ఉజ్జీలుగా ఉన్నాయి. దీంతో ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగనుంది. ఈ నేపథ్యంలో టోర్నీ సాధించేందుకు తుది జట్టులో కీలక మార్పు చేసే దిశగా సన్ రైజర్స్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ సీజనులో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోతున్న క్వాలిఫయర్-2లో ఒకే పరుగుతో ఔట్ అయి దారుణంగా విఫమైన ఎయిడెన్ మార్‌క్రమ్‌పై వేటు వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సీజనులో 10 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో కేవలం 200 పరుగులు మాత్రమే అంటే సగటున 10 పరుగులు చేశాడు. సహచర బ్యాటర్లు పరుగులతో వరద పారిస్తున్నా మార్‌క్రమ్ మాత్రం ఫామ్ లేక తంటాలు పడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో అతడి స్థానంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్, పవర్ హిట్టర్ గ్లెన్ ఫిలిప్స్‌ను జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలవోకగా సిక్సర్లు బాదే నైపుణ్యం ఉన్న ఫిలిప్స్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. దీంతో చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అతడి సేవలను ఉపయోగించుకోవాలని చూస్తోంది. ఈ సీజనులో అతడికి ఒక్క మ్యాచ్‌లో కూడా అవకాశం రాలేదు. ఈ మార్పుతో ఐపీఎల్ కప్‌ను దక్కించుకోవాలనే ప్లాన్‌తో సన్ రైజర్స్ ఉంది. మరోవక్క క్వాలిఫయర్-2 ఆడి విజయం సాధించిన వేదిక చెన్నైలో ఫైనల్ జరగడం సన్ రైజర్స్‌కు కలిసొచ్చే అంశమే అయినా ఇక్కడొక సెంటిమెంట్ బలంగా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరును ఇక్కడ టోర్నీ నుండి బయటకు పంపిన జట్టు ఇప్పటి వరకూ ట్రోఫీని ముద్దాడ లేదు. 2010 ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్ విజయం సాధించి బెంగుళూను ఇంటికి పంపింది. కానీ ఫైనల్‌లో ముంబయి ఓడిపోయింది. 2015లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు అదే పరిస్థితి ఎదురైంది. 2020లో బెంగుళూరును రిటర్న్ పంపిన హైదరాబాద్ క్వాలిఫైయిర్-2లోనే పరాజయం అందుకుంది. ఇంకా 2021, 2022 సీజన్లలోనూ బెంగుళూరును ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ఫైనల్‌లో ఓడి కప్‌ను చేజార్చుకున్నాయి. అందుకే ఇప్పుడు ఈ సెంటిమెంట్‌పై ఇప్పుడు అందరి దృష్టి పడింది. అయితే దీన్ని అధిగ మించేందుకు హైదరాబాద్ ఇప్పుడు పట్టుదలతో వ్యూహాత్మకంగా ఆడాలని గట్టి నిర్ణయంతో ఉంది.



## పాక్ టీమ్ కెప్టెన్‌గా బాబర్
### వరల్డ్ కప్‌కు జట్టు ప్రకటించిన పిసిబి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీకి పాక్ తన జట్టును ప్రకటించింది. ఈ మెగా టోర్నీ కోసం కెప్టెన్‌గా బాబర్ ఆజం నేతృత్వంలో 15 మందితో కూడిన బలమైన టీమ్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఎంపిక చేసింది. రిటైర్మెంట్ నిర్ణయాన్ని వైనక్కి తీసుకున్న సీనియర్లు మహ్మద్ అమీర్, ఇమాద్ వసీంలు ఈ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపికైన 18 మంది సభ్యులలో హసన్ అలీ, సల్మాన్ అఘా, మహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్‌లను తప్పించింది. మిగిలిన వారిని యదాతథంగా కొనసాగించింది. న్యూజిలాండ్‌తో టీ 20 సిరీస్‌కు దూరమైన హరీస్ రవూఫ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు పాక్ క్రికెట్ బోర్డు పేర్కొంది. అతను ఇర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్‌లకు ఎంపికైనప్పటికీ బరిలోకి దిగ లేదు. అబ్దుల్ రజాక్, అసద్ షఫీక్, బాబర్ అజం, బిలాల్ అఫ్జల్, గ్యారీ కిర్‌స్టన్, మహ్మద్ యూసుఫ్, వాహబ్ రియాజ్ తో కూడిన సెలక్షన్ ప్యానెల్ చర్చించి ఈ జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టులో బాబర్ ఆజం (కెప్టెన్), సయీద్ అయూబ్, మహమ్మద్ రిజ్వాన్, ఫఖర్ జమాన్, ఇఫ్తికర్ అహమ్మద్, ఆజాం ఖాన్, షాదబ్ ఖాన్, ఇమాద్ వసీం, అబ్రార్ అహ్మద్, హరీస్ రవూఫ్, మహమ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ అమీర్, నసీమ్ షా, షాహీన్ అఫ్రిది ఉన్నారు. ఐసిసి టీ 20 వరల్డ్ కప్ కోసం పోటీ పడుతున్న 20 జట్లలో ఇప్పటికే 19 దేశాలు తమ తమ టీమ్‌లను ప్రకటించగా, చివరి దేశం పాకిస్థాన్ టోర్నీ మరో వారం రోజుల్లో ప్రారంభం అవుతుందనగా ఇప్పుడు ప్రకటించింది. జూన్ 2 నుండి వెస్టిండీస్, అమెరికా వేదికలుగా ప్రారంభం కానున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఈ జట్టు పాల్గొనుంది. జూన్ 9న న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్‌తో పాక్ తలపడనుంది.



## ప్రీతి స్మిత ప్రపంచ రికార్డు
### మూడు పసిడి పతకాలు సాధించిన 15 యేళ్ల అమ్మాయి

**న్యూఢిల్లీ:** ప్రపంచ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారిణి ప్రీతి స్మిత భోయ్ మూడు స్వర్ణ పతకాలు సాధించింది. ఈ క్రమంలో క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. పెరూలోని లిమాలో జరిగిన మహిళల 40 కేజీల విభాగంలో బరిలోకి దిగిన ఒడిశాకు చెందిన 15 ఏళ్ల ప్రీతి స్మిత మొత్తం 133 కేజీలు (క్లీన్ అండ్ జెర్క్‌లో 76 కేజీలు, స్నాచ్‌లో 57 కేజీలు) బరువు ఎత్తి విజేతగా నిలిచింది. మూడు విభాగాల్లో క్లీన్ అండ్ జెర్క్, స్నాచ్, టోటల్‌లో వేర్వేరుగా పతకాలు అందించగా, ఈ మూడింటిలోనూ ప్రీతి స్మిత అగ్రస్థానంలో నిలిచి మూడు పసిడి పతకాలను సొంతం చేసుకుంది. ఇక 40 కేజీల విభాగంలోనే పోటీ పడ్డ భారత్ లిఫ్టర్ జోష్నా సబర్ రెండు రజతాలు, ఒక కాంస్యం సాధించింది. 45 కేజీల విభాగంలో పాయల్ ఒక రజతం, రెండు కాంస్యాలు గెలిచింది. అలాగే పురుషుల 49 కేజీల విభాగంలో బబూలాల్ రెండు కాంస్య పతకాలు దక్కించుకున్నాడు.

## వరల్డ్ కప్ ఆర్చరీలో భారత్‌కు
## మరో పతకం ఖాయం



**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్-2లో భారత్‌కు మన ఆర్చర్లు మరో పతకాన్ని ఖాయం చేశారు. దక్షిణ కొరియాలోని యెచియోన్‌లో జరిగిన కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ, ప్రియాన్ష ఫైనల్‌కు దూసుకెళ్లడంతో భారత్ ఖాతాలో మరో పతకం చేరినట్లయింది. సెమీస్‌లో భారత్ జోడీ 158-157తో కొరియాకు చెందిన హాన్ సుయింజియోన్, యంగ్ జేవోన్‌ను ఓడించిన జ్యోతి, ప్రియాన్ష ఫైనల్స్‌కు అర్హత సాధించారు. ఇక యూఎస్‌ఏ ఆర్చర్లు ఒలివియా డీన్-సవ్యైర్‌ను ఢీకొట్టనున్నారు. ఈ టోర్నీలో భారత మహిళల కాంపౌండ్ జట్టు ఇది వరకే ఫైనల్ చేరారు. సీనియర్ ఆర్చర్ దీపికా కుమారి, ప్రథమేశ్ సైతం సెమీస్ చేరుకున్న నేపథ్యంలో వీరిపైనా భారీ ఆశలు ఉన్నాయి.

# వాణిజ్యం

## టొరెంట్ ఫార్మా రూ.5వేల కోట్ల నిధుల సమీకరణ

**ముంబయి, మే 25:** ఔషధరంగంలోని దిగ్గజ తయారీ సంస్థ టొరెంట్ ఫార్మా ఈక్విటీషేర్ల జారీ ద్వారా ఐదు వేల కోట్ల నిధుల సమీకరణకు ఉపక్రమిస్తోంది. ఈక్విటీ షేర్లు, కన్వర్టిబుల్ బాండ్ల ద్వారా అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్ల ద్వారా ఈ నిధుల సమీకరణ చేపట్టింది. క్యూఐపి కోసం త్వరలోనే జరిగే బోర్డు సభ్యుల సమావేశంలో ఆమోదం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నాలుగో త్రైమాసికంలో కంపెనీ నికరలాభాలు 56.4శాతం పెరిగి 449 కోట్లకు చేరాయి. రాబడులు కూడా 10.2 శాతం పెరిగి 2745 కోట్లకు చేరాయి. కంపెనీ తుదివిడత డివిడెండ్ ఒక్కో షేరుకు ఆరు రూపాయలు ప్రకటించింది. అంతకు ముందే కంపెనీ తాత్కాలిక డివిడెండ్ 22 రూపాయలు ప్రకటించింది. మొత్తంగా ఈ ఏడాది ప్రకటించినకంపెనీ డివిడెండ్ 28 రూపాయలుగా ఉంది. త్రైమాసిక ఫలితాల పరంగా చూస్తే కంపెనీ రాబడులు గత ఏడాది ఇదే కాలంలో 2491 కోట్లుగా ఉన్నాయి. అదే ఈ ఏడాది 10.2శాతంపెరిగి 2745 కోట్లకు చేరింది. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాలు 21.5శాతం పెరిగి 727 కోట్ల నుంచి 883 కోట్లకు పెరిగాయి. మార్జిన్29.2 శాతం నుంచి 32.2శాతంగా ఉంది. నికరలాభం 56.4శాతం పెరిగి 287కోట్లనుంచి 449కోట్లకు చేరింది. సంస్థాగతంగా ఆర్థిక పరిపుష్టి, కంపెనీ వివిధవిభాగాలకు విస్తరణకోసం కొత్తనిధులను సమీకరిస్తోంది. ఇందుకోసం క్యూఐపిద్వారానే ఐదువేల కోట్లు సమీకరించేలక్ష్యంతో ఉన్నట్లు టొరెంట్ ఫార్మా ప్రకటించింది.




## రికార్డ్ స్థాయిలో పెరిగిన విదేశీ నిల్వలు..

**ముంబై, మే 25:** దేశంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే 17, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు దాని ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి 648.70 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది అంతకు ముందు వారంలో 644.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏప్రిల్ 12న, విదేశీ మారక నిల్వలు 648.56 బిలియన్ డాలర్లతో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విదేశీ మారక నిల్వల డేటాను విడుదల చేసింది. మే 17, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 4.549 బిలియన్ డాలర్లు పెరిగి 648.70 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్టస్థాయికి చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. విదేశీ కరెన్సీ ఆస్తులలో కూడా బలమైన పెరుగుదల నమోదు అయింది. ఇది 3.36 బిలియన్ డాలర్లు పెరిగి 569.009 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆర్‌బిఐ వద్ద బంగారం నిల్వలు కూడా భారీగా పెరిగాయి. సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 57.19 బిలియన్లకు చేరుకుంది. ఎస్టీఆర్ 113 మిలియన్ డాలర్లు పెరిగి 18.16 బిలియన్ డాలర్లకు, ఐఎంఎఫ్ నిల్వలు 168 మిలియన్ డాలర్లు తగ్గి 4.32 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2021 సంవత్సరంలో కూడా విదేశీ మారక నిల్వలు రికార్డుస్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైంది. దీని కారణంగా వస్తువుల ధరలు బాగా పెరిగాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయిని స్థిరీకరించడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దేశీయ కరెన్సీని నియంత్రించడానికి లేదా డాలర్‌తో పోలిస్తే క్షీణతనుఆపడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పుడల్లా, విదేశీ మారక నిల్వలలో మార్పు కనిపిస్తుంది. అంతకు ముందు కరెన్సీ మార్కెట్లో ఒక డాలర్‌తో రూపాయి బలపడింది. 20పైసలు బలపడడంతో డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.09 వద్ద ముగిసింది.




## భారీ రిటర్న్‌లకు ఫ్లెక్సీకాప్ ఇన్వెస్ట్

**ముంబై, మే 25:** ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ ఫ్లెక్సిబిలిటీని అందిస్తాయి. ఇవి మ్యూచువల్ ఫండ్స్‌లోనే ఒక రకం. ఇవి వివిధ మార్కెట్ కేపిటలైజేషన్‌ల కంపెనీలలో పెట్టుబడి పెట్టేందకు మిమ్మల్ని అనుమతిస్తాయి. ఈ ఫండ్ నిర్దిష్ట మార్కెట్ క్యాప్ సెగ్మెంట్‌పై దృష్టిసారించే సంప్రదాయ మ్యూచువల్ ఫండ్స్ కాకుండా, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ లేదా స్మాల్-క్యాప్‌పై దృష్టిసారించే సంప్రదాయ మ్యూచువల్ ఫండ్స్ కాకుండా, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-మిక్స్‌లో ఇన్వెస్ట్ చేసే స్వేచ్ఛను కలిగి ఉంటాయి. ఇది మార్కెట్ పరిస్థితులు, అవకాశాలు, వారి పెట్టుబడి వ్యూహం ఆధారంగా పోర్ట్‌ఫోలియోను డైనమిక్‌గా సర్దుబాటు చేయడానికి ఫండ్ మేనేజర్‌లకు అవకాశం ఇస్తుంది. ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌లలో బెస్ట్ ఫీచర్ వివిధ మార్కెట్ కేపిటలైజేషన్‌లలో పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పించడమే. ఇదిమార్కెట్ పనితీరు, క్రమానుగత వృద్ధి అవకాశాల ఆధారంగా పెట్టుబడులనుమార్చడం ద్వారా ఫండ్ మేనేజర్ రాబడిని పెంచేందుకు అనుమతిస్తుంది. ఫ్లెక్సి క్యాప్ ఫండ్‌లు వివిధ రంగాలలో వైవిధ్యభరితంగా ఉంటాయి. వీటి సాయంతో ఫండ్ మేనేజ్‌మెంట్‌లో సహజక్రమశిక్షణలో సహాయపడే సెక్టార్ రొటేషన్‌ను చేపట్టవచ్చు. సంబంధిత సెక్టార్ ఫండ్‌లు స్థూల, వ్యాపారం, మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి సంబంధిత రంగ టెయిల్‌విండ్‌ల ఆధారంగా విస్తృత మార్కెట్‌లలో అధిగమించగల సామర్థ్యాన్ని కలిగి ఉండవచ్చు. వివిధ రంగాలు వేర్వేరు చక్రాల గుండా వెళతా యి. అందువల్ల సెక్టార్ ఫండ్స్ రిటర్న్ డైవర్సిఫైడ్ ఫండ్స్ కంటే ఎక్కువ అస్థిరతతో ఉండవచ్చు. మార్కెట్‌క్యాప్ మ్యాన్ డేట్ లేనందున ప్రతి రంగం కింద మార్కెట్స్ క్యాప్‌ను మరింత సౌలభ్యంతో నిర్వహించవచ్చు. లార్జ్ క్యాప్ వాల్యుయేషన్ మెరుగ్గా అనిపించినప్పుడు, ఫ్లెక్సిక్యాప్ ఫండ్‌లు లార్జ్ క్యాప్‌లపై లోడ్ అవుతాయి. ఫ్లెక్సిక్యాప్ ఫండ్‌లు సెక్టార్‌ల అంతటా వైవిధ్యభరితంగా ఉన్నప్పుడు వాల్యుయేషన్ కర్వ్‌లో వైవిధ్యభరితంగా ఉండవచ్చు. ఫ్లెక్సిక్యాప్ ఫండ్స్ వంటి డైవర్సి ఫైడ్ ఫండ్ కేటగిరీల విషయంలో డైవర్సిఫైడ్ ఫండ్‌ల కోసం బెంచ్‌మార్క్‌లు విస్తృతంగా ఉన్నందున వాటి సంబంధిత బెంచ్‌మార్క్‌ల నుంచి సెక్టార్, స్టాక్‌స్థాయి డీవియేషన్ లార్జ్‌క్యాప్ ఫండ్ల కంటే ఎక్కువగా ఉండవచ్చు.





## మారిషస్‌కు బియ్యం, ఖతార్‌కు ఉల్లి ఎగుమతి

**న్యూఢిల్లీ, మే 25:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పలు ఉత్పత్తుల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని సడలించడంతో వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలకు బియ్యం, ఉల్లి పాయలను అందించడానికి అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారత్ నుంచి మారిషస్‌కు 14వేల టన్నుల బాస్మతీయేతర బియ్యాన్ని, ఖతార్‌కు 7,500టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేయాలని చూస్తున్నారు. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) నుంచి ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు వెళ్లినట్లు తెలిసింది. మారిషస్‌కు 24వేల టన్నుల బాస్మతీయేతర బియ్యాన్ని, రాబోయే రెండు నెలల్లో ఖతార్‌కు 15వేల టన్నుల ఉల్లిపాయలను సరఫరా చేయాలని సిఫార్సు చేసినప్పటికీ, 14వేల టన్నుల బియ్యాన్ని మారిషస్‌కు ఎగుమతి చేయాలని కమిటీ నిర్ణయించింది. అయితే నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సిఇఎల్) ద్వారా చివరి నిర్ణయాన్ని ఉన్నత అధికారులు తీసుకుంటారని ఒక అధికారి తెలిపారు. దేశంలో బియ్యం, ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి, ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా అందించడానికి వాటి ఎగుమతులపై నిషేధం విధించారు. అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందు దీనిని ఎత్తివేసింది. బియ్యంపై నిషేధం ఉన్న కాలంలో భారత్ 2024 ఏప్రిల్ నుంచి మే మధ్యకాలంలో 1.75 మిలియన్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ఎగుమతి చేయగలిగింది. గత యేడాది ఇదే కాలంలో 2.35 మిలియన్ టన్నులుగా ఉంది. ఇక ఉల్లి విషయాన్ని వస్తే, 99,150 టన్నులకు ఆరు పొరుగు దేశాలకు, బంగ్లాదేశ్, యుఎఇ, భూటాన్, బహ్రెయిన్, మారిషస్, శ్రీలంకలకు ఎగుమతి సంస్థ ఎన్‌ఇసిఎల్ ద్వారా అందించింది.




## జీ-సోనీ డీల్ రద్దు..రూ.748 కోట్లు కట్టాల్సిందే!

**ముంబై, మే 25:** విలీన ఒప్పందాన్ని రద్దు చేసినందుకుగాను సోనీ పిక్చర్స్ నుంచి జీ ఎంటర్‌టైన్‌మెంట్ రూ.748 కోట్లు కోరుతుంది. ఈ మేరకు జీ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ ప్రకటన విడుదల చేసింది. 2021 డిసెంబర్ 22న జీ, సోనీ విలీనానికి ఒప్పందం కుదిరింది. 2023 ఆగస్టు 10న ఎన్‌సిఎల్‌టి ముంబై ధర్మాసనం సోనీ గ్రూప్ సంస్థలైన కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్, బంగ్లా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌తో విలీనానికి ఆమోదం కూడా తెలిపింది. ఇది 10 బిలియన్ డాలర్ల విలువైన మీడియా సంస్థ ఏర్పాటు చేస్తుందనే ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే డీల్ కుదిరిన రెండేళ్ల తర్వాత ఈ యేడాది జనవరి 22న విలీన ఒప్పందాన్ని సోనీ కార్పొరేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జెడ్ఇఎల్ విలీన షరతులను పాటించడం లేదని తెలిపింది. ఇన్వెస్టర్లను నమ్మించి చివరకు ఇలా డీల్‌కు రద్దు చేసుకోవడం పట్ల సోనీ నెట్‌వర్క్స్ ఇండియా నుంచి 90 మిలి యన్ డాలర్ల టర్మినేషన్ ఫీజును జెడ్ఇఎల్ డిమాండ్ చేస్తుంది.




## వయాకామ్-స్టార్ ఇండియా విలీనం..

**న్యూఢిల్లీ, మే 25:** మీడియా వ్యాపారాలైన వయాకామ్ 18, స్టార్ ఇండియా విలీనానికి ముందడుగు పడింది. ప్రతిపాదిత విలీనానికి సంబంధించి ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అనుమతి కోరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్ 18, ది వాల్ట్ డిస్నీ కంపెనీకి చెందిన స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వినోద వ్యాపారాలను విలీనం చేయనున్నామని, తద్వారా జాయింట్ వెంచర్ ఏర్పాటు కానుందని సిసిఐకు సమర్పించిన నోటీసులో పేర్కొంది. ఈ లావాదేవీల వల్ల దేశంలోని పోటీ వ్యాపారాలపై ఎలాంటి ప్రభావం పడబోదని రిలయన్స్ పేర్కొంది. దేశంలో స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పలు టివి ఛానెళ్లతో పాటు, ఒటిటి ప్లాట్‌ఫామ్‌ను నిర్వహిస్తోంది. వయాకామ్18 కూడా బ్రాడ్‌కాస్టింగ్ టెలివిజన్ ఛానెళ్ల వ్యాపారాలతో పాటు, ఓ ఓటీటీని కూడా నడుపుతోంది. దీంతో పాటు ప్రొడక్షన్, మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్ లోనూ ఉంది. ఇరు సంస్థలు కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయాలని ఈ యేడాది ఫిబ్రవరిలో రిలయన్స్, వాల్ట్ డిస్నీ ఓ ఒప్పందానికి వచ్చిన విషయం విదితమే. ఈ డీల్ పూర్తయితే వివిధ భాషల్లో వందకుపైగా ఛానెల్లు, 2 ఓటీటీలు విలీన సంస్థ చేతిలో ఉంటాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.